



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక






Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 11 శుక్రవారం | ఏప్రిల్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 207
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## వ్యభిచారం కేసులో ఎన్నారై అరెస్ట్



★ వ్యభిచార గృహాలతో లింక్స్..
★ భారత సంతతి సీఈఓ అరెస్ట్ 2

## వెయ్యికోట్ల స్కాంలో సోనూ సూద్?




★ సోనీసూద్‌పై యూట్యూబర్ అన్వేష్ సంచలన ఆరోపణలు 2

## హైదరాబాద్‌లో భారీ వర్షం



★ ఈదురుగాలులతో కూడిన భారీవర్షం
★ అప్రమత్తంగా ఉండాలన్న సీఎం 2

## ముంబై పేలుళ్ల నిందితుడి అరెస్టు



★ ముంబై 22/11 బాంబుపేలుళ్ల నిందితుడు అరెస్టు 2

## వివస్త్రను చేసి మహిళను దారుణంగా హత్య




★ భర్త,అత్తమామ,ఆడబిడ్డ కిరాతకం
★ నెల్లూరు జిల్లాలో ఘటన 2

## మాజీ ఎంపీ గోరంట్ల అరెస్ట్



★ ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్‌పై దాడికి దిగిన మాధవ్ 2

# తెలంగాణలో మళ్లీ భూకంపం..?

- బాంబ్ పేల్చిన ఎపిక్ ఎర్త్‌క్వేక్ సంస్థ
- తెలంగాణలోని రామగుండం సమీపంలో భూకంపం వచ్చే అవకాశం ఉందన్న ఎపిక్ ఎర్త్‌క్వేక్ సంస్థ
- అటు ఏపీలోని అమరావతి,మహారాష్ట్ర వరకు ఈ భూకంప తీవ్రత ఉండొచ్చని అంచనా

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ప్రపంచవ్యాప్తంగా భూకంపాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా హిమాలయ, మయన్మార్-చైనా సరిహద్దుల్లో భూకంపాలు ఎక్కువగా వస్తుంటాయి. అయితే తాజాగా ఎపిక్ ఎర్త్‌క్వేక్ సంస్థ బాంబ్ పేల్చింది. త్వరలో తెలంగాణలో మళ్లీ భూకంపం రాబోతోందని హెచ్చరించింది. తమ పరిశోధన ప్రకారం తెలంగాణలోని రామగుండం సమీపంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. దీని ప్రభావం రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్ వరకు ఉంటుందని తమ సర్వేలో తేలిందిని వివరించింది. అయితే ఎపిక్ ఎర్త్‌క్వేక్.. గతంలో కొన్ని ప్రాంతాల్లో భూకంపం వస్తుందని ముందుగానే అంచనా వేసింది. అవి కొన్నిసార్లు నిజం అయ్యాయి. తెలంగాణలో త్వరలో భూకంపం రాబోతోందని.. ఎపిక్ ఎర్త్‌క్వేక్ అంచనా వేసింది. తమ పరిశోధన ప్రకారం..

# యంగ్ ఇండియా నా బ్రాండ్

- ఎన్టీఆర్‌కు రెండు రూపాయలకు కిలోబియ్యం
- వైఎస్సార్‌కు జలయత్నం ఎలాగో యంగ్ ఇండియా బ్రాండ్
- రంగారెడ్డి జిల్లా మంచిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్ వద్ద యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

యంగ్ ఇండియా అనేది తన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్టీఆర్‌కు రెండు రూపాయలకు కిలో బియ్యం, వై. యస్. రాజశేఖర్ రెడ్డికి జలయజ్ఞం ఎలాగైతే బ్రాండ్‌గా మారిందో యంగ్ ఇండియాను తన బ్రాండ్‌గా మార్చుకుంటున్నానని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్ దగ్గర నిర్మించిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. "యంగ్ ఇండియా అనేది తన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ కు రెండు రూపాయలకు కిలో బియ్యం, వై.యస్. రాజశేఖర్ రెడ్డికి జలయజ్ఞం ఎలాగైతే బ్రాండ్ గా మారిందో యంగ్ ఇండియాను తన బ్రాండ్ గా మార్చుకుంటా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నెహ్రూ వల్లే.. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని

# కేసీఆర్‌కు అస్వస్థత?

- హుటాహుటిన ఫామ్ హౌజ్ నుంచి ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్
- జనరల్ హెల్త్ చెకప్ కోసం ఆస్పత్రికి వచ్చారన్న వ్యక్తిగత సిబ్బంది
- కేసీఆర్‌కు వైద్యులు పలు హెల్త్ టెస్టులు
- 27న వరంగల్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ జరగనుండగా కేసీఆర్ ఆసుపత్రిలో ఉండటం కార్యకర్తల్లో ఆందోళన

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి చేరుకున్నారు. జనరల్ హెల్త్ చెకప్ కోసం ఆస్పత్రికి వచ్చినట్లు ఆయన వ్యక్తిగత సిబ్బంది చెబుతున్నారు. వైద్యులు పలు హెల్త్ టెస్టులు చేశారు. రిపోర్టులు వచ్చాక కేసీఆర్ కండీషన్‌పై వైద్యులు క్లారిటీ ఇవ్వనున్నారు. గతంలో సోమాజీగూడ లోని యశోద ఆస్పత్రికి వెళ్లిన కేసీఆర్.. ఇపుడు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళు న్నారు. ఏడాది క్రితం కాలు జారి పడినప్పుడూ సోమాజిగూడ యశోదలోనే ఆయన తుంటికి ఆపరేషన్ చేశారు. కేసీఆర్ రెగ్యులర్ చెకప్ కూడా ఎప్పుడూ అక్కడే చేస్తుంటారు. కానీ ఈ మధ్య గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వస్తున్నారు. మరోవైపు ఏప్రిల్ 27న వరంగల్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ వరంగల్ లో నిర్వహించను న్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే

# పోలీసుల అదుపులో బోధన్ మాజీ ఎమ్మెల్యే

- ప్రజాభవన్ ప్రమాద కేసులో కీలక పరిణామం..
- ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించిన బోధన్ మాజీ ఎమ్మెల్యే
- శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అదుపులోకి మహ్మద్ షకీల్
- షకీల్ కుమారుడు రహీల్ అమీర్ మద్యం మత్తులో కారుతో బారికేడ్ల ధ్వంసం

2



# ఉప ప్రధానిగా నితీశ్?

- త్వరలో ప్రధాని మోదీ ప్రకటన..!
- జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నా..
- బీజేపీ నేత, మాజీ కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే సంచలన వ్యాఖ్యలు

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

బీజేపీ నేత, మాజీ కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే సంచలన వ్యాఖ్యలు చేశారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ ఉప ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇది తన వ్యక్తిగత నిర్ణయం అని ఓ సమావేశంలో తెలిపారు. ఆయన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఈ విషయం హాట్‌టాపిక్‌గా మారింది. జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుం టున్నానని బీజేపీ నేత మాజీ కేంద్ర మంత్రి అశ్విని కుమార్ చౌబే అన్నారు. ఎన్డీఏకు నీతీశ్ కుమార్ అనేక సేవలు చేశారు. ఎన్డీయే కూటమికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. ఆయన సేవలను గుర్తించి ఆయనకు డిప్యూటీ పీఎం పదవి ఇవ్వాలని నా కోరిక. అదే జరిగితే.. బిహార్ నుంచి ఉప ప్రధాని అయిన రెండో వ్యక్తిగా నీతీశ్ చరిత్ర లిఖిస్తారు" అని చౌబే అన్నారు. అంతకుముందు బిహార్ నుంచి బాబూ జగ్జీవన్ రామ్ ఉపప్రధానిగా పనిచేశారు. ఉప ప్రధాని పదవి.. భారతదేశంలో రాజ్యాంగబద్ధమైన పదవి కాదు. ప్రస్తుతం భారత ఉపప్రధాని లేరు. చివరగా లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధానిగా

# చర్యకు ప్రతి చర్య తప్పదు

- పోరుబాటకు సిద్ధం కావాలని పార్టీ నేతలకు పిలుపు
- జగన్ 2.0 ఖాయం.. కచ్చితంగా మార్పు ఉంటుంది
- సంఖ్యా బలం లేకపోయినా అన్ని పదవులు తమకే కావాలని చంద్రబాబు కుయుక్తులు: జగన్
- మాజీ సీఎం జగన్ కర్నూలు జిల్లా నేతలతో సమావేశం

2



అమరావతి-నవభూమిబ్యూరో

మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయం వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయటం లేదని ధ్వజమెత్తారు. పోరుబాటకు సిద్ధం కావాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ప్రజలకు మద్దతుగా కేడర్‌తో మమేకం అవుతూ పోరాటాలు చేయాలని సూచించారు. గోడకు కొట్టిన బంతిలా కూటమి పాలనలో నేటి చర్యలను ప్రతిచర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. జగన్ 2.0 ఖాయమని.. ఖచితంగా మార్పు ఉంటుందని స్పష్టం చేసారు.

**చంద్రబాబు భయం అదే**

మాజీ ముఖ్యమంత్రి జగన్ కర్నూలు జిల్లా పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన పేరుతో ఇష్టాను సారం వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించే వారు ఉండ కూడదని భయానక వాతావరణం క్రియేట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. చర్యకు ప్రతి చర్య ఉంటుందని జగన్ తేల్చి చెప్పారు. సంఖ్యా బలం లేకపోయినా అన్ని పదవులు తమకే కావాలని చంద్రబాబు కుయుక్తులు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నామనే ధీమాతో వైసీపీ కేడర్ పైన కేసులతో బెదిరింపులుకు దిగారని.. కేడర్ తెగించి పార్టీ అభ్యర్ధులను గెలిపించిందని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేడర్‌ను చంద్రబాబు ఏం చేయలేరని జగన్ చెప్పుకొచ్చారు.

**ప్రతి చర్య తప్పదు**

రామగిరి ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీకి బలం ఉందని.. అక్కడ పోలీసులే ఎంపీటీసీ వాహనం ఎక్కారని జగన్ పేర్కొన్నారు. స్థానిక ఎస్సై వారి వాహనం ఎక్కి టీడీపీకి అనుకూలంగా ఓటు

# టీడీపీలోకి కేశినేని నాని రీఎంట్రీ?

- వాళ్లు ఒప్పుకుంటేనే.. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని
- కూటమి నేతలను విమర్శించిన నేతలను పార్టీలోకి రానివ్వం
- పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి బద్ధులమే..



విజయవాడ-నవభూమిబ్యూరో

ఏపీలో గతంలో రెండుసార్లు విజయవాడ లోక్ సభ స్థానం నుంచి టీడీపీ ఎంపీగా గెలిచిన కేశినేని నాని పార్టీలో ఆధిపత్య పోరు నేపథ్యంలో రూటు మార్చారు. గత ఎన్నికలకు ముందు టీడీపీని వీడి వైసీపీలో చేరి విజయవాడ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఏకంగా రాజకీయాలకే గుడ్ బై చెప్పేసి ఇతర వ్యాపకాల్లో ఉంటున్నారు. అయితే కొన్ని రోజులుగా కేశినేని నాని రీఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. గతంలో టీడీపీలో రెండుసార్లు ఎంపీగా పనిచేసిన కేశినేని నాని పార్టీని వీడి వైసీపీలోకి వెళ్లాక పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు లోకేష్ పైనా తీవ్ర విమర్శలు చేశారు. అయితే గత ఎన్నికల్లో ఓడిపోయాక మాత్రం పూర్తిగా సైలెంట్ అయిపోయారు. మధ్యలో తిరిగి రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం జరిగినా ఆయన మాత్రం దాన్ని ఖండించారు. అయినా ప్రచారం మాత్రం ఆగలేదు. కేశినేని తిరిగి టీడీపీలోకే రాబోతున్నట్లు తాజా ప్రచారం సారాంశం. దీనిపై ఆయన సోదరుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని స్పందించారు. ఇవాళ తిరుపతిలో మీడియాతో మాట్లాడిన టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని.. తన సోదరుడు కేశినేని నాని తిరిగి పార్టీలోకి వస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. కూటమి నాయకులంతా ఒకే తాటిపై ఉన్నామని ఆయన తెలిపారు. కూటమిలో ఇతర పార్టీల నేతల చేరికల నేపథ్యంలో ఓ కమిటీ వేసుకున్నామని, పవన్, చంద్రబాబు, మోడీని గతంలో తీవ్రంగా విమర్శించిన నాయకుల్ని తిరిగి ఎట్టి పరిస్థితుల్లో తిరిగి తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నట్లు చిన్ని తెలిపారు. కాబట్టి ఆ కోవలోకి రాకపోతే కేశినేని నానిని తీసుకుంటారని, వస్తే మాత్రం తీసుకోరని తేల్చిచెప్పేశారు. ఏదైనా కమిటీ నిర్ణయాన్ని బట్టి ఉంటుందన్నారు.

# లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌గా దగ్గుపాటి పురందేశ్వరి?

- దగ్గుపాటి పురందేశ్వరికి కొత్త బాధ్యతలు
- ఏపీ కేంద్రంగా మోదీ మార్క్ రాజకీయం..!!
- జాతీయ అధ్యక్ష పదవి సైతం తెలుగువారికే తెలుగురాష్ట్రాల్లో బీజేపీ బలాన్ని పెంచడమే లక్ష్యం

2



విజయవాడ-నవభూమిబ్యూరో


ఏపీలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. కూటమిలో మూడు పార్టీలు భాగస్వాములుగా కొనసా గుతూనే.. సొంతగా బలం పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. వరుసగా మూడో సారి కేంద్రం లో అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ఈ సారి దక్షిణాది పైన ప్రత్యేకంగా గురి పెట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా తెలుగు వ్యక్తికి పార్టీ జాతీయ అధ్యక్ష పదవి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో వైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పదవి విషయంలోనూ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మోదీ మార్క్ నిర్ణయాలు ప్రధాని మోదీ మిషన్ - 2029 ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఈ సారి మెజార్టీ సీట్లు సాధించాలని లక్ష్యంగా ఫిక్స్ అయ్యారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకం పైన నిర్ణయానికి వచ్చినా.. పార్టీ జాతీయ అధ్యక్షుడు పదవి విషయంలో ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తికే పార్టీ జాతీయాధ్యక్ష పదవి దక్కుతుందని చెబుతున్నారు. ఇప్పటికే తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి పేరు ప్రస్తావనకు రాగా, మంత్రిగా కొనసాగేందుకే ఆయన మొగ్గు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




## ఉదయం నుంచే భానుడి ప్రతాపం..

**హైదరాబాద్-నవభూమి:** ఉదయం 9 గంటల నుంచే ఎండ మండుతోంది. రెండు రోజులుగా వేడిగాలులు, ఉక్కపోత నగరవాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వర్షంపడినంత సేపు చల్లగా ఉన్నా తర్వాత ఉక్కపోత పెరుగుతోంది. కాప్రా రాజీవ్‌నగర్, సికింద్రాబాద్ న్యూ మెట్టుగూడగోషామహల్, షేక్‌పేట ప్రాంతాల్లో బుధవారం మధ్నాహం ఉష్ణోగ్రతలు 39.5 డిగ్రీలు నమోదయ్యాయి. గ్రేటర్ వ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 39-40 డిగ్రీలుగా నమోదవుతున్నా 42 డిగ్రీల తీవ్రత కన్పిస్తోంది. వేడిగాలుల తీవ్రత సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుండటంతో మధ్యాహ్నం ప్రధాన రహదారులపై వెళ్లే వాహనదారులు వేడిగాలులతో ఇబ్బందులు పడుతున్నారు.
ఎండతీవ్రత కారణంగా మధ్యాహ్నం 2-3 గంటల సమయంలో పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ కొంత తక్కువగా ఉంటుంది.తెలంగాణలోని పలు జిల్లాల్లో గురువారం ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌జిల్లాలో సాయంత్రం లేదా రాత్రి తేలికపాటి నుంచి అక్కడక్కడ మోస్తారు వర్షం కురిసే అవకాశముంటుందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 38డిగ్రీల నుంచి 23డిగ్రీల వరకు ఉంటాయన్నారు. ఉపరితల గాలులు దక్షిణ తూర్పు దిశలో గంటకు 6-10 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పథకం.. వారికి కేటాయించిన ఇండ్లు వెనక్కి, సర్కార్ కీలక నిర్ణయం..?




**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలోని ఇండ్లు లేని నిరుపేదల కోసం రేవంత్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తొలివిడతలో 71 వేల మందికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసింది. అయితే వీరిలో చాలా మంది అనర్హులు ఉన్నట్లు అధికారులకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఇళ్లు ఉన్నవారి పేర్లు లిస్టులో ఉండటం, వాళ్లు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంపై అధికారులు ఆరా తీస్తున్నారు. మరోసారి రీవెరిఫికేషన్‌కు అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అలాగే వారికి ఇచ్చిన ఇంటి మంజూరు పత్రాలను తిరిగి వెనక్కి తీసుకోవాలని కూడా భావిస్తున్నట్లు సమాచారం.
కాగా, ఈ పథకాన్ని దశలవారీగా అమలు చేయాలని యోచిస్తున్నారు. మొదటి దశలో సొంత స్థలం ఉన్నవారికి సహాయం అందించడంపై దృష్టి సారించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయించనున్నారు. మహిళల పేరుతోనే ఇండ్లు మంజూరు చేస్తారు. దారిద్ర్య రేఖ కింద ఉన్నవారు, రేషన్ కార్డు ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. గుడిసెలు, మట్టి గోడలు, తాత్కాలిక ఇళ్లలో నివసించేవారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రజా పాలన, గ్రామ సభల్లో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. సొంత స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణం కోసం ఈ పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం 100 శాతం సబ్సిడీగా అందజేస్తారు. ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగులు ఉండాలి. ప్రతి ఇంట్లో ఏకపు, వంటగది, మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించాలి.ఈ పథకాన్ని పారదర్శంగా అమలు చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇది వరకే ప్రకటించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి అవకతవకలు ఉండవని.. అర్హులైన వారికే ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఒకవేళ ఇండ్లు మంజూరు చేసినా వాటిని వెనక్కి తీసుకుంటామన్నారు. అందులో భాగంగానే.. తాజాగా అనర్హులకు ఇచ్చిన ఇండ్లను వెనక్కి తీసుకోవాలని భావిస్తోంది.

## తెలంగాణ రైతులకు గుడ్‌న్యూస్.. త్వరలోనే అకౌంట్లోకి డబ్బులు



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. త్వరలోనే అన్నదాతల అకౌంట్లలోకి డబ్బులు జమ కానున్నాయి. ప్రతి క్వింటాల్ సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా..ప్రస్తుత యాసంగి సీజన్‌లో నిజామాబాద్, కామారెడ్డి, నల్గొండ, సిద్దిపేట జిల్లాల్లో కొనుగోళ్లు మొదలయ్యాయి. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు బోనస్ చెల్లించడంపై తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ధాన్యం సేకరించిన వెంటనే సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ జమ చేసేలా కార్యాచరణ మొదలుపెట్టింది. దీని కోసం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యతను నిర్ధారించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గింజ పొడవు మరియు వెడల్పును కొలిచేందుకు మైక్రోమీటర్లను ఏర్పాటు చేస్తున్నారు.ఈ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తుండగా, రూ.1500 కోట్లు అవసరం కానున్నాయి. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ప్రభుత్వం కోరుతోంది. దళారులను ఆశ్రయించవద్దని సూచిస్తోంది.

**రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు**

తెలంగాణ రాష్ట్రంలో యాసంగి (రబీ) సీజన్ ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. వరి కోతలు ముమ్మరంగా సాగుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు వెయ్యికి పైగా కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటంతో.. మొత్తం 8 వేల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈసారి రాష్ట్రంలో 56.69 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. దీని ద్వారా సుమారు 90 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతుల సౌలభ్యం కోసం సన్న మరియు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయడానికి వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 70.13 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో దొడ్డు రకం 40 లక్షల టన్నులు, సన్న రకాలు 30 లక్షల టన్నులు ఉన్నాయి. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## తెలంగాణ మందుబాబులకు పండగే పండగ..

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన అమ్మకాలకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ శాఖ వివరించింది. సంవత్సర కాలంలో సుమారు రూ.35 వేల కోట్ల ఆదాయం.. మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్ర ఖజానాకు చేకూరిందంటే.. లిక్కర్ దందా తెలంగాణలో ఏ రేంజ్‌లో నడుస్తోందో అర్థం చేసుకోవచ్చు. అయితే.. ప్రభుత్వం కొత్త బ్రాండ్లను ఆహ్వానించిన నేపథ్యంలో.. దేశీయ, విదేశీ మద్యం కంపెనీల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వందల సంఖ్యలో కొత్త బ్రాండ్ల అమ్మకాల అనుమతుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి.కాదా.. మద్యం అమ్మకాల అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు అమ్మకాల అనుమతులు కోరుతూ 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్న సమయంలో. ఈ దరఖాస్తుల సంఖ్య చూస్తేనే.. తెలంగాణలో లిక్కర్ దందాలో పోటీ ఏ స్థాయికి చేరిందన్నది అర్థమవుతోంది.ఎక్సైజ్ శాఖ వర్గాల సమాచారం మేరకు.. ఇప్పటివరకు వచ్చిన ఈ దరఖాస్తుల్లో 331 బ్రాండ్లు దేశీయంగా తయారయ్యే ఇండియన్ మెడ్ లిక్కర్ (%×మీ%)కు చెందినట్టుగా తెలుస్తోంది. అంటే దేశీయ బ్రాండ్లకు తెలంగాణ రాష్ట్రం కీలక మార్కెట్‌గా మారుతోందని స్పష్టమవుతోంది. స్థానికంగా తయారయ్యే మద్యం బ్రాండ్లకి వాణిజ్యంగా మంచి అవకాశాలు కనిపిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



**హైదరాబాద్-నవభూమి:**హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్, గచ్చిబౌలిలో భారీ వర్షం.. ఇతర ప్రాంతాల్లో చిరు జల్లులు పడుతున్నాయి. వాతావరణ శాఖ రాగల మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరం ఉంటే తప్ప భయటకు రావద్దని.. ముఖ్యంగా రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
హైదరాబాద్ నగరంలో గురువారం మధ్యాహ్నం పలు ప్రాంతాల్లో అకాల వర్షం కురిసింది. ఉదయం నుంచే చల్లటి వాతావరణం నెలకొనగా.. మధ్యాహ్నానికి ఒక్కసారిగా వర్షం మొదలైంది. ముఖ్యంగా మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో రోడ్లు జలమయం అయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మేడ్చల్, గగిల్లాపూర్ వంటి శివారు ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 48 గంటల పాటు నగరంలో తేలికపాటి నుండి మోస్తరు జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని కూడా పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా హైదరాబాద్ వాతావరణ కేంద్రం రానున్న మూడు రోజుల పాటు వాతావరణ హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కూడా పేర్కొంది.
ఏప్రిల్ 10న సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు , జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.
ఎల్లో అలర్ట్ జారీ..
ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. రేపు.. అనగా ఏప్రిల్ 11న కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట , నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తగిన చర్యలు

## వివస్త్రను చేసి మహిళను దారుణంగా హత్య

**నెల్లూరు-నవభూమిబ్యూరో**
ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళకు కట్టుకున్న వాడే కాలయముడు అయ్యాడు. కనీసం కనికరం చూపించి కాపాడాల్సిన అత్తింటి వారు సైతం ఆ కిరాతకుడికి చేతులు కలిపారు. కట్నం కోసం కిరాతకంగా మారి భర్త, అత్తమామలు, ఆడబిడ్డ కలిసి.. ఓ మహిళను తీవ్ర వేధింపులకు గురి చేయడమే కాకుండా.. వివస్త్రను చేసి హతమార్చారు. ఈ దారుణ ఘటన ఏపీ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కట్నం కోసం మహిళను భర్త హరికృష్ణ, అత్తమామలు నాగోరు, నర్సమ్మ, ఆడపడుచు నాగలక్ష్మి గత కొంతకాలంగా వేధిస్తూ పలుమార్లు ఆమెపై దాడి చేశారు. ఈ క్రమంలోనే ఈరోజు కూడా మరోసారి ఆమెతో గొడవ పెట్టుకున్నారు. బాధితురాలు తల్లిదండ్రులకు చెబుతానని హెచ్చరించడంతో ఆమెపై మూకుమ్మడిగా దాడికి తెగబడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తుందని భయపడి ఆమెకు రంగునీళ్లు తాగించి ఊపిరాడకుండా చేశారు.ఆ తర్వాత ఆమెను వివస్త్రను చేసి దారుణంగా కొట్టి హతమార్చారు. అయితే హత్య చేసిన అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు కూడా యత్నించినట్టు చెబుతున్నారు. ఈ ఘటనపై బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. నిందితులు పరారీలో ఉన్నట్టు సమాచారం.

## వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అరెస్టు..?

**వైఎస్ భారతిని తిట్టిన చేబ్రోలు కిరణ్‌పై దాడి..!**

**గుంటూరు-నవభూమి:**వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను గుంటూరు పోలీసులు ఇవాళ అనూహ్య పరిణామాల మధ్య అరెస్టు చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో పార్టీ నుంచి సస్పెండై అరెస్టు కూడా అయిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్‌ను తరలిస్తుండగా గోరంట్ల మాధవ్ ఆయనపై దాడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు మాధవ్ ను అరెస్టు చేసి గుంటూరుకు తరలిస్తున్నారు.

## ముంబై పేలుళ్ల నిందితుడి అరెస్టు

**ముంబై-నవభూమి:**17 ఏళ్ల క్రితం అనగా 2008, నవంబర్‌లో జరిగిన ముంబై ఉగ్ర దాడి నిందితుడు తహవూర్ రాణా(64)ను మొత్తానికి భారత్‌కు అప్పగించారు. ప్రత్యేక విమానంలో అతడిని అమెరికా నుంచి ఇండియాకు తరలించారు. 26/11 ముంబై ఉగ్ర దాడి నిందితుడైన తహవీర్ రాణా ఇంతకాలం ఇండియాకు చిక్కకుండా శతవిధాల ప్రయత్నించాడు. మొత్తానికి అతని ఆటలు సాగలేదు. తహవూర్ రాణాకు అమెరికాలో ఉండేందుకు ఉన్న చట్టపరమైన అవకాశాలు అన్ని ముగియడంతో.. అతడిని ఇండియాకు అప్పగించేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. దీంతో కరుడుగట్టిన ఉగ్రవాది ఎట్టకేలకు ఇండియాకు చిక్కాడు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్

**(1వపేజీ తరువాయి)** పొందుపరిచామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని గుర్తుచేశారు.నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందని కొనియాడారు చరిత్రలో నిలిచిన ముఖ్యమంత్రులు దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని వెల్లడించారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని అన్నారు. మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్ ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని చెప్పారు. ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ మా బ్రాండ్ దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని చెప్పిన సీఎం... ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్‌గా అభివర్ణించారు.నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామని సీఎం రేవంత్ వివరిం చారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని గుర్తుచేశారు. బెస్ట్ యూనివర్శిటీగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందనిదేశంలోనే ది బెస్ట్ యూనివర్సి టీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు.

# పోలీసుల అదుపులో బోధన్ మాజీ ఎమ్మెల్యే

**(1వపేజీ తరువాయి)**ప్రజాభవన్ ప్రమాద కేసులో కీలక పరిణామం.. పోలీసుల అదుపులో బోధన్ మాజీ ఎమ్మెల్యే 2023లో హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. 2023లో హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బోధన్ మాజీ ఎమ్మెల్యే, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత మహ్మద్ షకీల్‌ను పోలీసులు గురువారం హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి తిరిగి వస్తున్న షకీల్‌ను విమానాశ్రయంలోనే తమ ఆధీనంలోకి తీసుకున్నారు.. తల్లి మరణంతో అంత్యక్రియల కోసం హైదరాబాద్‌కు వచ్చిన షకీల్‌పై గతంలోనే లుకౌట్ నోటీసు జారీ అయింది. 2023 డిసెంబర్‌లో ప్రజాభవన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కుమారుడు రహీల్ అమీర్ ను తప్పించడానికి బోధన్ మాజీ ఎమ్మెల్యే ప్రయత్నించారని.. ఆయన ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్య తీసుకున్నారు. అంత్యక్రియల్లో పాల్గొనేందుకు పోలీసులు అనుమతిచ్చినప్పటికీ, అనంతరం షకీల్‌ను విచారించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఘటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాభవన్ రోడ్డు ప్రమాదం నేపథ్యం: 2023 డిసెంబర్ 24న తెల్లవారుజామున బేగంపేటలోని ప్రజాభవన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో షకీల్ కుమారుడు రహీల్ అమీర్ మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ట్రాఫిక్ బారికేడ్లను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కానప్పటికీ, బారికేడ్లు , కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిన్నాయి. రహీల్‌తో పాటు కారులో ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. తరువాత రహీల్ డ్రైవర్‌గా చెప్పుకున్న అబ్దుల్ ఆసిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే పోలీసుల విచారణలో అసలు నిందితుడు రహీల్ అని తేలింది. తన కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు షకీల్ ప్రయత్నించాడని, అందుకే ఆసిఫ్‌ను ముందుకు తీసుకొచ్చాడని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో షకీల్‌తో పాటు మరికొంతమంది కుటుంబ సభ్యులపై కూడా ఆరోపణలు నమోదయ్యాయి. - లుకౌట్ నోటీసు జారీ , అరెస్ట్: ప్రమాదం జరిగిన అనంతరం రహీల్ దుబాయ్‌కి పారిపోగా, షకీల్ కూడా అతనితో కలిసి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దీంతో నిందితులను పట్టుకునేందుకు హైదరాబాద్ పోలీసులు 2024 ఫిబ్రవరిలో షకీల్, రహీల్‌తో పాటు మరో ఇద్దరిపై లుకౌట్ నోటీసు జారీ చేశారు. అయితే తెలంగాణ హైకోర్టు ఈ నోటీసులను రద్దు చేస్తూ, నిందితులు హైదరాబాద్‌కు తిరిగి వచ్చి దర్యాప్తుకు సహకరించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో తల్లి అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు రాగానే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత షకీల్‌ను విచారించి, కేసు సంబంధిత తదుపరి చర్యలు తీసుకోనున్నారు. -గతంలోనూ కుమారుడిపై ఆరోపణలు: రహీల్ అమీర్ గతంలో కూడా వివాదాస్పద రోడ్డు ప్రమాద కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నాడు. 2022 మార్చిలో జూబ్లీ హిల్స్‌లో జరిగిన ఒక ఘోర ప్రమాదంలో రహీల్ నడుపుతున్న వాహనం బెలూన్ విక్రేతల గుండా దూసుకెళ్లడంతో రెండు నెలల చిన్నారి మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ కేసులో కూడా రహీల్‌ను తప్పించేందుకు షకీల్ ప్రయత్నించాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ రెండు కేసుల నేపథ్యంలో షకీల్ , రహీల్‌లపై దర్యాప్తు మరింత ముమ్మరంగా కొనసాగుతోంది. గత ఏడాది ఏప్రిల్‌లో రహీల్‌ను కూడా శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేసిన పోలీసులు, అనంతరం అతనికి బెయిల్ మంజూరు చేశారు. ప్రజాభవన్ ప్రమాద కేసులో రహీల్‌ను తప్పించేందుకు సహకరించినందుకు పంజాగుట్టా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావుపై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సస్పెన్షన్ విధించారు. దుర్గారావును ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు రైల్వే స్టేషన్‌లో అరెస్టు చేశారు. అలాగే, బోధన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్ , షకీల్ సహాయకుడు అబ్దుల్ వసీలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## తెలంగాణలో మళ్లీ భూకంపం..?

**(1వపేజీ తరువాయి)**తెలంగాణలోని రామగుండం సమీపంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీని ప్రభావం రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్ వరకు ఉంటుందని వివరించింది. అటు ఏపీలోని అమరావతి వరకు ఈ భూకంప తీవ్రత ఉండొచ్చని అంచనా వేసింది. మహారాష్ట్ర వరకు దీని ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ఎపిక్ ఎర్త్‌క్వేక్.. గతంలో కొన్ని ప్రాంతాల్లో భూకంపం వస్తుందని ముందుగానే అంచనా వేసింది. ఆ అంచనాలు కొన్నిసార్లు నిజం అయ్యాయి. డిసెంబర్ 4, 2024న ములుగు జిల్లా మేడారం వద్ద 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీని ప్రభావం హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా కనిపించింది. ఆ తర్వాత డిసెంబర్ 7, 2024- మహబూబ్‌నగర్ జిల్లా దాసరిపల్లి వద్ద 3.0 తీవ్రతతో మరోసారి భూకంపం సంభవించింది.

## కేసీఆర్‌కు అస్వస్థత?

**(1వపేజీ తరువాయి)**అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు కంకణం కట్టుకున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ ఆస్పత్రిలో ఉండటం ఆందోళన కలిగించే విషయం.

## ఉప ప్రధానిగా నితీశ్?

**(1వపేజీ తరువాయి)**ఎన్నికయ్యారు. అద్వానీ పదవీకాలం తరువాత 2004 మే 23 నుండి ఈ పదవి ఖాళీగా ఉంది. ఇప్పటివరకు ఏడుగురు వ్యక్తులు దేశ ఉప ప్రధాని పదవిని అలంకరించారు. వల్లభాయ్ పటేల్, మొరార్జీ దేశాయ్, చౌదరి చరణ్ సింగ్,జగ్జీవన్ రామ్, యశ్వంతరావు చవాన్, దేవి లాల్,లాల్ కృష్ణ అద్వానీ.. లాంటి ప్రముఖులు ఉప ప్రధాని పదవిలో ఉన్నారు.

## చర్యకు ప్రతి చర్య తప్పదు

**(1వపేజీ తరువాయి)**వేయమని బెదిరించారని చెప్పుకొచ్చారు. ఎన్నిక సమయానికి వైసీపీ ఎంపీటీసీలు వెళ్లకుండా అడ్డుకున్నారని జగన్ వివరించారు. ప్రజలు ప్రశ్నిస్తారని చంద్రబాబు, ఆయన మద్దతు దారులు భయానక వాతావరణం కల్పిస్తున్నారని ఫైర్ అయ్యారు. అధికారం ఉందని దురహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు ఖచ్చితంగా తిప్పి కొడతారని జగన్ హెచ్చరించారు. ఏపీ, తమిళనాడు ఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా తీర్పు ఇచ్చిన విషయాన్ని చూసామని గుర్తు చేసారు. ప్రభుత్వం చేస్తున్న బెదిరింపుల కు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని జగన్ పేర్కొన్నారు.

## లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌గా దగ్గుపాటి పురందేశ్వరి?

**(1వపేజీ తరువాయి)**చూపినట్లు సమాచారం. దీంతో, ఇప్పుడు ఏపీ నుంచి ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఏపీ కేంద్రంగా రాజకీయం బీజేపీ అధ్యక్ష పదవి విషయంలో ఈ సారి ఆరెస్సెస్ నేపథ్యం క్రియాశీలకం కానుంది. పార్టీ అధ్యక్ష పదవి విషయంలో మహిళకు ఇవ్వాలనే ఆలోచన సైతం చర్చకు వచ్చినట్లు సమాచారం. అయితే, మహిళకు బీజేపీ పగ్గాలు దక్కుతాయా అనే చర్చ పార్టీలో కొనసాగుతోంది. ఇప్పుడు ఈ అంశమే ఢిల్లీ కేంద్రంగా సంచలనంగా మారింది. ఇదే సమయంలో జాతీయ అధ్యక్షుడితో పాటుగా లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ పదవి పైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తొలుత ఈ పదవి మిత్రపక్షాలకు ఇవ్వాలని భావించారు. అయితే, జాతీయ స్థాయిలో మారుతున్న సమీకరణాలతో దక్షిణాది నుంచి తమ పార్టీకి చెందిన వారికే డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే వారం ఈ మేరకు నిర్ణయం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

## రూ.వెయ్యి కోట్ల స్కామ్‌లో సోనూసూద్?

**(1వపేజీ తరువాయి)** సోనూసూద్ గురించి భారతదేశంలోనేకాదు.. ప్రపంచంలోని పలు దేశాల్లో కూడా పరిచయం అవసరంలేదు. తాజాగా యూట్యూబర్ అన్వేష్ సోనూసూద్ పై సంచలన ఆరోపణలు చేశాడు. డబ్బు కోసం అతను బెట్టింగ్ యాప్స్ వైపు మళ్లాడని, ఏకంగా రూ.వెయ్యి కోట్లు సంపాదించాడని తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన సోనూ సూద్ ఈ స్థాయికి రావడానికి ఎంతో కష్టపడ్డాడి, సినిమాల్లో నటించి మంచిపేరు తెచ్చుకున్నాడన్నాడు. సినిమాల్లో హీరోగా నటించాలనే బలమైన కోరిక సోనూసూద్ కు ఉండేదని, దీనికోసమే బెట్టింగ్ యాప్స్ వైపు మళ్లాడని తెలిపాడు. %యాశ్రీంశీ =ఖుౖ% "మహేష్‌బాబు నటన చూసి చేతిలో పుస్తకాన్ని విసిరికొట్టిన రాజమౌళి" ఈడీ అధికారుల దర్యాప్తు సోనూసూద్ సంపాదనమీద ఈడీ కేసులు నమోదు చేసింది. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అన్వేష్ చెప్పినదాని ప్రకారం సోనూసూద్ అనేవారు బెట్టింగ్ యాప్స్ కు సంబంధించి డైనోసార్ లాంటి వ్యక్తి అని, హర్షసాయి లాంటివారు నీటిమడుగులో మొసలి లాంటివారేనన్నాడు. ఏపీ, తెలంగాణలో హర్షసాయి ఇలాంటి వ్యవహారమే నడిపాడని, హర్షసాయి ఆధ్వర్యంలో కొందరు విదేశాలకు వెళ్లి అక్కడి నుంచి బెట్టింగ్ చేస్తున్నారన్నాడు. ఇలాంటివారిపై చర్యలు తీసుకోవాలని అన్వేష్ కోరుతున్నాడు. సోనూసూద్, హర్షసాయితోపాటు అన్వేష్ బెట్టింగ్ యాప్స్ పై సన్నీ యాదవ్, సావిత్రి (శివజ్యోతి) తదితరులపై సంచలన ఆరోపణలు చేశాడు.

## వ్యభిచార గృహాలతో లింక్స్.. భారత సంతతి సీఈఓ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ సీఈఓను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. అతనికి వ్యభిచార గృహాలతో సంబంధాలు ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. క్లీన్ వాటర్ స్టార్టప్ గ్రేడియంట్ సీఈఓగా పనిచేస్తోన్న అనురాగ్ బాజ్‌పాయి ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వార్తను న్యూయార్క్ పోస్ట్ ప్రచురితం చేసింది. వ్యభిచార గృహాల్లో గడిపిన, ఎక్కువ మొత్తంలో చెల్లించిన క్లైంట్ల జాబితాలో అనురాగ్ బాజ్‌పాయి పేరు కూడా ఉందని బోస్టన్ ఏరియా కోర్టుకు సమర్పించిన పత్రాల్లో ఉన్నట్లు న్యూయార్క్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. వైద్యులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ కాంట్రాక్టర్లకు చెందిన ప్రత్యేక క్లైంట్ల గ్రూప్‌లో అనురాగ్ పేరు ఉందని విచారణ అధికారులు వెల్లడించారు. వీరంతా గంటకు 600 డాలర్లు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా కారణంగానే ఆ వ్యభిచార కూపంలో మహిళలు చిక్కుకున్నారని అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో తమ సీఈఓ పేరు ఉండటంతో గ్రేడియంట్ సంస్థ సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు.ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే సంస్థ మాత్రం అనురాగ్‌కు మద్దతు ప్రకటించింది.



## తీవ్ర విషాదం.. విమానం ల్యాండ్ అవ్వగానే గుండెపోటుతో పైలట్ మృతి

**ఢిల్లీ-నవభూమి:** ఎయిర్‌పోర్ట్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కు చెందిన యువ పైలట్ గుండెపోటుతో మృతిచెందారు విమానాన్ని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజయవంతంగా ల్యాండ్ చేసిన అనంతరం అస్వస్థతతో ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన పైలట్ అర్మాన్ (29) బుధవారం శ్రీనగర్ నుంచి ఢిల్లీ లోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్



ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని సేఫ్‌గా ల్యాండ్ చేశారు. అయితే, అతడికి ఇదే చివరి విమాన ప్రయాణం అవుతుందని ఊహించలేదు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన కాసేపటికే అర్మాన్ అస్వస్థతకు గురయ్యా డు. దీంతో తోటి సిబ్బంది అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అర్మాన్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు. అంతకుముందు విమానంలో కూడా అతను వాంతులు చేసుకున్నట్లు సిబ్బంది తెలిపారు.

## ప్రియుడితో కలిసి పారిపోయిన కూతురు.. ఆగ్రహంతో హత్య చేసిన తండ్రి



**పాట్నా-నవభూమి:** ఒక మహిళ తన ప్రియుడితో కలిసి ఢిల్లీకి పారిపోయింది. నచ్చజెప్పిన తండ్రి ఆమెను ఇంటికి రప్పించాడు. ఆ తర్వాత కుమార్తెను హత్య చేశాడు. మృతదేహాన్ని బాత్‌రూమ్‌లో ఉంచి లాక్ చేశాడు. కూతురు గురించి భార్య అడగ్గా మళ్లీ పారిపోయిందని చెప్పాడు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 25 ఏళ్ల సాక్షి తన ప్రియుడితో కలిసి మార్చి 4న ఢిల్లీకి పారిపోయింది. మాజీ సైనికుడైన తండ్రి ముఖేష్ సింగ్ వారం రోజుల తర్వాత తన కుమార్తెకు నచ్చజెప్పాడు. సమస్తిపూర్‌కు ఆమెను రప్పించాడు.కాగా, వేరే కులానికి చెందిన వ్యక్తితో కుమార్తె సాక్షి వెళ్లిపోవడంపై తండ్రి ముఖేష్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏప్రిల్ 7న ఆమెను హత్య చేశాడు. ఇంట్లోని బాత్‌రూమ్‌లో మృతదేహన్ని ఉంచి లాక్ చేశాడు. ఆ తర్వాత ఆమె ప్రియుడ్ని కూడా హత్య చేసేందుకు వెళ్లాడు. అయితే ఆ సమయంలో అతడు గ్రామంలో లేకపోవడంతో బతికిపోయాడు.మరోవైపు కుమార్తె సాక్షి కనిపించకపోవడంతో ఆమె తల్లి ఆందోళన చెందింది. కూతురు గురించి భర్త ముఖేష్ సింగ్‌ను అడిగింది. అయితే సాక్షి మళ్లీ ఇంటి నుంచి వెళ్లిపోయిందని చెప్పాడు. కుమార్తె మిస్సింగ్‌పై అనుమానించిన తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో దర్యాప్తు చేపట్టారు. ఆ ఇంటికి వచ్చి పరిశీలించారు.కాగా, లాక్ చేసిన బాత్‌రూమ్ నుంచి దుర్వాసన రావడాన్ని పోలీసులు గమనించారు. డోర్ తీసి చూడగా లోపల సాక్షి మృతదేహం కనిపించింది. దీంతో తండ్రి ముఖేష్ సింగ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వేరే కులం వ్యక్తితో కుమార్తె పారిపోవడంపై ఆగ్రహించి హత్య చేసినట్లు అతడు ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. కేసు నమోదు అతడ్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## 63 కోట్ల ఫ్రాడ్.. కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మెన్ను అరెస్టు చేసిన ఈడీ




**బెంగుళూరు-నవభూమి:** కర్నాటకలోని కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన ఓ బ్రాంచీలో సుమారు 63 కోట్ల ఆర్థిక అవకతవకలు జరిగాయి. ఆ కేసులో సహకార బ్యాంక్ మాజీ చైర్మెన్ ఆర్ఎం మంజునాథ గౌడ్‌ను ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. మనీల్యాండరింగ్ చట్టం కింద అతన్ని అదుపులోకి తీసుకున్నారు. బెంగుళూరులోని ప్రత్యేక కోర్టులో అతన్ని ప్రవేశ పెట్టారు. మంజునాథ గౌడను సుమారు 14 రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.బెంగుళూరుతో పాటు శివమొగ్గ జిల్లాల్లో ఈడీ ఇటీవల తనిఖీలు చేపట్టింది. శివమొగ్గ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్‌లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. భారీ స్థాయిలో నిధుల అవకతవకలు జరిగాయని, గౌడ ఆదేశాల మేరకు సిటీ బ్రాంచ్ మేనేజర్ బీ శోభ అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ ఆరోపించింది. ఈడీ చేసిన ఆరోపణలపై స్పందించేందుకు బ్రాంచ్ మేనేజర్లు అందుబాటులో లేరు. లోకాయుక్త పోలీసుల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మేనేజర్ శోభతో కలిసి చైర్మెన్ 63 కోట్ల నిధుల్ని అక్రమంగా తరలించినట్లు ఈడీ పేర్కొన్నది.అకౌంట్ హోల్డర్లకు తెలియకుండా గోల్డ్ లోన్ అకౌంట్లను అక్రమంగా ఓపెన్ చేసి నిధుల్ని స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని కోసం నకిలీ డాక్యుమెంట్లు సమర్పించినట్లు ఈడీ పేర్కొన్నది. బ్యాంక్ నుంచి అక్రమంగా తీసిన డబ్బును .. మేనేజర్ శోభ.. చైర్మెన్ గౌడకు పంపినట్లు ఈడీ తన రిపోర్టులో తెలిపింది. ఆ డబ్బుతో మంజునాథ గౌడ్.. వివిధ ప్రదేశాల్లో ప్రాపర్టీలను కొనుగోలు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు లోకాయుక్త పోలీసులు గుర్తించారు.

## కుమారి అనంతన్ గొప్ప మానవతావాది : రజినీకాంత్



**న్యూఢిల్లీ-నవభూమి:** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తండ్రి, తమిళనాడు కాంగ్రెస్ సీనియర్ నేత కుమారి అనంతన్ (93) బుధవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళసూపర్ స్టార్ రజినీకాంత్ ఆయన మృతి పట్ల తన సంతాపాన్ని ప్రకటించారు.ఇవాళ చెన్నై ఎయిర్ పోర్టులో రజినీకాంత్ మీడియాతో మాట్లాడుతూ.. కుమారి అనంతన్ నిజాయితీ గల రాజకీయ వేత్త అని, గొప్ప మానవతావాది అన్నారు. తమిళిసై కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. కుమారి అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు.కాగా మరోవైపు ఇవాళ అజిత్ కుమార్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ నేడు ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అజిత్ కుమార్ టీంకు విషెస్ తెలియజేశాడు తలైవా.

## మంచినీళ్లు లేని ఊళ్లో తాను ఉండను.. భర్తను వదిలేసి వెళ్లిపోయిన భార్య



**భోపాల్-నవభూమి:** గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడి ఓ కుటుంబంలో చిచ్చురేపింది. మంచినీళ్లు లేని ఊళ్లో తాను ఉండలేనంటూ ఓ ఇల్లాలు తన భర్తను వదిలి పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్‌లోని దేవ్ర గ్రామంలో జరిగిన అ ఘటన మంగళవారం వెలుగుచూసింది. దేవ్ర గ్రామంలో నివసించే జితేంద్ర సోని రోజువారీ కూలీ చేసుకుని బతికే కార్మికుడు.జిల్లా ప్రధాన కార్యాలయానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవ్ర గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఉంది. గ్రామంలో ఉన్న ఒకే ఒక్క బోరుబావి వద్ద బిందెడు నీళ్ల కోసం గ్రామస్థులు రోజంతా బారులు తీరి ఉండాల్సిందే. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును ప్రభుత్వం నిర్మించినా దానికి నీటి సరఫరా ఏర్పాట్లు లేవు. గ్రామంలో నల్లా కనెక్షన్లు అసలే లేవు.నీటి సమస్యను భరించలేక తన భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయిందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని చెప్పినా భవిష్యత్తు లేని గ్రామంలో తన పిల్లలు ఏం బాగుపడతారని ఆమె నిలదీసిందని జితేంద్ర జిల్లా అధికారుల వద్ద వాపోయాడు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్(పీహెచ్ఈ) శాఖను ఆదేశించారు.

# తాగుబోతులను అరెస్ట్ చేసేందుకు వెళ్తే పోలీసులనే తుక్కుతుక్కు కొట్టారు..



**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా మద్యం సేవించి ప్రజలను ఇబ్బంది పెట్టే తాగుబోతులను పోలీసులు అరెస్ట్ చేయడం, వారికి బుద్ధి చెప్పడం గురించి మన అందరికీ తెలిసిందే. అయితే ఈ తాగుబోతుల్లో.. మన వాళ్లు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి.. అక్కడి సిబ్బందిని బతిమాలో, బామాలో వారిని ఇంటికి తీసుకువస్తుంటాం. కానీ ఇందుకు పూర్తి భిన్నంగా జరిగిందో గ్రామంలో. అక్కడి తాగుబోతులను అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులకు గ్రామస్థులు షాక్ ఇచ్చారు. ముఖ్యంగా మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన వెంటనే ప్రజలంతా పోలీసులను చుట్టుముట్టారు. ఇష్టం వచ్చినట్లుగా కొడుతూ రచ్చ రచ్చ చేశారు. ఈ ఘటనలో ఓ పోలీసు అధికారికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆపూర్తి వివరాలు మీకోసం. బిహార్‌లోని సివాన్ జిల్లా అకోల్హి గ్రామానికి చెందిన కొందరు ఫుల్లుగా మద్యం సేవించారు. ఆపై గ్రామంలో రచ్చ రచ్చ చేశారు. అయితే అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి.. స్థానిక పోలీసులకు ఫోన్ చేసి తమ గ్రామంలో కొందరు మద్యం సేవించి రచ్చ చేస్తున్నట్లు తెలిపాడు. దీంతో పోలీసులు హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. తాగుబోతులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలోనే మందుబాబులు అందరూ పారిపోగా ఓ వ్యక్తి మాత్రం పట్టుబడ్డాడు. దీంతో పోలీసులు అతడిని తీసుకుని తమ వాహనంలో ఎక్కించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. అప్పటి వరకు అక్కడే నిలబడి సినిమా చూస్తున్న గ్రామస్థులంతా ఒక్కసారిగా పోలీసులపై పడ్డారు. అతడిని వదిలి పెట్టమని చెబుతూ పోలీసులపై దాడికి పాల్పడ్డారు. ఇష్టం వచ్చినట్లుగా కొట్టారు. ఇలా మద్యం సేవించిన తమ గ్రామస్థుడిని విడిపించుకున్నారు. ఇక చేసేదేమీ లేక పోలీసుల వెనుదిరిగారు. అయితే ఈ ఘటనలో ఓ పోలీసు అధికారి తీవ్రంగా గాయపడగా.. మిగతా వారికి మాత్రం స్వల్ప గాయాలే అయ్యాయి. గ్రామస్థులు దాడి చేస్తున్న సమయంలో పలువురు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టగా అది కాస్తా నెట్టింట వైరల్ అయింది. వీడియో చూసిన ప్రతీ ఒక్కరూ.. ఒక్కో విధంగా కామెంట్లు చేస్తున్నారు. అసలు మద్యం సేవిస్తేనే అరెస్ట్ చేయడం ఏంటంటూ ప్రశ్నిస్తున్నారు. 2016లో బిహార్‌లో అధికారంలో ఉన్న ప్రభుత్వం.. రాష్ట్రాన్ని డ్రై స్టేట్‌గా మార్చింది. అంటే రాష్ట్ర వ్యాప్తంగా అక్కడి ప్రజలు మద్యం సేవించినా, తయారు చేసినా, నిల్వ చేసినా, అమ్మకాలు, కొనుగోళ్లు చేపట్టినా నేరం కిందకే వస్తుంది. ఈక్రమంలోనే పలువురు గ్రామస్థులు మద్యం సేవించినట్లు తెలుసుకున్న పోలీసులు మందుబాబులను అరెస్ట్ చేసేందుకు వెళ్లగా ఈ దారుణం జరిగింది. ప్రస్తుతం పోలీసులపై జరిగిన ఈ దాడిపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. అసలు రాష్ట్రంలో పోలీసులకే భద్రత లేకపోతే.. ఇక ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదంటూ చెప్పుకొస్తున్నాయి.

# కంగనా రనౌత్ కరెంట్ బిల్లు వివాదం



**న్యూఢిల్లీ-నవభూమి:** బాలీవుడ్ స్టార్ హీరోయిన్, మండి ఎంపీ కంగనా రనౌత్ నివాసానికి లక్ష రూపాయల కరెంటు బిల్లు వచ్చిందని.. అసలు తాను ఒక్క రోజు కూడా ఉండని ఆ ఇంటికి అంత బిల్లు ఎలా వస్తుందంటూ ఆమె ప్రశ్నించడం గురించి అందరికీ తెలిసిందే. అయితే దీనిపై తాజాగా విద్యుత్ బోర్డు స్పందించింది. అసలు ఆమెకు వచ్చింది లక్ష రూపాయల కరెంటు బిల్లు కాదని.. రూ.55 వేలు మాత్రమే వచ్చాయని తేల్చి చెప్పింది. గత నెలల్లో కూడా ఆమె కరెంటు బిల్లు కట్టలేదని.. అవన్నీ కలుపుకుని పూర్తిగా 91 వేల రూపాయలు బిల్లు జనరేట్ అయ్యిందని క్లారిటీ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.బాలీవుడ్ స్టార్ హీరోయిన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ఇంటికి లక్ష రూపాయల కరెంటు బిల్లు వచ్చిన విషయం గురించి అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఆమె బుధవారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూ.. ఒక్కరోజు కూడా తాను ఉండని ఇంటికి అంత పెద్ద మొత్తంలో బిల్లు వచ్చిందో చెప్పాలంటూ ప్రశ్నించారు. దీనిపై ఇప్పటికే పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండగా.. విద్యుత్ శాఖ క్లారిటీ ఇచ్చింది. అసలు ఆమెకు వచ్చింది లక్ష రూపాయల కరెంట్ కాదని.. కేవలం 55 వేల రూపాయలు మాత్రమే వచ్చాయని తెలిపింది. మరి కంగనా ఎందుకు అబద్ధం చెప్పింది, అసలు కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.హిమాచల్ ప్రదేశ్‌లోని కంగనా రనౌత్ ఇంటికి తాజాగా లక్ష రూపాయల కరెంట్ బిల్లు వచ్చిందని నేరుగా ఆమెనే తెలిపారు. మీడియా ముందు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. అసలు తాను నివాసమే ఉండని ఆ ఇంటికి లక్ష రూపాయల కరెంటు బిల్లు ఎలా వస్తుందని.. ఆ బిల్లు చూసిన వెంటనే తాను తీవ్ర ఆశ్చర్యానికి గురైనట్లు వివరించారు. అంతేకాకుండా హిమాచల్ ప్రదేశ్‌లో ఇలాంటి పరిస్థితులు సిగ్గుచేటని.. రాష్ట్ర ప్రజలందరూ తనతో కలిసి ఇలాంటి సమస్యలపై పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దీంతో కంగనా కరెంట్ బిల్లు వివాదం రాజకీయ చర్చకు కారణం అయింది.

అయితే తాజాగా హిమాచల్ ప్రదేశ్ విద్యుత్ బోర్డు లిమిటెడ్ కంగనా రనౌత్ కరెంట్ బిల్లు వివాదంపై స్పందించింది. అసలు ఆమెకు వచ్చింది లక్ష రూపాయల బిల్లు కాదని తేల్చి చెప్పింది. ముఖ్యంగా %నూరాజుదీూ% మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ.. ఎంపీ కంగనా రనౌత్ ఇంటికి వచ్చింది లక్ష రూపాయల బిల్లు కాదని.. రూ.55 వేలేనని తేల్చారు. అయితే ఈ 55 వేల రూపాయలు కేవలం ఈ నెల బిల్లు మాత్రమేనని కానీ ఆమె గతంలో చెల్లించని డబ్బులతో పాటు ఇతర బకాయిలు అన్నీ కలుపుకుని రూ.91,100 గా పూర్తి బిల్లు వచ్చిందని చెప్పారు.కంగనా నవంబర్, డిసెంబర్ బిల్లులను జనవరి 16వ తేదీన కట్టారని.. ఆ తర్వాత నుంచి బిల్లులను చెల్లించలేదని చెప్పారు. ముఖ్యంగా జనవరి, ఫిబ్రవరిలతో పాటు బిల్లు జనరేట్ అయ్యే సమయానికి మార్చి నెల 20 రోజుల బిల్లింగ్ సైకిల్ ఇప్పటికే దాటిపోయిందన్నారు. సుమారు 31 నుంచి 32 వేల రూపాయల వరకు బకాయి ఉందని.. ఈ నెల ఆమెకు కేవలం రూ.55 వేలు మాత్రమే వచ్చిందన్నారు. ఇలా ఇతర ఛార్జీలతో కలుపుకుని మొత్తం బిల్లు రూ.91,100 అయిందన్నారు.చెల్లింపులు సకాలంలో జరిగి ఉంటే ఇంత మొత్తంలో బిల్లు వచ్చేది కాదని సందీప్ కుమార్ నొక్కి చెప్పారు. అంతేకాకుండా 28 రోజుల్లోనే ఎంపీ కంగనా రనౌత్ దాదాపు 9 వేల యూనిట్ల విద్యుత్ వినియోగించారని వెల్లడించారు. అలాగే తాము కంగనాకు రూ.700 సబ్సిడీ కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# హెడ్లీ సాక్ష్యం.. ఇలా బయటపడిన తహవూర్ రాణా కుట్ర..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ముంబయిలో 2008 నవంబరు 26న జరిగిన ఉగ్రదాడుల వెనుక తహవూర్ రాణా కుట్ర కోణం.. ప్రధాన నిందితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ ఇచ్చిన వాంగ్మూలంలో బయటపడింది. అమెరికాలోని ఓ రహస్య ప్రదేశం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2016లో ముంబయి ప్రత్యేక కోర్టు విచారణకు హెడ్లీ హాజరయ్యాడు. విచారణ సమయంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్, డిఫెన్స్ లాయర్ వహాబ్ ఖాన్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. ఉగ్రదాడికి రాణా రెక్కీ నిర్వహించినట్టు వెల్లడించాడు. రాణాతో తరుచూ తాను సంభాషణలు సాగించినట్టు తెలిపాడు. వ్యాపార కార్యకలాపాల ముసుగులో ఉగ్రదాడికి సహకరించాడని, ముంబయి వ్యాపార కార్యాలయాన్ని తెరవడానికి కూడా అతని అనుమతి తీసుకున్నాడని చెప్పాడు.

**ఉగ్రదాడికి ఆర్థిక సాయం**

ఎన్ఐఏ ఛార్జ్‌షీట్ ప్రకారం.. డేవిడ్ హెడ్లీ సహ దాడులకు కుట్ర పన్నిన ఇతర ఉగ్రవాదులకు రాణా లాజిస్టికల్, ఆర్థిక, ఇతర సహాయం అందించాడు. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాతో సంబంధాలున్న రాణాను.. ముహమ్మద్ ప్రవక్తపై వ్యంగ్యంగా కార్టూన్‌లను వేసిన డెన్మార్ వార్తాపత్రికపై దాడికి కుట్ర పన్నినట్టు నిర్ధారణ కావడంతో అమెరికా కోర్టు దోషిగా నిర్ధారించింది. అయితే 26/11 ముంబయి దాడుల కుట్ర కేసులో మాత్రం నిర్దోషిగా విడుదల చేసింది. కానీ, నిర్దోషిగా విడుదల చేసినప్పటికీ చికాగో విచారణ హెడ్లీతో అతడి సంబంధాలను వెలుగులోకి తెచ్చింది.

**26/11 ప్లాన్ అమలు ఇలా**

26/11 దాడులు ఎలా ప్లాన్ చేసి, అమలు చేశారు? అని ఉజ్వల్ నికమ్ అడిగిన ప్రశ్నలకు హెడ్లీ సమాధానమిస్తూ.. తహవూర్ రాణా పాత్రను చాలా స్పష్టంగా బయటపెట్టాడు. తదుపరి ప్రశ్నలకు తావు లేకుండా చేసింది. 2009లో రాణా దోషిగా తేలిన తర్వాత ఎఫ్బీఐ ఒక ప్రకటన చేస్తూ.. లష్కరే తొయిబా ఒక ఉగ్రవాద సంస్థ అని తనకు తెలుసని అతడు అంగీకరించాడని తెలిపింది. 'అక్టోబర్ 2009లో అరెస్టైన తర్వాత విచారణలో లష్కరే ఒక ఉగ్రవాద సంస్థ అని, హెడ్లీ పాకిస్థాన్‌లో అ సంస్థ నిర్వహించిన శిక్షణ శిబిరాలకు హాజరయ్యాడని రాణా అంగీకరించాడు. 2002-2005 మధ్య ఐదు వేర్వేరు సందర్భాలలో తాను శిక్షణ శిబిరాలకు హాజరయ్యానని హెడ్లీ సాక్ష్యమిచ్చాడు.. 2005 చివరిలో, ముంబయి దాడులకు మూడు సంవత్సరాల ముందు రెక్కీ నిర్వహించడానికి భారత్‌కు వెళ్లాలని లష్కరే అగ్రనేతల నుంచి హెడ్లీ సూచనలు అందుకున్నాడు.. దాని ప్రకారం అతడు ఐదుసార్లు ఇండియాకు వెళ్లాడు' అని ప్రకటన పేర్కొంది.

"2006 వేసవి ప్రారంభంలో హెడ్లీ, ఇద్దరు లష్కరే సభ్యులు తన నిఘా కార్యకలాపాల కోసం ముంబయిలో ఒక ఆఫీసు తెరవడం గురించి చర్చించారు. హెడ్లీ చికాగోకు వెళ్లాడని, పాకిస్థాన్‌లో కలిసి చదువుకున్న తన చిరకాల మిత్రుడైన రాణాకు భారత్‌లో దాడులకు లక్ష్యాలను గుర్తించే పని అప్పగించినట్టు హెడ్లీ సాక్ష్యమిచ్చాడు. చికాగో, ఇతర చోట్ల ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ పేరుతో వ్యాపారం నిర్వహిస్తోన్న రాణా నుంచి ముంబయిలో కార్యాలయాన్ని తెరవడానికి హెడ్లీకి అనుమతి పొందాడు. హెడ్లీ కవర్ స్టోరీకి మద్దతు ఇచ్చే పత్రాలను సిద్ధం చేయాలని ఫస్ట్ వరల్డ్‌తో సంబంధం ఉన్న ఒక వ్యక్తికి రాణా సూచించాడు.. భారత్ వెళ్లడానికి వీసా ఎలా పొందాలో హెడ్లీకి సలహా ఇచ్చాడు" అని తెలిపింది. ప్రత్యేక కోర్టు ముందు హాజరైనప్పుడు హెడ్లీ ఈ వివరాలను ధ్రువీకరించాడు.

**2008 సెప్టెంబరులో దాడికి విఫలయత్నం!**

లష్కరే తొయిబా.. ముంబయిలో దాడికి ప్లాన్ చేసిందని.. 26/11 దాడిలో పాల్గొన్న పది మంది ఉగ్రవాదుల బృందం అదే ఏడాది సెప్టెంబర్, అక్టోబర్‌లో నగరంపై దాడికి విఫలయత్నం చేసినట్టు తెలిపాడు. దాడులకు ముందు ఎనిమిదిసార్లు, తర్వాత ఒకసారి డేవిడ్ హెడ్లీ భారత్‌కు వచ్చాడు. కవర్ స్టోరీల పేరుతో బీచ్‌లో పడవల్లో తిరగడం, బాలీవుడ్ నటులతో స్నేహం వంటి వాటితో సహా రెండేళ్లు వివిధ ప్రాంతాల్లో తిరిగాడు. సజిద్ మీర్ సాయంతో ఐఎస్ఐ అధికారులు మేజర్ అలీ, మేజర్ ఇక్బాల్‌ను తాను ఎలా కలిశానో హెడ్లీ వివరించాడు. ఐఎస్ఎస్‌తో సంబంధాలున్న లష్కరే తొయిబా రిక్రూటర్ సజిద్ మీర్. 2002లో తాను లష్కరే తొయిబాలో చేరానని, 26/11 దాడుల కీలక సూత్రధారులు హఫీజ్ సయీద్, జకీ-ఉర్ రెహ్మాన్ లఖ్వీ నేతృత్వంలో శిక్షణ పొందానని హెడ్లీ వెల్లడించాడు. అమెరికాలో జరిగిన విచారణలో నిరూపితమైన విషయాలను హెడ్లీ ధ్రువీకరించాడు.ఈ కేసులో అప్రూవర్‌గా మారిన హెడ్లీ.. తన వాంగ్మూలంలో ఈ వాస్తవాలను పునరావృతం చేశాడు.

**హెడ్లీని కూడా తీసుకొస్తారా?**

హెడ్లీ అసలు పేరు దావూద్ సయ్యద్ గిలానీ.. మంబయి ఉగ్రదాడుల్లో దోషి నిర్ధారణ అతడికి అతడికి 35 ఏళ్ల జైలు శిక్ష పడింది. ప్రస్తుతం అమెరికా జైలులో ఉన్నాడు. అతడిని అప్పగించాలని భారత్ ఒత్తిడి చేస్తున్నప్పటికీ, రాణాలా కాకుండా, ఉగ్రదాడిలో తన పాత్ర, ఆరోపణలను వెంటనే ఒప్పుకున్నాడని లాస్ ఏంజిల్స్‌లోని ఫెడరల్ కోర్టుకు అమెరికా అసిస్టెంట్ అటార్నీ జాన్ లులేజియన్ వివరించాడు 'అవసరమైన షరతులకు హెడ్లీ అంగీకరించాడు.. అతడ్ని భారత్‌కు అప్పగించరాదని ప్లీ ఒప్పందం నిర్ధారించింది.. రాణా పరిస్థితి భిన్నంగా ఉంది ఎందుకంటే అతడు నేరాన్ని అంగీకరించలేదు లేదా అమెరికా విచారణకు సహకరించలేదు' అని వివరిచాడు. ఇక, 2018లో జైలులో జరిగిన దాడిలో హెడ్లీ తీవ్రంగా గాయపడ్డాడు.

# చాలప్ప చాలు.. కాంగ్రెస్ పాలన..

**బెంగళూరు-నవభూమి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని జేడీఎస్ యువనేత నిఖిల్ కుమారస్వామి మండిపడ్డారు. రాష్ట్రంలో పాలనపై ఆయన వ్యంగ్యం చేశారు. మంత్రికి హనీట్రాప్, రాష్ట్ర ప్రజలకు పన్నుల ట్రాప్ సాగుతోందని విరుచుకుపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు అవినీతిపై జేడీఎస్ ఆధ్వర్యంలో 'సాకప్ప సాకు! కాంగ్రెస్ సర్కార' (చాలప్ప చాలు కాంగ్రెస్ పాలన) పేరిట నిరసన చేపట్టదలిచామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలపై భారం మోపుతూనే ఉన్నారన్నారు. శనివారం ఫ్రీడంపార్కులో కేంద్రమంత్రి కుమారస్వామి నేతృత్వంలో ఆందోళన చేపట్టదలిచామన్నారు. రాష్ట్రప్రజలు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.

## నితీష్‌ను ఆ పదవిలో చూడాలనుంది.. బీజేపీ నేత బిగ్ స్టేట్‌మెంట్



**పాట్నా-నవభూమి:** బీహార్ ముఖ్యమంత్రి నితిష్ కుమార్ కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారా? కీలక పదవిని అందుకోనున్నారా? ఈ తరహా ఊహాగానాలు ఇప్పటికే ప్రచారంలో ఉండగా, తాజాగా బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశ్విని కుమార్ చౌబే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయేకు నితీష్ కుమార్ సేవలు వెలకట్టలేమని, ఆయనను ఉప ప్రధానిగా చూడాలని ఉందని అన్నారు. అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయమేనని చెప్పారు.

పాట్నాలో బుధవారంనాడు మీడియాతో అశ్వినీ కుమార్ మాట్లాడుతూ, ఎన్డీయేకు నితీష్ సేవలు మరిచిపోలేమని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో చేతులు కలిసి సంకీర్ణ ప్రభుత్వంలో పాలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఉపప్రధాని పదవిని ఆయనకు ఇవ్వాలనేది తన కోరిక అని చెప్పారు. ఆ పదవి ఆయనకు లభిస్తే బాబూ జగ్జీవన్ రామ్ తర్వాత బీహార్ నుంచి ఉప ప్రధాని అయిన వ్యక్తి నితీషే అవుతారని అన్నారు.

కాగా, గతంలో కూడా చౌబే తరహాలో పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నితీష్ కుమార్ ఉపరాష్ట్రపతి కావాలనేది తన కోరక అని సుశీల్ కుమార్ మోదీ వంటి పలువురు బీజేపీ నేతలు చెప్పారు. రాజ్యాంగ ఉన్నత పదవికి తన పేరు పరిశీలించ లేదని నితీష్ 2022లో ఎన్డీయేను విడిచిపెట్టారు.

**బీహార్ ఎన్నికలు 2025**

ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. బీజేపీ-జేడీయూ పొత్తు ఈ ఎన్నికల్లో కొనసాగనుంది. ప్రస్తుత అసెంబ్లీలో 36 క్యాబినెట్ పదవులకు గాను బీజేపీ నుంచి 21 మంది మంత్రులు ఉండగా, జేడీయూ నుంచి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సహా 13 మంది మంత్రులుగా ఉన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించేందుకు గత వారంలో నితీష్ కుమార్, అమిత్‌షా సమావేశమయ్యారు. రెండు పార్టీల సీనియర్ నేతలు, రాష్ట్ర విభాగాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు.. ఎందుకంటే



**కోల్‌కతా-నవభూమి:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చిక్కుల్లో పడ్డారు. రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ రిక్రూట్‌మెంట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బహిరం గంగా విమర్శిం చడంపై ఆమెకు కోర్టు ధిక్కార నోటీసు జారీ అయింది. స్వచ్ఛంద సంస్థ 'ఆత్మదీప్' తరఫున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు జారీ చేశారు. ఎస్ఎస్‌సీ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ సుప్రీం తీర్పుపై బహిరంగ వ్యాఖ్యలుసుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏప్రిల్ 8న బహిరంగంగా మమతాబెనర్జీ తప్పుపట్టడం అత్యున్నత న్యాయస్థానానికి ఉన్న అథారిటీని బలహీనపరచడమేనంటూ ఆమెకు పంపిన నోటీసులో స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సుప్రీంకోర్టుకున్న అధికారాలను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించినట్టు స్పష్టమవుతోందని, తీర్పును వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోత్సహించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఈ నోటీసు పేర్కొంది.కాగా, 26,000 మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఎవరి ఉద్యోగమైనా ఊడబెరికే హక్కు ఎవరికుంటుంది? ఎవరికీ ఉండదు. మా ప్లాన్ 'ఏ' రెడీగా ఉంది, బి,సి,డి,ఈ కూడా రెడీగా ఉంది. ఈ మాట అన్నందుకు నన్ను జైలులో పెట్టొచ్చు. అయినా ఖాతరు చేయను" అని మమతా బెనర్జీ అన్నారు. కోర్టు నిర్ణయం వెనుక "కుట్ర" ఉందని కూడా ఆరోపించారు. విద్యావ్యవస్థను నాశనం చేయడమే లక్ష్యమని, అర్హులైన టీచర్లను దొంగలు, అనర్హులుగా ముద్రవేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.


## నాలుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం..

**చెన్నై-నవభూమి:** కోవై, నీలగిరి, తేని, తెన్‌కాశి జిల్లాల్లోని ఒకట్రెండు ప్రాంతాల్లో రాబోయే 48 గంటల్లో భారీవర్షం కురిసే అవకాశముందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి బంగాళాఖాతం, దాన్ని అనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మంగళవారం ఏర్పడిన అల్పపీడనం, రానున్న 12 గంటల్లో పశ్చిమ-మధ్య బంగాళాఖాతం మీదుగా ఉత్తరం వైపుకు పయనించి, తదుపరి 24 గంటల్లో ఉత్తర-ఈశాన్య దిశకు మారి, మధ్య బంగాళాఖాతం మీదుగా పయనించి క్రమంగా బలహీనపడనుంది.ఈ ప్రభావంతో కోవై, నీలగిరి, తేని, తెన్‌కాశి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని, మిగిలిన జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2-3 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశముందని తెలిపింది. చెన్నైలో రానున్న 48 గంటల్లో ఆకాశం కొంత మేఘావృతంగా ఉంటూ, గరిష్ఠ ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.



## ఇక ఆ పిల్లలు పాసైనట్లే.. ఫ్యూన్‌తో పేపర్ కరెక్షన్..

**భోపాల్-నవభూమి:**నేటి బాలలే రేపటి పౌరులు.. వారి ఎదుగుదల సరిగా ఉంటేనే.. భవిష్యత్తులో సమాజం సురక్షితంగా ఉంటుంది అంటారు పెద్దలు. ఇక సమాజ శ్రేయస్సులో కీలక పాత్ర పోషించేది విద్య. అయితే నేటి కాలంలో చదువు అనేది అత్యంత ఖరీదైన ఖర్చుగా మారింది. ఒకప్పుడు చదువుకునే వారు.. మరి ఇప్పుడు చదువుకునే పరిస్థితులు ఉన్నాయి. నాణ్యమైన విద్య కోసం భారీగా ఖర్చు చేయాల్సి వస్తుంది. మరి అంత ఖర్చు పెట్టినా.. ఫలితం బాగానే ఉందా అంటే.. నామమాత్రమే అనే సమాధానం వినిపిస్తుంది. విద్యావ్యవస్థలో ఎంతటి నిర్లక్ష్య ధోరణి ఉందో ఈ వార్త చూస్తే అర్థం అవుతుంది. విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైన ఎగ్జామ్ పేపర్లను ఫ్యూన్ చేత కరక్షన్ చేయిస్తున్నారంటే.. పరిస్థితులు ఎంత దయనీయంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆ వివరాలు..ఈ సంఘటన మధ్యప్రదేశ్, నర్మదాపురం జిల్లాలో చోటు చేసుకుంది. భగత్ సింగ్ ప్రభుత్వ కాలేజీలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఫ్యూన్ చేత విద్యార్థులు పరీక్ష పేపర్లు దిద్దించిన వార్త స్థానికంగా కలకలరం రేపింది. విషయం తెలుసుకున్న విద్యార్థులు ఆగ్రహం పట్టలేక స్థానిక ఎమ్మెల్యే ఠాకూర్‌దాస్ నాగవంశీ వద్దకు వెళ్లి.. ఫ్యూన్ చేత పరీక్ష పేపర్లు దిద్దిస్తే.. తమ భవిష్యత్తు ఏంటి అని ప్రశ్నించారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుని.. తమకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.



## ఆఫ్రికన్లు ఆదర్శప్రాయులు

ఆఫ్రికా దేశాలంటే ప్రపంచంలోని చాలామంది ప్రజలకు అవి వెనుకబడిన దేశాలనే అపోహ ఉన్నది. వారికే కాదు, నాక్కూడా ఆయా దేశాల్లో పర్యటించే వరకు ఆఫ్రికా దేశాలు అభివృద్ధిలో వెనుకంజలో ఉన్నాయనే దురభిప్రాయం ఉండేది. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రపంచ పర్యావరణ సంస్థ శాస్త్రవేత్త బిక్షంలతో కలిసి నేను ఇటీవల, మార్చి 10 నుంచి 22వ తేదీ వరకు ఆఫ్రికాలోని ఉగాండా, కెన్యా, టాంజానియా దేశాల్లో 12 రోజుల పాటు పర్యటించాను. ఈ పర్యటనలో భాగంగా అక్కడ మేము పరిశీలించిన విషయాల సంక్షిప్త సమాచారమే ఈ వ్యాసం.


ఆఫ్రికా దేశాల్లో వెనుకబడిన ప్రాంతాలు, విపరీతమైన ఎండలు, ఆహార కొరత, దొంగతనాలు, దోపిడీలు, అపరిశుభ్రత కారణం గా విపరీతమైన రోగాలు వ్యాపిస్తాయనే అపోహ ఉండేది. అందుకే, మేము ఆ రోగాల బారిన పడకూడదనే భయంతో ఆఫ్రికా దేశాలకు వెళ్లేముం దు ఎల్లో కవర్ వ్యాక్సినేషన్ కూడా చేసుకొని వెళ్లాము. కానీ, అక్కడి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఆఫ్రికా దేశాల గురించి మేము విన్నవన్నీ అసత్యాలనిపించింది. నిజంగా అక్కడి ప్రజలు కష్టపడి పనిచేసే శ్రమజీవులు. ఆఫ్రికా దేశాల్లో సారవంతమైన భూములున్నాయి. అంతేకాదు, విశాలమైన పచ్చిక బయళ్లు, మంచి వాతావరణం కలగలిసి బ్రహ్మాండమైన పంటలు అక్కడి ప్రజలు పండిస్తున్నారు. గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలను సందర్శించాం. అక్కడి డెవలప్‌మెంట్ అథారిటీలనూ కలిసి వివరాలు తీసుకున్నాం.ఆఫ్రికా దేశాలు అభివృద్ధి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు. అక్కడి ప్రజలు గుండెల నిండా ప్రేమ కలిగి ఉన్నారు. చిన్న నేరాలు కూడా జరగని ప్రాంతాలున్నాయంటే అతిశయోక్తి కాదు. అక్కడి వాతావరణం ప్రశాంత జీవనానికి అనుకూలంగా ఉన్నది. కెన్యా, నైరోబీ, ఉగాండా లాంటి ప్రాం తాల్లోనైతే ఫ్యాన్లు, ఏసీల అవసరమే రాలేదు. ఏడాదిలో 4 నెలలు వర్షాలు. 2 నెలలు కాస్త ఎండలు. మళ్లీ 4 నెలలు వర్షాలు, ఆ తర్వాత 2 నెలలు మళ్లీ మామూలు ఎండలు. అంటే ఏడాదిలో 8 నెలలు వర్షాలుంటే, 4 నెలలు మాత్రమే కాస్త పొడి ఎండలుంటాయి. బావులు, బోర్లు, చెక్ డ్యాములు, ప్రాజెక్టులు, కాల్వలు మాకెక్క డా కనిపించలేదు. సహజ సిద్ధమైన వర్షాలతోనే వ్యవసాయం సాగుతున్నది. ఎగుడు దిగుడు మట్టిదిబ్బలు, పచ్చని పచ్చిక బయళు ,, అందమైన లాండ్ స్కేపింగ్, ఎక్కువ శాతంగా అటవీ ప్రాంతం, జీవ జంతుజాలాన్ని మేం చూశాం.ఆఫ్రికా దేశాల ప్రజలకు ప్రకృతి అంటే మక్కువ. అభివృద్ధి చేయకున్నా మంచిదే గానీ, వనరులను, ప్రకృతిని విధ్వంసం చేయవద్దని వాళ్లు కోరుకుంటారు. ఇదంతా చూసిన తర్వాత ఈ ఆఫ్రికా దేశాల పట్ల ఎందుకంత దురభిప్రాయం ఏర్పడిందోనని నాలో నేను చాలా బాధపడ్డాను. వారిపై జరిగిన దుష్ప్రచారాలను ఇన్నిరోజులు ఎందుకు నమ్మామా అని మధనపడ్డాను.విచిత్రమేమంటే అక్కడి ప్రభుత్వాలు ప్రజలకేవీ ఉచితంగా ఇవ్వవు. రక్షణ, కోర్టులు తదితర వ్యవస్థలు మాత్రమే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తాయి. కొంతమేరకు విద్య, వైద్యం తప్ప ప్రభుత్వం నుంచి ఇతరత్రా ఆశించేదేమీ ఉండ దు. ఆఫ్రికా దేశాల్లో మహిళలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కుటుంబ పెద్ద మహిళనే. ప్రతి మహిళ తన శక్తిమేరకు వివిధ కంపెనీలలో, డిపార్టుమెంట్లలో పనిచేస్తుంది. మహిళలు పనిచేయని రంగం అంటూ లేనే లేదు. ప్రతి రంగంలో మహిళలదే పైచేయి. పిల్లలకు చదువు సంధ్యలు నేర్పించి, వారిని పెంచి పెద్దచేసే బాధ్యత కూడా మహిళలే తీసుకుంటారు. అలాగని, అక్కడ పురుషులను చిన్నచూపు చూడరు.తరాలకు సరిపడా ఆస్తులు కూడబెట్టాలనే అత్యాశ ఆఫ్రికా దేశ ప్రజలకులేదు. ఎవరి కష్టం వాళ్లది. ఎవరి కష్టఫలాన్ని వారే అనుభవిస్తారు. ఈ గొప్ప సారాంశం అక్కడి ప్రజల జీవనశైలిలో మాకు కనిపించింది. ఇతరుల సొమ్మును ఆఫ్రికా దేశస్థులు ఆశించడం లేదు. అంతెందుకు మా 12 రోజుల పర్యటనలో చేయి చాపి అడుక్కునే వారు ఒక్కరూ కనిపించలేదు. ప్రజలకు ఏదీ ఉచితంగా అందించకపోయినా అక్కడి ప్రజల్లో ప్రభుత్వాలపై వ్యతిరేకత లేదు.అసలు రాజకీయాలను వారు పట్టించుకోరు. అక్కడి ప్రజలకు ప్రకృతి అంటే మక్కువ. అభివృద్ధి చేయకున్నా మంచిదే గానీ, వనరులను, ప్రకృతిని విధ్వంసం చేయవద్దని ప్రజలు కోరుకుంటారు. ఇదంతా చూసిన తర్వాత ఈ ఆఫ్రికా దేశాల పట్ల ఎందుకంత దురభిప్రాయం ఏర్పడిందోనని నాలో నేను చాలా బాధపడ్డాను. వారిపై జరిగిన దుష్ప్రచారాలను ఇన్నిరోజులు ఎందుకు నమ్మామా అని మధనపడ్డాను. అక్కడి భూములు గ్రామ కమ్యూనిటీ ఆధీనంలోనే ఉంటాయి. ప్రజలకు భూములు కావాలంటే కమ్యూనిటీలే ఇస్తాయి. భూములిస్తే తీసుకోవడం, వ్యవసాయం చేసుకోవడమే తప్ప, ఇది నా భూమి, ఇదిగో నా భూమి పట్టా, నా భూమి, నా ఇష్టం అనే వాతావరణం లేదు. ఒక్కో కుటుంబం కట్టుకునే ఇల్లు వెయ్యి గజాలపైనే ఉంటుంది. ప్రతి ఇంట్లో ఆలుగడ్డ, టమాటాలతో తయారుచేసుకొని తినే ఉగ్గానీ ఆహారం గానీ, ఆహారంగా తినే కవాసా చెట్ల గడ్డలు గానీ, ఇతర కూరగాయలు గానీ, పండ్లు గానీ ఉంటాయి. దైనందిన జీవితంలో వారికేం కావాలో వాటన్నింటినీ వారే పండించుకుంటారు, ఇతరులపై ఆధారపడటం లేదు. సారవంతమైన ఎర్ర నేలలు, నల్ల నేలలు. ట్రాక్టర్లుండవు, ఎడ్లుండవు. మరేం చేస్తారో తెలుసా? విత్తులు నాటుతారు, ఆ విత్తులే పంటై పండుతుంది. వారు పండించిన ఆహారాన్నే తింటారు తప్ప, బయటి ఫుడ్‌ను ఇష్టపడరు. ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అసలు వాడరు. ఇంటిఖర్చుల కోసం ఆవులను పెంచి, వాటి పాలను అమ్ముకుంటారు. 70 ఏండ్లు వచ్చిన వృద్ధులు కూడా పనిచేస్తూనే ఉన్నారు.అక్కడి ప్రజలు వారంలో 5 రోజులు పనిచేస్తే, మిగతా 2 రోజులు స్వేచ్ఛగా తమ కష్టఫలాన్ని అనుభవిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆఫ్రికా దేశాల రోడ్లపై సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా ఉండదు. పోలీసులు కూడా పెద్దగా కనిపించరు. అయినప్పటికీ ప్రజలు మాత్రం రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తారు. కారు వెనుక కారు వెళ్తుందే తప్ప దాటిపోవడాలు మాకు ఎక్కడా కనిపించలేదు. ప్రజలు క్రమశిక్షణతో, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నారు. ఎంత గొప్ప సమాజం అది. కష్టపడి జీవించడంలో వారికి వారే సాటి. 'మీ ప్రభుత్వం మీకు ఏమీ ఉచితంగా ఇవ్వదా?' అని మేం అడిగితే 'ప్రభుత్వం మాకు ఎందుకు ఇవ్వాలి?' అని వారే మమ్మల్ని ఎదురు ప్రశ్నించారు. 'ప్రభుత్వానికి మేం పెద్దగా కట్టేదేమీ ఉండదు, ప్రభుత్వం కూడా మాకేమీ ఇవ్వదు' అనే గొప్ప సమాధానం ఇచ్చారు. 'మూడు, నాలుగు దశాబ్దాలుగా ఒకరే అధ్యక్షులుగా ఉన్నారెందుకు' అని ప్రశ్నిస్తే%ా% 'ఎవరుంటే మాకెందుకు? వారెవరూ మిమ్మల్ని డిస్టర్బ్ చేయరు, ఇబ్బంది పెట్టరు, మాపై అనవసరమైన పన్నులు వేయరు. మా కష్టం మేం పడుతం, మా సంపాదన మేం తింటాం, మా జీవితాలు సంతృప్తికరంగానే ఉన్నాయి' అని సంతోషంగా చెప్పారు.మనం ఆఫ్రికా దేశాల ప్రజల నుంచి నేర్చుకోవాల్సినది ఏమన్న ఉన్నదా అంటే చాలానే ఉన్నదని చెప్పుకోవాలి. వారు తమ ఇండ్లలో పాటించే పరిశుభ్రతను మనం కూడా పాటించాలి. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన అసలే ఉండదు. ఇది కూడా మనం నేర్చుకోవాల్సిందే. ఆఫ్రికా

## అఖండ భారతదేశంలో సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి మహిళలకు చదువుతోపాటు అక్కున చేర్చుకున్న నాయకుడు మహాత్మ జ్యోతిబాపూలే



**(11 ఏప్రిల్‌న 198వ జయంతి సందర్భంగా వ్యాసం)**

భారతదేశంలో సమాన హక్కులు, సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, మహిళలకు, పేదలకు దళితులకు చదువుతో పాటు హక్కులు ఆత్మగౌరవం కల్పించడం కోసం కృషిచేసిన ఆది గురువు మహాత్మ జ్యోతిబాపూలే . ఆయన తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి ఉపాధ్యాయురాలుగా చేసి దళిత మహిళలకు చదువులు నేర్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. సత్యశోధకు సంస్థను ఏర్పాటు చేసి కులమతాలకతీతంగా ప్రజలందరికీ సేవలందిం చిన ఘనత జ్యోతిబాపూలే దంపతులకు దక్కుతుంది . దళితులు పేదల మహిళల పట్ల అనుసరించిన విధానం అంబేద్కర్ తర్వాత కాలంలో అనుసరించాడు. పూర్తి పేరు జ్యోతిరావు గోవిందరావు పూలే జననం 11 ఏప్రిల్ 1827, బాంబే ప్రెసిడెన్సీ ఇప్పుడు మహారాష్ట్ర లో జన్మించారు. పూణేలో సమీపంలోని సతారా జిల్లాలో ఉంది. అతని పేరు తరచుగా లాటిన్ లిపిలో వివిధ రూపాల్లో అనువదించబడుతుంది జ్యోతిభా పూలే, జోతిబా పూలే, జ్యోతిరావు పూలే, జోతిరావు పూలే, గోవిందరావును కొన్నిసార్లు గోవింద్ అని కూడా పిలుస్తారు. అతని కుటుంబం పండ్లు మరియు కూరగాయల రైతులుగా పనిచేశారు. వారు శూద్ర సామాజిక తరగతిలోని మాలి కులానికి చెందినవారు , ఇది భారతదేశ సాంప్రదాయ సామాజిక తరగతులలో అత్యల్పమైనది.పూలే చిన్నతనంలో ప్రతిభావంతుడైన విద్యార్థి, కానీ మాలి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడం అసాధారణం . మాలి



కుటుంబాలకు చెందిన అనేక మంది పిల్లల మాదిరిగానే, అతను చిన్న వయసులోనే చదువు ఆపివేసి, కుటుంబం యొక్క పొలంలో పనిచేయడం ప్రారంభించాడు. పూలే పొరుగువారిలో ఒకరు తన తండ్రిని తన కొడుకును పాఠశాలకు పంపమని ఒప్పించడంలో సహాయ పడ్డారు. 1840లలో పూలే పూణేలో స్కాటిష్ క్రైస్తవ మిషనరీలు నిర్వహిస్తున్న మాధ్యమిక పాఠశాలలో చదివాడు. పూలే అక్కడ నేర్చుకున్న చారిత్రక ఉద్యమాలు మరియు ఆలోచనాపరుల ద్వారా ప్రేరణ పొందాడు, వారిలో థామస్ పైన్ మరియు అతని మానవ హక్కులు 1791 ఉన్నారు. అమెరికాలో స్వాతంత్ర్యం కోసం మరియు బానిసత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలతో పాటు బుద్ధుడు మరియు ఆధ్యాత్మికవేత్త మరియు కవి కబీర్ రచనలు మరియు బోధనల ద్వారా కూడా అతను ప్రేరణ పొందాడు .

విద్య ద్వారా సమానత్వం

1848లో, ఉన్నత కుల బ్రాహ్మణ కుటుంబానికి చెందిన స్నేహితుడి వివాహానికి పూలేను ఆహ్వానించారు . వరుడి బంధువులు పూలేను అతని తక్కువ కుల నేపథ్యం గురించి ఎగతాళి చేశారని, అతను వేడుక నుండి బయటకు వెళ్ళవలసి వచ్చిందని చెబుతారు. ఈ సంఘటన అతని కళ్ళు తెరవడానికి సహాయపడిందని చెబుతారు, కుల వ్యవస్థ యొక్క అన్యాయాలకు ఇది సహాయపడిందని చెబుతారు, ఇది విదేశీ శక్తులు భారతదేశానికి ప్రవేశపెట్టిన పరాయి వ్యవస్థ అని ఆయన వాదించారు. 1848లో పూణేలో తక్కువ కుల బాలికల కోసం ఆయన ఒక మార్గదర్శక పాఠశాలను ప్రారంభించారు, ఆ సమయంలో భారతదేశంలో ఏ బాలికలు విద్యను పొందడం చాలా అరుదు. ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేను ఇంట్లోనే చదివించారు మరియు ఆమె బాలికల పాఠశాలకు ఉపాధ్యాయురాలిగా మారింది. తరువాతి కొన్ని సంవత్సరాలలో, పూలే బాలికల కోసం మరిన్ని పాఠశాలలను మరియు తక్కువ కులాల ప్రజలకు , ముఖ్యంగా మహర్లు మరియు మాంగ్‌లకు ఒక పాఠశాలను ప్రారంభించారు. పూలే పని సనాతన బ్రాహ్మణుల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొంది, వారు సామాజిక స్థితిని భంగపరిచారని నిందించారు. అయినప్పటికీ, పూలే మరియు అతని భార్య సామాజిక ఆర్థిక మరియు లింగ సమానత్వం వైపు తమ పనిని కొనసాగించారు .పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించారు మరియు వితంతువులు తిరిగి వివాహం చేసుకునే హక్కును ఆయన సమర్థించారు, దీనిని ముఖ్యంగా ఉన్నత కులాల హిందువులు తిరస్కరించారు. గర్భవతి అయిన వితంతువులకు, ముఖ్యంగా బ్రాహ్మణులకు ఆయన ఒక గృహాన్ని మరియు వారి పిల్లల కోసం ఒక అనాథాశ్రమాన్ని తెరిచారు. పూలే మరియు అతని భార్య తరువాత ఈ పిల్లలలో ఒకరిని దత్తత తీసుకున్నారు. 1873లో పూలే సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, శూద్రులను ఇతర నిమ్న కులాల ప్రజలను ఏకం చేయడానికి ఉద్ధరించడానికి కుల వ్యవస్థ వల్ల కలిగే సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టడానికి సత్యశోధక్ సమాజ్ "సత్యశోధక్ సమాజ్" అనే సంస్కరణ సంఘాన్ని స్థాపించాడు . ఆ సమాజం విద్య యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పింది మరియు బ్రాహ్మణ పూజారులు లేకుండా వివాహాలు నిర్వహించుకోవాలని ప్రజలను ప్రోత్సహించింది. సామాజిక తరగతితో సంబంధం లేకుండా ఎవరైనా సత్యశోధక్ సమాజంలో చేరడానికి స్వాగతం పలుకుతారని పూలే స్పష్టం చేశారు. బ్రాహ్మణ ఆధిపత్య కుల వ్యవస్థలో అణచివేతను పంచుకున్న అనుభవాన్ని కలిగి ఉన్న వ్యక్తులను ఏకం చేయడం పూలే ప్రాథమిక ఉద్దేశాలలో ఒకటి. సత్యశోధక్ సమాజ్‌లో ప్రధానంగా బ్రాహ్మణేతర కులాల ప్రజలు ఉన్నారు, కానీ సభ్యులలో బ్రాహ్మణులతో పాటు వివిధ మత సంప్రదాయాల ప్రజలు కూడా ఉన్నారు. పూలే తన వ్యక్తిగత నీటి బావిని కూడా ప్రజలందరూ ఉపయోగించుకోవడానికి తెరిచాడు, ఇది అతని స్వాగత వైఖరిని సూచిస్తుంది అతను అన్ని సామాజిక తరగతుల ప్రజలను తన ఇంటికి ఆహ్వానించాడు.1888లో పూలేకు మహాత్మా అనే బిరుదు ఇవ్వబడింది, అంటే సంస్కృతంలో "గొప్ప ఆత్మ" అని అర్థం. అదే సంవత్సరం ఆయనకు స్ట్రోక్ రావడంతో పక్షవాతం వచ్చింది. ఆయన 1890లో పూణేలో మరణించారు. పూలే రచనలు భారతదేశం లో కుల సంస్కరణ కోసం తరువాతి ఉద్యమాలకు ప్రేరణనిచ్చాయి, వాటిలో దళిత నాయకుడు భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ కూడా ఉన్నారు భారతదేశంలో కుల వ్యవస్థ వివక్షత ప్రభావాలను తొలగించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలు నేటి ఆయన వారసత్వాన్ని సూచిస్తాయి.

నేడు భారతదేశంలో సామాజిక ఉద్యమాలన్నింటికీ తొలి గురువుగా మహాత్మ జ్యోతిబాపూలను చెప్పుకోవచ్చు.

**సీనియర్ జర్నలిస్ట్**
**అస శ్రీరాములు**
**9440037196**

## శాంతి చర్చలకు సిద్ధమై పరిణతి చూపించారు



చనిపోయేది ఎవరైతే నేమి, ముందుకే పోవాలని ఇరు పక్షాలూ అనుకొనే యుద్ధాలు కొన్ని ఉంటాయి. వాటిలో ఎవరి ప్రయోజనాలు వాళ్లకు ఉంటాయి. కానీ దురాక్రమణకు, స్వీయ సంరక్షణకు మధ్య సాగే యుద్ధాలు వీటికి భిన్నమైనవి. మధ్య భారతదేశంలో జరుగుతున్న యుద్ధం ఇలాంటిదే. ఈ యుద్ధంలో భారత ప్రభుత్వానికి సాధారణ ప్రజలే లక్ష్యం. బ్కెటికి మాత్రం మావోయిస్టులతో తలపడుతున్నానని అంటోంది. కానీ మరణిస్తున్నవాళ్లలో మూడొంతుల మంది సాధారణ ప్రజలని మావోయిస్టులే చెబుతున్నారు.ఈ హత్యాకాండ ఆగాలనే ప్రజాస్వామిక ఆందోళనలకు కొనసాగింపుగా హైదరాబాదులో శాంతి చర్చల కమిటీ ఏర్పడింది. "భారత ప్రభుత్వమూ, మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సిద్ధం కావాలి" అని ఈ కమిటీ ప్రతిపాదించింది. ఈ యుద్ధంలో సాధారణ ప్రజల ప్రాణాలు పోవడానికి వీల్లేదనే మానవీయ ఆకాంక్షతో మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధపడింది. ఈ మేరకు గత నెల 28న ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది మానవ ప్రాణం పట్ల మావోయిస్టుల వైఖరిని తెలియజేస్తోంది. ఒకటిన్నర పేజీల ఈ ప్రకటనలో తమ పార్టీ నాయకుల, కార్యకర్తల మరణాల కంటే ఆదివాసుల ప్రాణాలకే వాళ్లు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.

నిజానికి మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధం కావడం ఇది మొదలు కాదు. 2002లో, 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాంతి చర్చలు ఒక దశ దాకా జరిగి విఫలమయ్యాయి. ఆ తర్వాత కూడా పశ్చిమ బెంగాల్‌లో మమత అధికారంలోకి వచ్చాక శాంతి చర్చల ప్రస్తావన వచ్చినప్పుడు మావోయిస్టు పార్టీ సానుకూలంగా స్పందించింది. 2023 డిసెంబర్‌లో ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వమే శాంతి చర్చల ప్రతిపాదన పదేపదే తీసుకొచ్చింది. దానికి రెండుసార్లు మావోయిస్టుపార్టీ దండకారణ్య కమిటీ సంసిద్ధత తెలియజేసింది. ప్రభుత్వమే శాంతి చర్చలకు సిద్ధమైంది కాబట్టి, సానుకూల వాతావరణం ఏర్పాటు చేయాలని, దీని కోసం కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలను బ్యారెక్‌లకే పరిమితం చేయాలని, కొత్త సైనిక క్యాంపులు ఏర్పాటు చేయరాదని సూచించింది. అయినా ప్రభుత్వం అడుగు ముందుకు వేయలేదు. ఒక పక్క శాంతి చర్చలు అంటూనే ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది.ఇప్పుడు మళ్లీ హైదరాబాదులో ఏర్పడ్డ శాంతి చర్చల కమిటీ పౌర సమాజం వైపు నుంచి శాంతి చర్చల ప్రతిపాదన చేసింది. ఈసారి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీయే స్పందించింది. సాయుధ పోరాటం వల్లేనేగాక అనేక ఇతర ప్రక్రియల వల్ల ప్రజా ప్రయోజనాలు నెరవేరుతాయనే ప్రజాస్వామిక దృక్పథం ఉండటమే దీనికి కారణం. తీవ్రమైన యుద్ధం మధ్యలో చిక్కుకొని కూడా ప్రజల ప్రయోజనాల కోసం శాంతి చర్చలకు సిద్ధమని చెప్పడం మావోయిస్టుల రాజకీయ పరిణతిని సూచిస్తోంది. లక్షలాది బలగాలు, వందలాది సైనిక క్యాంపుల మధ్య ఆదివాసుల జీవితానికి భద్రత లేకుండా పోయింది కాబట్టి, గతంలో ఛత్తీస్‌గడ్ ప్రభుత్వం ముందు దండకారణ్య కమిటీ పెట్టిన ప్రతిపాదనలనే ఇప్పుడు ఆ పార్టీ కేంద్ర కమిటీ పెట్టింది. ఈ విడత శాంతి చర్చల ప్రస్తావనకు ఇంత నేపథ్యం ఉన్నది.అయితే ఈ మారణకాండ ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే జరగడం లేదు. అక్కడ తీవ్రంగా ఉన్నప్పటికీ మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిషా, ఝార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా కగార్ యుద్ధం నడుస్తున్నది. అందువల్ల ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సహా, కేంద్రం ముందు శాంతి చర్చలకు తమ సమ్మతిని మావోయిస్టులు తెలియజేశారు. "మధ్య, తూర్పు భారతదేశంలోని పీడిత ప్రజల, పీడిత సాంఘిక సముదాయాల, పీడిత జాతులపై జరుగుతున్న కగార్ యుద్ధాన్ని నిలిపివేయాలి" అని మావోయిస్టులు డిమాండ్ చేశారు.కాబట్టి ఇది మావోయిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య తలెత్తిన సమస్య కాదు. మధ్య, తూర్పు భారతదేశంలోని ఆదివాసీ, పీడిత ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నడుస్తున్న సంఘర్షణ. ఆ ప్రాంతాల్లోని సహజ సంపదలకు అక్కడున్న ఆదివాసీ ప్రజలు సంరక్షకులు. వాళ్ల అస్తిత్వానికి, స్వయం పాలనలోని రాజకీయ, సాంస్కృతిక జీవన విధానానికి భారత రాజ్యాంగం గుర్తింపును ఇచ్చింది. చట్టబద్ధమైన రక్షణ కల్పించింది. ప్రభుత్వం దీన్ని ఉల్లంఘించి అభివృద్ధి అనే పేరుతో ఆదివాసీ ప్రాంతాల కార్పొరేటీకరణకు పాల్పడుతోంది. ప్రభుత్వ అభివృద్ధి నమూనా వల్ల తలెత్తిన ఈ యుద్ధం ఆదివాసులను బలి తీసుకుంటోంది. దీన్ని ఆపడానికి శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనలను మావోయిస్టులు గౌరవించారు. "ప్రజల ప్రయోజనాల కోసం మేము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమే" అని స్పష్టంగా ప్రకటించారు.ఈ యుద్ధంలో భారత ప్రభుత్వం తన అజమాయిషీలో ఉండే సైనిక బలగాలేగాక ఆదివాసీ యువతను సాయుధ బలగాల్లో భర్తీ చేసుకొని, వారి చేతనే ఆదివాసులను హత్య చేయిస్తున్నదని కూడా మావోయిస్టులు తమ ప్రకటనలో అన్నారు. అట్లాగే గత ఏడాది నుంచి వందలమంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రభుత్వం చెబుతోంది. అణచివేతలాగే బలవంతపు లొంగుబాటు కూడా ప్రభుత్వ వ్యూహంలో భాగం. వీళ్లంతా ఆదివాసులు. దండకారణ్య ప్రజలపై జరుగుతున్న యుద్ధంలో ఈ 'లొంగిపోయిన నక్సల్కెట్లను' భాగం చేసే ప్రమాదం ఉన్నది. అంటే ఒక రకమైన అంతర్యుద్ధ వాతావరణం అక్కడ నెలకొని ఉన్నది. ఏ రకంగా చూసినా ఇది ప్రజల ఉనికిని పూర్తిగా దెబ్బతీస్తుంది.ఈ పరిస్థితుల్లో మావోయిస్టులు కేవలం ఆదివాసీల గురించేగాక గైరాదివాసీల ప్రయోజనాల గురించి కూడా ఆలోచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తే ఈ అన్ని సమూహాల మౌలిక సమస్యలను ముందుకు తీసుకొస్తారు. పాలకుల అభివృద్ధి నమూనా వల్ల తలెత్తిన ఈ హత్యాకాండ ఆగాలని కోరుకుంటున్నారు కాబట్టి మావోయిస్టులు దీన్ని కేవలం రాజకీయార్థిక విషయంగానే చూడ్డం లేదు. రాజ్యాంగబద్ధ పాలనలోని సామాజిక, సాంస్కృతిక విషయాలను సహితం ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం "మత మైనారిటీలపై వివక్షతను రాజ్యాంగబద్ధం చేస్తోంది" అని చెబుతూ, ఆదివాసీ-గైరాదివాసీ సంస్కృతీ సంప్రదాయాల రక్షణ, మాతృభాషల, పర్యావరణ రక్షణ వైపు నుంచి కూడా మాట్లాడారు.మావోయిస్టుల ప్రకటన రాగానే చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం చర్చలకు సిద్ధమే అంటూ, ఆయుధాలు వదిలిపెట్టాలని అన్నది.

## పేష్ ఇమాం గతం, వర్తమానం

భక్తి



మస్జిద్లో నమాజ్ చదివించే వారిని పేష్ ఇమాం అంటారు..ఇమాం అంటే నాయకుడు అని అర్థం.ఆ మస్జిద్కు వచ్చే సమాజం ఈ ఇమాంను ఎన్నుకుంటుంది.ఈ ఇమాంలు కేవలం నమాజ్ చదివించడం మాత్రమే కాదు.తమ వెనుక నిలబడ్డ సమాజానికి అన్ని విషయాల్లోనూ సరియైన దిక్కు చూపించవల్సిన వారు.. వీరికి ఆధ్యాత్మిక విషయాలతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, జాతీయ, అంతర్జాతీయ విషయాలపై ఇస్లాం వెలుగులో విశ్లేషించే విస్తృత జ్ఞానం ఉండాలి.ఈ జ్ఞానాన్ని మొత్తం సమాజానికి పంచాలి.సామాజిక స్పృహను, సామరస్యాన్ని,శాంతిని పెంపొందించాలి. దురదృష్టవశాత్తు చాలా మంది ఇమాంలలో ఆధ్యాత్మిక జ్ఞానం తప్ప ఇతర రంగాల జ్ఞానం ఉండటం లేదు .పరలోక విషయాలు తప్ప ప్రాపంచిక విషయాల పట్ల నిర్లిప్తత ఉంటుంది.దునియాకే బాతా మత్ కరో సబ్ అల్లాహ్ దేఖ్ లెతె(ప్రాపంచిక విషయాలు మాట్లాడకండి.అంతా దైవమే చూసుకుంటాడు)అని చెప్పి చెప్పి ముస్లిం సమాజంలో సామాజిక చైతన్యాన్ని నిర్వీర్యం చేశారు.ఇది ఇస్లాం బోధించే సామాజిక చైతన్య స్ఫూర్తికే విరుద్ధం.(అందరు పేష్ ఇమాంలు ఇలా లేరు) ఎక్కువ మంది ఇలా ఉన్నారు.ఇది సంస్కరించుకోవాల్సిన ప్రధానాంశం.పేష్ ఇమాంలు, ముల్లాలు, మౌల్వీలు మస్జీదు నాలుగు గోడలకే పరిమితం అవుతున్నారు.వీరు ప్రజల మధ్యకు రావాలి.ఇంటింటికీ తిరిగి నమాజ్ కు పిలవటం మంచి విషయమే కాని సామాజిక విషయాల పట్ల కూడా చైతన్యం కలిగించాలి.నిజానికి పేష్ ఇమాం అంటే పూజారి కాదు..ఇస్లాంలో పూజారి వ్యవస్థకు తావే లేదు.. ఇస్లాంలో దైవానికి మనిషికి మధ్య మధ్యవర్తులెవరూ ఉండరు.నమాజ్ సమయానికి ఇమాం రాలేకపోతే వేళకు వచ్చిన వారిలో ఎవరైనా నమాజ్ చదివించ వచ్చు.ఎవరైనాఖుత్బా(ప్రసంగం )చెప్పవచ్చు.నమాజ్ వేళకు ముందుగా రాలేకపోతే ఇమాం ఐనా సరే వెనుక వరుసలో నిలబడి అందరితో పాటు నమాజ్ చదవాల్సిందే.ప్రముఖ కవయిత్రి సరోజిని నాయుడు ఓ సందర్భంలో "మస్జీదులో రాజు,పేద,రైతు,కార్మికుడు,నల్లవాడు,తెల్లవాడు అనే తేడా లేకుండా అందరూ పక్కపక్కనే నిలబడి అల్లాహొ అక్బర్(అల్లాహ్ అందరికంటే గొప్పవాడు )అంటారు.రోజుకు ఐదు పూటలా సామాజిక సమానత్వంతో కూడిన ప్రజాస్వామ్యం మస్జీదుల్లో మూర్తీభవించటం నేను చూశాను" అని అన్నారు.ఎంతో చైతన్యవంతమైన పేష్ ఇమాం అనే ఈ పాత్ర ఇప్పుడు నమాజ్ చదివించడం వరకే పరిమితం అయ్యింది..మస్జీదుకు వచ్చే వారు ఇచ్చే చందాలతో లభించే అరకొర జీతంతో కనీసవసరాలు కూడా తీరక అల్లాహ్ పై భారం వేసి బతుకు బండిని లాగుతుంది.ఇప్పుడైతే ప్రభుత్వాలు ఇచ్చే అతి తక్కువ జీతాలతో గడుపుతూ పాలకులు చేసే తప్పుల్ని ఎత్తి చూపే సాహసం చేయలేక బిక్కుబిక్కుమంటుంది.. ఒకప్పుడు ముస్లిం సమాజ సమస్యలకు పరిష్కారాలను చూపి దిశానిర్దేశం చేసే విధంగా పేష్ ఇమాంలు ఉండేవారు..ఇప్పుడైతే మస్జిద్ కమిటీల్లో ఉండే రాజకీయుల ముందు అణిగి మణిగి ఉండాల్సిందే.ఇలాంటి దుస్థితి నుండి పేష్ ఇమాంలు బయటపడాలని కోరుకుందాం.పేష్ ఇమాం అంటే అల్లాహ్ ముందు తప్ప మరెవ్వరికీ తలవంచని ధీరుడవ్వాలి.. న్యాయాన్ని న్యాయంగా, అన్యాయాన్ని అన్యాయంగా చెప్పగలిగే తెగువుండాలి.ఒకప్పటి ఇమాంలు అలా ఉండేవారు.. బ్రిటిష్ వాడు దేశాన్ని దురాక్రమించినపుడు ఈ ఇమాంలు,మౌల్వీలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు.తమ గళమెత్తారు.కనుకే బ్రిటిష్ ప్రభుత్వం ఒక్క ఢిల్లీలోనే మూడు వేల మంది ఇమాంలను,మౌల్వీలను చెట్లకు వేలాడదీసి ఉరితీసింది.. ఇమాంలు, మౌల్వీలు స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మహత్తరమైన పాత్రను నిర్వహించిన వారు.ఇప్పుడు అటువంటి పోరాటాలేమీ చేయనక్కర్లేదు,కానీ సామాజిక సంస్కరణలకు, చైతన్యానికి నడుం కట్టాలి.వివిధ కారణాల వల్ల సమాజంలో పెరుగుతున్న మత ద్వేషాలను నిర్మూలించే క్రమంలో శాంతి,సామరస్యాల సందేశం ఇచ్చే దూతలవ్వాలి.క్రమేణా పేష్ ఇమాంల,మౌల్వీల విశ్వాస ప్రాభవం నమాజ్,రోజా వంటి ఆధ్యాత్మిక ఆచరణలకే పరిమితం అయ్యింది.ఇది విచారకరమైన అంశం.పేష్ ఇమాం అనేది వృత్తి కాదు.నాయకత్వ సారధ్యం.దీనిని విస్మరించి క్రమేణా వృత్తిలా మార్చారు.పేష్ ఇమాం సమాజంలోని శ్రమ, ఉత్పత్తి రంగాలకు సంబంధించి ఏదో ఒక పనిచేసుకుంటూ,తన కుటుంబాన్ని పోషించుకుంటూ మస్జీదులో ఇమాం బాధ్యతలు నిర్వహించాలి.సహబాల కాలంలో ఇలాగే జరిగేది.ఈ ఆధునిక కాలంలో ఆర్థిక స్థితిగతులు సరిగా లేనందున ఆయా మస్జీదులకు వచ్చే నమాజీలే తలా కొంత సేకరించి జీతంగా ఇస్తున్నారు.ఇది తప్పేమీ కాదు.కానీ దీని వల్ల పేష్ ఇమాంలలో ఆత్మన్యూనత తలెత్తుతుంది.ఇలా కాకుండా ముస్లిం సమాజం మస్జీదు నిర్వహణ నిమిత్తం షాపులు లేదా ఇళ్ళు కట్టించి ఆ అద్దెలతో జీతమివ్వడం మెరుగైన పద్ధతి.పేష్ ఇమాంలలో ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఎవ్వరినీ దేబిరించరు.అవినీతికి పాల్పడరు.దైవభక్తి, దైవభీతి ఉంటాయి.ఇది చాలా గొప్ప విషయం.ఇటువంటి ధర్మవర్తన కలిగిన వారిని నాయకులుగా చూడాలి.నాయకులుగా చేసుకో వాలి. ముమ్ముందు పేష్ ఇమాంలు మరింత చైతన్యవంతమై, ప్రాపంచిక విద్యలోనూ రాటుదేలి ముస్లిం సమాజ చైతన్య సారధులుగా నిలుస్తారని ఆశిద్దాం.

**-కవి కరీముల్లా సామాజిక వ్యాసం**

## బీఎస్ఎన్ఎల్ అదిరిపోయే ఆఫర్.. మీరూ ఓ

**న్యూఢిల్లీ-నవభూమి:** కస్టమర్లను ఆకర్షించేందుకు మరో సరికొత్త ప్లాన్‌తో ప్రభుత్వ టెలికాం రంగం సంస్థ బీఎస్ఎన్ఎల్ ముందుకు వచ్చింది. ప్రైవేటు సంస్థల నుంచి పోటీని ఎదుర్కొనేందుకు అనేక ఆఫర్లతో దూసుకెళ్తోంది. కొత్త కస్టమర్లను ఆకర్షించేందుకు డాటా, రీచార్జ్ ఆఫర్లను అంతకంతకు మెరుగుపరుస్తూ వస్తోంది. తక్కువ ధరకే అద్భుతమైన వాలిడిటీ, డేటా ప్లాన్స్, అపరిమిత కాల్స్‌అందిస్తూ కస్టమర్లను బీఎస్ఎన్ఎల్ ఆకట్టుకుంటోంది. ఈ మధ్య కాలంలో బీఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టిన ప్లాన్లు ప్రైవేటు కంపెనీల పనితీరును ప్రభావితం చేశాయి. బీఎస్ఎన్ఎల్ తీసుకొచ్చిన ఆఫర్లు బడ్జెట్, అనుకూలమైన డేటా ప్లాన్ కోరుకునే కస్టమర్లకు ఉపశమనమనే చెప్పుకోవచ్చు. సరసమైన రీఛార్జ్ ప్లాన్‌లతో టెలికాం రంగంలోనే బీఎస్ఎన్ఎల్ మంచి గుర్తింపు పొందింది. లాంగ్ టర్మ్ వాలిడిటీ ఉన్న అనేక రకాల ప్లాన్‌లను అందిస్తూ.. టెలికాం రంగంలో బీఎస్ఎన్ఎల్ ప్రత్యేకతను చాటుకుంటోంది. బీఎస్ఎన్ఎల్ 45, 70, 150, 160, 180, 336, 365, 425 రోజుల వ్యాలిడిటీ ప్లాన్లతో మిలియన్ల మంది మొబైల్ వినియోగదారులకు సేవలను అందిస్తోంది. ఇప్పుడు తాజాగా తక్కువ ధరకే హై స్పీడ్ డేటా ప్లాన్‌ను కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది బీఎస్ఎన్ఎల్.

# వయాగ్రా కొన్ని అపోహలు - కొన్ని నిజాలు?




సెక్స్ సంబంధిత విషయాలు మాట్లాడటానికి మగవాళ్లు కూడా ఇబ్బంది పడతారు' అని ఒక ప్రసిద్ధ కవి(?) నిన్న ఓ పోస్ట్ రాశాడు(దాని గురించి నా గత పోస్టులో రాశాను). అది అబద్ధం అని నిరూపించడానికి ఈ పోస్ట్ రాస్తున్నాను. సెక్స్‌కు అనుసంధానమైన బూతుల్ని విచ్చలవిడిగా వాడే మనం, సెక్స్ గురించి మాట్లాడటానికి సిగ్గు పడటం దరిద్రం. ఎక్కువ మాట్లాడకపోతే ఎక్కువ అపోహలు పుడుతూ ఉంటాయి. వాటికి బ్రేక్ వేయడానికి నేనొక ప్రయత్నం చేస్తున్నాను. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని మరికొందరు ఇలాంటి వాటి గురించి తెలుసుకొని రాస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

**వయాగ్రా అంటే ఏమిటి?**

అది బూతు కాదు. అనాసిన్, క్రోసిన్‌లాగే అది ఒక ఔషధం. అంగస్తంభన సమస్యతో ఇబ్బంది పడేవారికి వైద్యులు దీన్ని సూచిస్తారు. ప్రపంచంలో అనేకమంది కాపురాలు బాగు చేసిన ఘనత ఈ నీలిరంగు మందు బిళ్లకు దక్కుతుందని డాక్టర్ల మాట. దీన్ని వైద్యుల సూచనతోనే తీసుకోవాలి తప్ప సొంతంగా కొనుక్కుని వేసుకోకూడదు.

**వయాగ్రా వేసుకుంటే సెక్స్ కోరికలు పెరుగుతాయా?**

వయాగ్రాకు, సెక్స్ కోరికలకు సంబంధం లేదు. అదంతా సినిమాల్లో చూపించే పైత్యం. అంగం( సరిగా స్తంభించక, లేక తగినంతసేపు స్తంభించనివారి ఇబ్బంది తీర్చేందుకు మాత్రమే ఇది పనిచేస్తుంది. అంతే తప్ప సినిమాల్లో చూపించినట్టు వయాగ్రా వేసుకోగానే నరాలు జివ్వున లాగి కోరిక పుట్టడం, డ్యూయెట్ పాడటం, మంచాలు విరగ్గొట్టడం జరగదు.

**అంగస్తంభన సమస్యకు వయాగ్రా మాత్రమే మందా?**

నిజానికి ఈ సమస్యకు ఇతర మందులు కూడా ఉన్నాయి. అసలు మందులే లేకుండా, మన జీవన విధానంలో మార్పుల ద్వారా కూడా ఈ సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉందని వైద్యులు వెల్లడిస్తారు. కానీ వయాగ్రా అనే పేరు పాపులర్ కావడం వల్ల ఇదొక్కటే మందు అనే భ్రమలో ఉంటారు.

**మొగతనం లేకపోతేనే వయాగ్రా వేసుకోవాలా?**

మొగతనం ఉండటం, లేకపోవడం అనేది పిచ్చిమాట. అప్పుడెప్పుడో చదువు లేని వాళ్లు ఏర్పరిచిన వింత మాట. అది ఇంకా వాడుతూ ఉండటం మనం అజ్ఞానాన్ని సూచిస్తుంది. సెక్స్ కోసం పురుషులకు కావాల్సింది ఆసక్తి, ఇష్టం, అంగస్తంభన. కొన్ని ఆరోగ్య, మానసిక కారణాల వల్ల అంగస్తంభన జరగనప్పుడు మాత్రమే వయాగ్రా వేసుకోవాలి. అది కూడా డాక్టర్లు సూచించిన తర్వాతే! అదేమీ తప్పు కాదు, శారీరక దౌర్బల్యం అసలే కాదు.

**ముసలివాళ్లు మాత్రమే వయాగ్రా వేసుకోవాలా?**

ఇది చాలామంది సందేహం! సరే, ఇప్పుడు ముసలివాళ్లకు మాత్రమే బీపీ, షుగర్ ఉన్నాయా? వయసు తేడా లేకుండా చాలామందికి ఉన్నాయి. అంగస్తంభన సమస్య కూడా కొన్నిసార్లు యుక్త వయసు వారికీ రావచ్చు. ముసలివాళ్లలో అందరికీ ఆ సమస్య ఉండకపోవచ్చు. వయసు మళ్లినవారిలో కొందరికి ఆరోగ్య సమస్యల వల్ల అంగస్తంభన జరగక వయాగ్రా అవసరం పడొచ్చు. కాబట్టి ముసలివాళ్లు మాత్రమే వయాగ్రా వాడతారనేది అబద్ధం.

**వయాగ్రా వాడితే సెక్స్ సమస్యలన్నీ పోతాయా?**

ఇది చాలామందిలో ఉండే అపోహ. సెక్స్‌లో ఏ సమస్య ఉన్నా వయాగ్రా వాడు అని సలహా ఇస్తుంటారు. అది తెలిసీ తెలియనితనం. కడుపునొప్పి వస్తే తలనొప్పి మాత్ర వేసుకోం కదా! అలాగే సెక్స్ సమస్యలన్నింటికీ వయాగ్రా మాత్రమే మందు కాదు. అంగస్తంభన సమస్యకు మాత్రమే అది మందు. అది కూడా వైద్యులు సూచిస్తేనే వేసుకోవాలి.

**వయాగ్రా వాడితే గుండెపోటు వస్తుందా?**

ఇదొక అపోహ. వయాగ్రా వాడితే గుండెపోటు రాదు. వయాగ్రా వేసుకున్నాం, మంచాలు విరగ్గొడదాం అని సెక్స్‌లో కన్నుమిన్ను తెలియకుండా ప్రవర్తిస్తే గుండెపోటు వస్తుంది. అది వయగ్రా వేసుకోకపోయినా జరుగుతుంది. ముఖ్యంగా బీపీ ఉన్నవారికి ఈ రిస్క్ ఎక్కువ. అంతే తప్ప, వయాగ్రా వాడితే గుండెపోటు వస్తుంది అనేది అబద్ధం. దానికి ఇతర కారణాలు ఉండి ఉంటాయి.

**వయాగ్రా వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా?**

ఉండొచ్చు, ఉండకపోనూవచ్చు. అది మనుషుల శరీర తత్వాన్ని బట్టి ఉంటుంది. కొందరిలో తలనొప్పి, నీరసం, వాంతులు, గుండెదడ, మూర్ఛ, కాళ్ల నొప్పులు వంటివి వస్తాయి. అయితే వయాగ్రా వాడిన అందరికీ సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయనేందుకు ఆధారాలేమీ లేవు. అలాంటివి కనిపిస్తే వెంటనే డాక్టర్లను కలవాలి.

**మొదటిరాత్రి/శోభనం రోజున వయాగ్రా వాడితే ఎక్కువసేపు సెక్స్ చేయొచ్చా?**

ఇది చాలామందికి ఉండే అపోహ. కొన్ని సినిమాలు కూడా వారికి తగ్గట్టే ఉంటాయి. శోభనం రోజున వయాగ్రా వాడాలన్నట్టు చూపిస్తాయి. అదేమీ నిజం కాదు. వయాగ్రా వాడటం ద్వారా అంగం ఎక్కువసేపు స్తంభించి ఉండొచ్చేమో కానీ, సెక్స్‌లో అలసట రాకుండా ఉండదు. ఎక్కువసేపు సెక్స్ చేయడం అనేది వారివారి శరీర నిర్మాణం, సామర్థ్యం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది.

**వయాగ్రా ఎక్కువ వేసుకుంటే ఎక్కువసేపు సెక్స్ చేయొచ్చా?**

ఒక వయాగ్రా బిళ్ళ తీసుకున్న 24 గంటల తర్వాతే మరో బిళ్ల తీసుకోవాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పైగా ఏ మందైనా ఒకేసారి ఎక్కువగా తీసుకుంటే ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి అలా చేయడం సరికాదు.

**ఒకసారి వయాగ్రా వాడితే జీవితాంతం వాడాలా?**

అలా ఏమీ లేదు. సమస్య తీరిపోయింది అనుకుంటే ఆపేయొచ్చు. కానీ కొందరు మానసికంగా వయగ్రా మీద ఆధారపడతారు. అది లేకపోతే సెక్స్ చేయలేము అని బలంగా నమ్ముతారు. కాబట్టి మానాలన్నా, వాడాలన్నా వైద్యుల సలహా తప్పకుండా తీసుకోవాలి.

**వయాగ్రా వాడితే పిల్లలు పుట్టరా?**

వయాగ్రా కేవలం అంగస్తంభన కోసం పనిచేసే మందు. అది వాడితే పిల్లలు పుట్టరు అనేది అబద్ధం. ఒకవేళ ఎవరికైనా పుట్టకపోతే దానికి ఇతర అంశాలు కారణం తప్పించి వయాగ్రా కాదు.

**ఇతర మందులు వాడేవారు వయగ్రా వాడొచ్చా?**

వేసుకోవచ్చు. కానీ ఆ వివరాలు ముందుగా డాక్టర్లకు చెప్పి వాళ్ల సలహాతో వేసుకోవడం అవసరం. లేకపోతే అనారోగ్య సమస్యలు రావచ్చు.

**వయాగ్రా వేసుకుంటే సుఖరోగాలు రావా?**

వయాగ్రాకు సుఖవ్యాధులను నివారించే లేదా నయం చేసే గుణం లేదు. కాబట్టి వయాగ్రా వేసుకుంటే సుఖరోగాలు రావనేది అబద్ధం.

**- మందు తాగి వయాగ్రా వాడితే బాగా పనిచేస్తుందా?**

చేయదు. మందులోని మత్తు పదార్థాల కారణంగా వయాగ్రా ఎఫెక్ట్ పోతుంది. మందు మాత్రమే కాదు, మాంసాహారం, కడుపు నిండా ఎక్కువ పదార్థాలు తిన్నప్పుడు వయాగ్రా వేసుకున్నా అంత ప్రభావం చూపించదు.

- వయాగ్రా ఎక్కువగా వాడితే మగవాళ్లు హిజ్రాలుగా మారతారా?

ఇది కొందరిలో ఉన్న అపోహ. అలా ఏమీ జరగదు. వయాగ్రా ఎక్కువగా వాడితే ఆరోగ్య సమస్యలు రావొచ్చు కానీ, ఎవరూ హిజ్రాలుగా మారరు.

**వయాగ్రా వేసుకోగానే అంగం స్తంభిస్తుందా?**

అలా జరగదు. కనీసం గంటముందు తీసుకుంటేనే సరైన ఫలితాలు ఇస్తుంది.

# ఆ ఆసక్తి కొరవడిందా



మహిళల్లో లైంగికాసక్తి లోపం అత్యంత సహజం. జీవితంలోని వేర్వేరు దశల్లో, వేర్వేరు ఆరోగ్య కారణాలతో ఈ పరిస్థితి తలెత్తుతూ ఉంటుంది. అలాంటప్పుడు మానసికంగా కుంగిపోకుండా మూల కారణాన్ని సరిదిద్దుకోవడంతో పాటు, లైంగికాసక్తిని పెంచే మందులు వాడుకోవాలంటున్నారు వైద్యులు.

లైంగికాసక్తి లోపం ఏ వయసులోనైనా తలెత్తవచ్చు. లైంగిక కోరికలు తగ్గినప్పుడు, అందుకు కారణాలను వెతికి వాటిని సరిదిద్దుకోవడం మీద దృష్టి పెట్టాలే తప్ప, పరిస్థితితో సర్దుకుపోయే ప్రయత్నం చేయడం సరి కాదు. ఈ ఆసక్తి లోపించడానికి ప్రధాన కారణాలు ఏవంటే....

స్క్రీన్ టైమ్: పక్క గదిలో ఉన్న భర్తతో వాట్సాప్ మెసేజీలతో సంభాషించే భార్యలున్నారు. లేదంటే ఒకే పడక మీద వేర్వేరు ఫోన్లలో మునిగిపోయే దంపతులూ ఉన్నారు. దంపతులిద్దరూ కలిసి తినడం, కలిసి బయటకు వెళ్లడం, కలిసి సినిమా చూడడం లాంటివన్నీ తగ్గిపోయి, ఎవరి ఫోన్లలో వాళ్లు మునిగిపోయే పరిస్థితి పెరుగుతోంది. సామాజిక మాధ్యమాలు, ఓటిటిలు, ఫోన్‌కాల్స్.... వీటితో అన్యోన్యంగా గడపవలసిన సమయాన్ని స్క్రీన్స్‌తో వృథా చేసుకునే ధోరణి ఇటీవలి కాలంలో పెరిగిపోతోంది. ఈ ధోరణితో లైంగికాసక్తి కుంటుపడడం అత్యంత సహజం.

ఆరోగ్య కారణాలు: మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్ సమస్యలు లైంగికాసక్తి మీద ప్రభావాన్ని కనబరచడంతో పాటు, లైంగికాసక్తి లోపాన్ని పెంచుతూ ఉంటాయి. అలాగే ఈ సమస్యలకు వాడుకునే మందుల దుష్ప్రభావాల వల్ల కూడా లైంగికాసక్తి తగ్గుతుంది.

మానసిక కారణాలు: మానసిక కుంగుబాటు, ఒత్తిడి, ఆందోళనలు కూడా లైంగికాసక్తిని కుంటుపరుస్తాయి. వీటిని అధిగమించేవరకూ సెక్స్ పట్ల ఆసక్తి పెరగకపోవచ్చు. అలాగే తమ శరీరంలో లేని లోపాలను ఊహించుకుని కుంగిపోయే మహిళలు ఉంటారు. లైంగికాసక్తి లోపానికి ఈ లక్షణం కూడా ఒక కారణమే!

హార్మోన్లలో హెచ్చుతగ్గులు: గర్భిణిగా ఉన్నప్పుడు, పిల్లలకు పాలిచ్చేటప్పుడు, మెనోపాజ్‌కు చేరుకున్నప్పుడు.. ఇలా మహిళలు వారి జీవితంలో పలు దశల్లో హార్మోన్ల అవతకవకలకు లోనవుతూ, ఆయా సందర్భాల్లో లైంగికాసక్తిని కోల్పోతూ ఉంటారు. కొత్త తల్లులు పిల్లలకు పాలిచ్చినంత కాలం, లైంగికాసక్తి తగ్గిపోతుంది. ఇది అత్యంత సహజం. కొంత మంది ఆడపిల్లలకు పిసిఒడి ఉంటుంది. ఈ చికిత్సలో తీసుకునే హార్మోన్ మాత్రల వల్ల కోరికలు తగ్గిపోతాయి.

మందులున్నాయి

లైంగికాసక్తి లోపానికి మూల కారణాలను కనిపెట్టి, వాటిని సరిదిద్దుకోగలిగితే సమస్య పరిష్కారమవుతుంది. అధిక బరువు తగ్గి, థైరాయిడ్, పిసిఒడి, అధిక రక్తపోటు సమస్యలను అదుపు చేసుకోగలిగితే, ఆ సమస్యలకు వాడే మందుల మోతాదును తగ్గించుకోవచ్చు. తద్వారా కోల్పోయిన లైంగికాసక్తిని తిరిగి పొందవచ్చు. అయినప్పటికీ లైంగికాసక్తి పెరగనప్పుడు, ఆ ఆసక్తిని పెంచే అదనపు మందులు కూడా అవసరమవుతాయి. ఇప్పుడు తాజాగా మూడు రకాల మందులు అందుబాటులో ఉన్నాయి.

**మెనోపాజ్‌లో...**

మెనోపాజ్‌కు చేరుకోగానే అక్కడితో లైంగిక జీవితం ముగిసిపోయిందని కుంగిపోయే మహిళలే ఎక్కువ మంది ఉంటారు. కానీ నిజానికి లైంగిక జీవితానికి సంబంధించిన రెండో దశ, నడి వయసులోనే మొదలవుతుంది. ఈ దశలో గర్భం దాల్చే భయం ఉండదు, పిల్లలను పెంచే బాధ్యతలు ఉండవు. తీరుబడిగా ఇళ్లలో కాలక్షేపం చేసే ఆ దశను అనవసరపు కుంగుబాటుతో వృథా చేసుకోకూడదు. వయసైపోయిందని బాధపడుతూ లైంగిక క్రీడకు దూరంగా ఉండిపోకూడదు. మరీ ముఖ్యంగా పెరి మెనోపాజ్, మెనోపాజ్ దశలకు చేరుకున్న మహిళల్లో, హార్మోన్ల హెచ్చుతగ్గులకు శరీరం అలవాటుపడడానికి కనీసం రెండేళ్లు పడుతుంది. ఆ సమయంలో హార్మన్ల హెచ్చుతగ్గుల వల్ల లైంగికాసక్తి కొరవడుతుంది. తర్వాత పరిస్థితి సర్దుకున్నప్పటికీ కొందర్లో తీవ్రమైన మానసిక, శారీరక సమస్యలు కూడా వేధిస్తాయి. అలాంటప్పుడు హార్మోన్ రీప్లేసమెంట్ థెరపీ తీసుకోవచ్చు. హార్నోమ్ ప్యాచెస్ కూడా ఇప్పుడు అందుబాటులోకొచ్చాయి. వీటికి తోడు లైంగికాసక్తిని పెంచే మాత్రలు, శరీర అసౌకర్యాన్ని తొలగించే లూబ్రికెంట్లు కూడా వాడుకోవచ్చు. క్యాల్షియం మాత్రలతో ఎముకలను దృఢంగా ఉంచుకోగలిగితే, ఈ వయసులో ఒళ్లు నొప్పులు వేధించకుండా ఉంటాయి. వ్యాయామంతో శరీరాన్ని చురుగ్గా ఉంచుకుంటూ, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, మనసును హుషారుగా ఉంచుకోగలిగితే, మెనోపాజ్‌లో సైతం, మునుపటిలా లైంగికాసక్తిని పుంజుకోగలుగుతారు.

# థ్రాంబెక్టమీతో.. స్ట్రోక్‌కు చెక్

పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది. ఆ ఏడాది అధునాతనమైన చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనెస్తీషియా అవసరం లేని సర్జరీ ఇది. కేవలం లోకల్ అనెస్తీషియాతో స్ట్రోక్ వచ్చిన 24 గంటల్లోగా థ్రాంబెక్టమీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడ ఉంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి. కానీ మెదడులో సమస్య వల్ల తలెత్తే పక్షవాతం లక్షణాలు ఏ కాళ్లూ చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే దీన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు.. గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి చికిత్సకు సిద్ధం కావొచ్చు. పక్షవాతానికి మాత్రం సీటీ ఆంజియోగ్రామ్, సీటీ స్కాన్ లేదా ఎంఆర్ఐ ఆంజియోగ్రామ్, ఎంఆర్ఐ స్కాన్లు చేస్తారు. వీటిద్వారా వచ్చింది ఏ రకమైన పక్షవాతమో తెలియడం మాత్రమే కాకుండా, నాడీ కణజాలం ఎంతమేరకు ప్రభావితం అయ్యిందనే విషయం కూడా నిర్ధారణ అవుతుంది. ఇలా వైద్యులు సమస్యను పూర్తిగా గుర్తించి, తగిన చికిత్స చేస్తారు.

శరీరంలో కణాలన్నీ ఆరోగ్యంగా ఉండాలంటే కణ కణానికీ నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. అంటే%ఔ% మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు మెదడు ఎడమవైపుకి, రెండు కుడివైపుకి వెళ్తాయి. వీటిలో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగక పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం స్ట్రోక్ కేసులకు ఇదే కారణం. ఇక రెండో రకం హెమరేజిక్ స్ట్రోక్. ఈ రకం దానిలో రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులో కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు కారణం హెమరేజిక్ స్ట్రోక్.

ఎందుకు వస్తుంది?..పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు. మధుమేహం కూడా కారణమవుతుంది. బీపీ, మధుమేహం ఇంతకుముందైతే అరవయ్యేండ్ల వయసులో కనిపించేవి. కానీ ఇప్పుడు ముప్పైల్లోనే దాపురిస్తున్నాయి. అందుకే ఈ వయసు వాళ్లలో కూడా పక్షవాతం కనిపిస్తున్నది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక్‌ఫుడ్‌కు తినడం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌కు ఇప్పటి యువత అలవాటు పడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి. కార్పొరేట్ ఉద్యోగాలు పెరిగిన తర్వాత చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నలభై ఏండ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు. ఇలాంటి జీవనశైలి కారణాలతోపాటు జన్యుపరమైన అంశాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడతాయి. పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలు ఉంటాయి. వీటిలో మొదటి రెండు పొరలు తెరుచుకుని అందులోకి రక్తం వెళ్తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు మెలితిరిగిపోయి ఇలాంటి సమస్య రావొచ్చు. చిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ. ఆ తర్వాత సికిల్‌సెల్ ఎనీమియా, మోయా-మోయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి చిన్నపిల్లల్లో పక్షవాతానికి కారణమవుతాయి.

**ఏం జరుగుతుంది?**

మెదడులో నాడీ కణజాలానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు ఆ కణాలకు పోషకాలు, ఆక్సిజన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీ కణజాలం మన శరీరంలో ఏ పనిని నిర్వర్తిస్తుందో%ఔ% ఆ కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది చచ్చుబడిపోతే ఇక కాలు, చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించిన నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.

**సమయం.. అత్యంత కీలకం!**

నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికీ ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి ఏడు వందల కోట్ల (7 బిలియన్ల) న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర ఉన్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని పెనెంబ్రా అంటారు. దీన్ని రిస్క్‌లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. సమయం మించిపోతున్న కొద్దీ ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజీ అయ్యిందంటే ఇక ఏ చికిత్సా అందించలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు రోగిని ఎంత తొందరగా హాస్పిటల్‌లో చేరిస్తే అంత మంచిది. మొబైల్ స్ట్రోక్ యూనిట్స్..చాలా దేశాల్లో పక్షవాతానికి త్వరగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన అంబులెన్స్ యూనిట్లు ఉంటాయి. వీటిని మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ అంటారు. ఈ అంబులెన్స్‌లోనే సీటీ స్కాన్, డాక్టర్, నర్సు అందరూ ఉంటారు. రోగి దగ్గరికి వెళ్లగానే అదే అంబులెన్సులో సీటీ స్కాన్ చేసి, అక్కడే ఇంజెక్షన్ ఇస్తారు. ఇలాంటి యూనిట్లను హైదరాబాద్‌లో కూడా ప్రారంభించే ఆలోచన ఉంది. అయితే మన దగ్గరి మొబైల్ స్ట్రోక్ యూనిట్లో సీటీ స్కాన్‌ను ఉంచలేం. అందువల్ల రోగిని సీటీ స్కాన్ చేయించుకోమని, ఆ రిపోర్ట్స్ వాట్సాప్‌లో పంపించమని వైద్యులు సూచిస్తారు. ఈలోపు అంబులెన్స్ పేషెంట్ దగ్గరికి చేరుకుంటుంది. అక్కడే వెంటనే ఇంజెక్షన్ చేసి రోగిని హాస్పిటల్‌కు తరలిస్తారు. పైగా రోగి హాస్పిటల్ దాకా వచ్చే సమయం మిగిలిపోతుంది కూడా!

ఎలా గుర్తించాలి?..మాటలో తేడా రావడం, నత్తి, సరిగ్గా మాట్లాడలేకపోవడం, విన్నది అర్థం చేసుకోలేకపోవడం, మూతి పక్కకు వెళ్లిపోవడం (ఫేషియల్ పెరాలిసిస్), ఒకవైపు చెయ్యి, కాలు బలహీనం కావడం, ఒక కాలు లేదా ఒక చెయ్యి బలహీనం కావడం, నడిస్తే అడుగులు తడబడటం, మనుషులు ఒక్కరే ఇద్దరుగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సీటీ స్కాన్ చేయించాలి. పక్షవాతం నిర్ధారణ జరిగితే చికిత్స మొదలుపెట్టాలి.

చికిత్సతో బాగవుతుందా?..పక్షవాతానికి ఒకప్పుడు చికిత్స లేదు. కానీ గత 15 20 ఏండ్లుగా మంచి చికిత్స అందుబాటులో ఉన్నది. లక్షణాలు కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్‌లో చేరాలి. వెంటనే తగిన చికిత్స తీసుకుంటే శరీరంలో ఎలాంటి అవకరాలు ఏర్పడకుండా ఉంటాయి. రోగిని హాస్పిటల్‌లో చేర్చగానే వైద్యులు సీటీ స్కాన్ చేస్తారు. ఇందులో రక్తనాళం చిట్లి రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా, లేదా బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది.

# ఇంటర్మీడియెట్ తరవాత
## ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లు



ఇంటర్మీడియెట్ పరీక్షలు పూర్తయ్యాయి. విద్యార్థులు ఇక పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లపై దృష్టిపెట్టి ఉంటారు. ఇప్పటికే జేఈఈ మెయిన్ రెండో సెషన్ కూడా దాదాపుగా పూర్తి కావచ్చింది. దీనితోపాటు...

**ఇంటర్మీడియెట్ తరవాత ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లు**

ఇంటర్మీడియెట్ పరీక్షలు పూర్తయ్యాయి. విద్యార్థులు ఇక పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లపై దృష్టిపెట్టి ఉంటారు. ఇప్పటికే జేఈఈ మెయిన్ రెండో సెషన్ కూడా దాదాపుగా పూర్తి కావచ్చింది. దీనితోపాటు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు రాసే ఇతర ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లు ఇవి.

జేఈఈ మెయిన్ పేపర్-1

ఎన్ఐటీ, ఐఐఐటీ, సీఎఫ్‌టీఐ, ఇతర పేరున్న ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో అడ్మిషన్లకు ఈ ఎంట్రెన్స్ రాయాలి.

వెబ్‌సైట్: %jeemain.nta.nic.in

జేఈఈ అడ్వాన్స్‌డ్:

ఐఐటీల్లోని ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో చేరడానికి దీనికి రాయాలి. అయితే జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన వారు మాత్రమే ఈ ఎంట్రెన్స్ రాయగలరు.

వెబ్‌సైట్: %jeeadv.ac.in

%బిట్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్

పిలానీ, గోవా, హైదరాబాద్, దుబాయ్‌ల్లో ఉన్న బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బిట్స్) క్యాంపస్‌ల్లో ఇంజనీరింగ్ చేయడానికి ఈ సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ రాయాలి.

వెబ్‌సైట్: %bitsadmission.com

చివరి తేదీ: 2025 ఏప్రిల్ 18

టీజీ ఎప్‌సెట్

తెలంగాణలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం టీఎస్ 'ఇంజనీరింగ్ అగ్రికలర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్' రాయాల్సి ఉంటుంది.

వెబ్‌సైట్: %https://eapcet.tgche.ac.in/

చివరి తేదీ: 2025 ఏప్రిల్ 9(రూ.250/- ఆలస్య రుసుముతో) (ఐదువేల రూపాయల ఆలస్య రుసుముతో 2025 ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.)

**ఏపీ ఎప్‌సెట్**

ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం 'ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్' రాయాల్సి ఉంటుంది.

వెబ్‌సైట్: https://cets.apsche.ap.gov.in




# ఫలితాల్లో టీసీఎస్ విఫలం.. కానీ డివిడెండ్ రూ.30 ప్రకటన



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో నికర లాభం 1.69 శాతం తగ్గింది. ఈ క్రమంలో గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ. 12,502 కోట్ల నికర లాభాన్ని ప్రకటించగా, తాజాగా రూ.12,293 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఈ క్షీణతకు గల కారణాలను కంపెనీ తన ఫైల్ చేసిన స్టాక్ ఎక్స్ఛేంజ్ నివేదికలో వెల్లడించింది. అలాగే, నికర లాభం త్రైమాసికం ఆధారంగా 1.3 శాతం తగ్గింది. ఆర్థిక స్థితిగతులపై ఉన్న ఈ తగ్గింపును అధిగమించడానికి సంస్థ కొత్త వ్యూహాలు, పెట్టుబడులపై దృష్టి పెడుతూ మార్కెట్లో మరింత విస్తరించాలని భావిస్తోంది. ఇదే సమయంలో %ఱజూ ళీ%25 సంవత్సరానికి ఈక్విటీ షేరుకు రూ.30 తుది డివిడెండ్ ప్రకటించింది. ఇది ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో కంపెనీ ఇప్పటికే మూడు మధ్యంతర డివిడెండ్‌లు, ఒక ప్రత్యేక డివిడెండ్ ద్వారా చెల్లించిన రూ.96కి అదనంగా ఉంది.

**ఐదు రోజుల్లోపు డివిడెండ్ చెల్లింపు**

30వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి, ముగిసిన ఐదు రోజుల్లోపు డివిడెండ్ చెల్లింపు జరుగుతుందని %ఱజూ% తెలిపింది. అయితే, కంపెనీ ఆదాయంలో సానుకూల వృద్ధి కనిపించింది. మార్చి త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 5.3 శాతం వృద్ధి చెంది రూ.64,479 కోట్లకు చేరుకుందని టీసీఎస్ వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలంలో ఈ ఆదాయం రూ.61,237 కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి, రూ.2,55,324 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

# ట్రంప్ టారిఫ్‌లు వాయిదా.. చైనా మినహా మిగతా దేశాలపై 90 రోజులు ఆపేసిన అమెరికా



**బీజింగ్/వాషింగ్టన్, న్యూఢిల్లీ-నవభూమి:** అంతర్జాతీయ మార్కెట్‌లో ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతీకార సుంకాలపై నిర్ణయాన్ని 90 రోజులపాటు వాయిదా వేశారు. చైనా మినహా అన్ని దేశాలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. చైనాపై మాత్రం వెంటనే పెంచిన సుంకాలు అమల్లోకి రాగా.. తాజా సవరింపులతో డ్రాగన్‌పై ప్రతీకార సుంకాలు గరిష్టంగా 125 శాతానికి చేరడం గమనార్హం. మరోవైపు అమెరికాపై చైనా సుంకాలు 84 శాతానికి పెరిగాయి. ఇవి గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు.

కాగా, భారత్ సహా అనేక దేశాలు తమ వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తూ తమ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే అన్ని దేశాలు తమ వస్తువులపై సుంకాలు తగ్గించాలని గత కొన్ని రోజులుగా చేస్తున్న విజ్ఞప్తులను ట్రంప్ ఎట్టకేలకు పరిగణనలోకి తీసుకున్నారు. అయితే చైనాపై మాత్రం తగ్గేదేలే అన్నారు. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. ఆపై మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో 125 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో చైనా ఎలా స్పందిస్తుందోనన్న భయాలు అంతటా నెలకొన్నాయి.

**ట్రంప్ సెల్ఫ్ గోల్: రఘురామ్ రాజన్**

పలు దేశాలపై ప్రతీకార సుంకాలను విధించడాన్ని రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ తప్పుపట్టారు. ఇది సెల్ఫ్ గోల్ లాంటిదని అభిప్రాయపడ్డారు. ఈ ప్రతీకార సుంకాల నిర్ణయం వాణిజ్య రంగంలో అనిశ్చితికి దారితీయనున్నదని, అగ్రగామి ఇరు దేశాలు అనుసరిస్తున్న విధానాలు ఆయా దేశాలపై ప్రతికూల ప్రభావం చూపనున్నదని, ఇదే సమయంలో భారత్‌కు కొంతమేర లాభం చేకూరే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఈ కీలక నిర్ణయంతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతాయని, భారతీయ ఎగుమతిదారులకు మద్దతు ఇవ్వడంతోపాటు వాణిజ్య చర్చలకు ఇది సరైన సమయమన్నారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం సెల్ఫ్ గోల్ లాంటిదని, స్వంత ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేయగలదని రాజన్ హెచ్చరించారు. నిరుద్యోగం తక్కువస్థాయిలో కొనసాగుతున్నదని, మరోవైపు ద్రవ్యోల్బణం, ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించడంతో ఇవి అనుకూల స్థాయిలో ఉన్న ప్రస్తుత తరుణంలో ట్రంప్ బాంబు పేల్చాడని ఇది క్షేమకరం కాదని అభిప్రాయపడ్డారు. అమెరికా ఎగుమతులపై ఆధారపడివున్న వియత్నాం లాంటి దేశాలకు పెద్ద ఎదురుదెబ్బ అన్నారు.

# 10 ఏళ్లలో కోటీశ్వరులు కావడం ఎలా.. నెలకు ఎంత కట్టాలి



**న్యూఢిల్లీ-నవభూమి:** చిన్న చిన్న ఉద్యోగాలు చేసే అనేక మంది కూడా కోటీశ్వరులు కావాలని భావిస్తుంటారు. కానీ వారు కష్టపడి శ్రమిస్తూ, వచ్చే జీతాన్ని ఇంటి కిరాయి సహా పలు రకాల ఈఎంఐల కోసం కట్టేస్తూ మిగిలిన మొత్తంతో సాధారణం జీవనం గడిపేస్తారు. ప్రతి నెలలో కూడా మిగిలిన మొత్తాన్ని సేవ్ చేయాలని భావిస్తుంటారు. కానీ అది కుదరకపోగా వచ్చే ఆకస్మిక ఖర్చుల కారణంగా మరికొంత మంది అప్పులు చేస్తుంటారు. అయితే ఈ కష్టాలు వారిని కోటీశ్వరులుగా మార్చేందుకు ఇబ్బందులను సృష్టిస్తుంటాయి.

**ప్రభుత్వ స్కీంల ద్వారా**

కానీ ప్రతి నెలలో కూడా జీతం వచ్చిన తర్వాత లేదా ప్రతి రోజు కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా సేవ్ చేస్తే ఈజీగా కోటీశ్వరులు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అది ఎలా సాధ్యం, నెలకు ఎంత కట్టాలి, ఎన్నేళ్లు కట్టాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. అయితే తక్కువ కాలంలో అంటే 10 ఏళ్లలో కోటీశ్వరులు కావాలంటే సాధారణ ప్రభుత్వ స్కీంల ద్వారా సాధ్యం కాదని చెప్పవచ్చు. దీనికి ఉన్న మార్గాలలో సిప్ లేదా స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్ మెంట్ ఉన్నాయి. వీటిలో సిప్ విధానంలో రిస్క్ తక్కువ, కాబట్టి దీనిలో క్రమం తప్పకుండా సేవింగ్ చేస్తే మీరు మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

**ఇలా చేస్తే కోటి రూపాయలు**

ఈ క్రమంలో మీరు రోజుకు వెయ్యి రూపాయలు సేవ్ చేసి, సిప్ విధానంలో పెట్టుబడులు చేస్తే 10 ఏళ్లలో కోటీశ్వరులు కావచ్చు. ఈ నేపథ్యంలో రోజుకు 1100 అంటే, నెలకు రూ. 33 వేలు ఇన్వెస్ట్ చేయాలి. ఇలా మీరు క్రమం తప్పకుండా 10 సంవత్సరాలలో రూ. 39,60,000 లక్షలు పెట్టుబడి చేయాల్సి ఉంటుంది. కానీ మీకు ఆ తర్వాత రూ. 1,01,99,642 లభిస్తాయి. అంటే మీకు వడ్డీ రూపంలోనే రూ. 62,39,642 లక్షలు లభిస్తాయి.

**రాబడి రేటు**

ఇక్కడ మీరు పెట్టబడి చేసిన మొత్తంపై సంవత్సరానికి సగటున 18 శాతం రాబడిని పొందినట్లయితే, మీరు పదేళ్లలో కోటి రూపాయలు దక్కించుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్లో సంవత్సరానికి సగటున 12-21% రాబడిని ఇచ్చే అనేక మ్యూచువల్ ఫండ్లు అందుబాటులో ఉన్నాయి. అయితే, రాబడి రేటు అనేది హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అందువల్ల మెచ్యూరిటీ మొత్తం పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.

## సినిమా ప్రేక్షకులకు ప్రీమియం సినిమా అనుభవాన్ని అందించేందుకు,

# డాల్బీ సినిమాను భారతదేశానికి తీసుకువస్తున్న లేబరేటరీస్




**న్యూఢిల్లీ-నవభూమి:** లీనమయ్యే వినోద అనుభవాన్ని అందించడంలో అగ్రగామిగా ఉన్న డాల్బీ లాబొరేటరీస్, ఇంటర్నేషనల్ కంపెనీ, ఈ ఏడాది భారతదేశానికి డాల్బీ సినిమాని తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఇది ప్రీమియం సినిమా అనుభవంలో కొత్త శకానికి నాంది పలుకుతుంది. పుణెలోని సిటీ ప్రైడ్, హైదరాబాద్‌లోని అల్లు సినీప్లెక్స్, తిరుచ్చిలోని ఎల్ఏ సినిమా, బెంగళూరులోని ఏఎంబీ సినిమాస్, కొచ్చిలోని ఈవీఎం సినిమాస్‌తో పాటు ఉలిక్కల్‌లోని జి సినీప్లెక్స్ భారతదేశంలో డాల్బీ సినిమా స్క్రీన్‌లను ప్రారంభించిన మొదటి ఆరు ఎగ్జిబిటర్లు. భారతీయ ప్రేక్షకులు సినిమాలను ఆస్వాదించే అనుభవాన్ని పూర్తిగా మార్చేందుకు డాల్బీ సినిమా సిద్ధంగా ఉంది. చిత్ర దర్శకులు, రూపకర్తలు కోరుకున్నట్లే, కథలను చూసేందుకు, వినేందుకు వారికి అవకాశం ఇస్తుంది. భారతదేశంలో ప్రీమియం సినిమా అనుభవాలకు కొత్త కొలమానాన్ని నెలకొల్పుతున్న ఈ మైలురాయి, ఆవిష్కరణ ద్వారా వినోదాన్ని పెంచేందుకు డాల్బీ నిబద్ధతను కూడా బలోపేతం చేస్తుంది.

సినిమా ప్రేక్షకులకు ప్రీమియం సినిమా సమర్పణ, డాల్బీ సినిమా అత్యాధునిక చిత్రాన్ని, ధ్వనిని మిళితం చేస్తుంది. డాల్బీ విజన్‌తో, ఈ చిత్రం అద్భుతమైన ప్రకాశాన్ని, ముదురు రంగులతో సజీవంగా అందిస్తుంది. ఇది ఇతర సినిమా స్క్రీన్‌ల మాదిరిగా కాకుండా మరింత జీవం పోసే లోతును, రంగులు మరియు డిటెయిల్స్‌ను అందిస్తుంది. స్టూడియో గ్రేడ్ డాల్బీ అట్మోస్ అతిథులను వారి చుట్టూ ప్రవహించే ధ్వని, ఓవర్ హెడ్‌తో సహా కథలోనికి తోడ్కొని వెళ్లేందుకు సహకరిస్తుంది. సినిమాలోని ధ్వని ప్రేక్షకులను ఆవరించి, కథను వారి కళ్ల ముందు వాస్తవికతగా మారుస్తుంది. డాల్బీ సినిమా రూపకర్తల ఉద్దేశాన్ని పూర్తిగా గ్రహించి, సినిమా ప్రేక్షకులను యాక్షన్‌తో మైమరచిపోయేలా చేస్తుంది. డాల్బీ సినిమా డిజైన్‌తో కలిపి, ఆడిటోరియంలోని అన్ని సీట్లు ఆప్టిమైజ్ చేయబడతాయి. ప్రతి సీటు సినిమా అభిమానులకు "ఇంట్లోని ఉత్తమ సీటు" అనుభవాన్ని అందిస్తుంది."భారతదేశంలో డాల్బీ సినిమా ప్రారంభం దేశ వినోద రంగానికి కీలకమైన క్షణం" అని డాల్బీ లాబొరేటరీస్ వరల్డ్‌వైడ్ సినిమా సేల్స్ మరియు పార్టనర్ మేనేజ్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ ఆర్చర్ పేర్కొన్నారు. "భారతీయ ప్రేక్షకులు సినిమాల పట్ల మక్కువ కలిగి ఉంటారు. డాల్బీ సినిమా అనేది అత్యుత్తమంగా సినిమాను చూపించే అనుభవం. దేశంలో 2014లో మొదటి డాల్బీ సినిమా ప్రారంభమైనప్పటి నుంచి, డాల్బీ సినిమా వేగంగా అభివృద్ధి చెందగా, 35 ఎగ్జిబిటర్ భాగస్వాములను, 14 దేశాలలో కలిగి ఉంది. ఈ ప్రకటన సినిమా కథా కథనాలను ముందుకు తీసుకెళ్లడం, అసాధారణ వినోద అనుభవాలను అందించడానికి చిత్ర రూపకర్తలు, స్టూడియోలు మరియు ప్రదర్శకులతో చేరువగా పనిచేయడం పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని వివరించారు.

డాల్బీ సినిమాను భారతదేశానికి తీసుకురావడంలో కీలకమైన అడుగు ఏమిటంటే, చిత్రరూపకర్తలకు ప్రపంచ స్థాయి పోస్ట్-ప్రొడక్షన్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం. భారతదేశంలో 24 డాల్బీ అట్మాస్ థియేట్రికల్ మిక్స్ సౌకర్యాలతో పాటు, డాల్బీ ఇటీవల హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి భారతదేశపు మొట్టమొదటి డాల్బీ విజన్ కలర్ గ్రేడింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. భారతీయ చిత్రరూపకర్తలకు వారి దృశ్య కథనాన్ని మెరుగుపరచేందుకు అత్యాధునిక సాధనాలతో సాధికారత కల్పించింది.

# తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి..

## మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు



**హైదరాబాద్ - నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్‌లో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పీపీపీ విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని జూపల్లి కృష్ణారావు తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు .

## జిన్‌పింగ్ చాలా స్మార్ట్.. టారిఫ్ వార్ వేళ

# చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు



**న్యూయార్క్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై ట్రంప్ 125 శాతం ప్రతీకార సుంకాలు విధించగా.. ప్రతిగా అగ్రరాజ్యంపై చైనా 84 శాతం టారిఫ్‌లు విధించింది. ఈ టారిఫ్ వార్ వేళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. జిన్‌పింగ్ చాలా స్మార్ట్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. 'జిన్‌పింగ్ చాలా స్మార్ట్. తెలివైన వ్యక్తి. ఎప్పుడు ఏం చేయాలో అతనికి బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు అమితమైన ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. సుంకాలపై వాళు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు జిన్‌పింగ్ నుంచి మాకు ఫోన్ కాల్ వస్తుందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు. చైనాపై అధిక టారిఫ్‌లు విధించి మరీ ఆ దేశాధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించడం ఆసక్తికరంగా మారింది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతీకార సుంకాలపై నిర్ణయాన్ని 90 రోజులపాటు వాయిదా వేశారు. చైనా మినహా అన్ని దేశాలకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. చైనాపై మాత్రం వెంటనే పెంచిన సుంకాలు అమల్లోకి రాగా.. తాజా సవరింపులతో డ్రాగన్‌పై ప్రతీకార సుంకాలు గరిష్టంగా 125 శాతానికి చేరడం గమనార్హం. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది

దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గురువారం నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది.

# ఔషధాలపై సుంకాలు.. ఫార్మా ఉత్పత్తులనూ వదలని డొనాల్డ్ ట్రంప్!



**న్యూయార్క్-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా ఉత్పత్తులను వదలడం లేదు. ఇప్పటికే పలు ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించిన ఆయన..త్వరలో ఔషధాలపై టారిఫ్‌లను విధించబోతున్నట్టు సంకేతాలిచ్చారు. ఎంతమేర విధించేదానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ దెబ్బకు దేశీయ ఫార్మా కంపెనీల షేర్లు కుప్పకూలాయి. మరోవైపు, విదేశాల్లో ఉన్న ప్లాంట్లను అమెరికాకు తరలిస్తే ఆయా కంపెనీలకు రాయితీలు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఈ నిర్ణయంతో అత్యధికంగా ఔషధాలను ఎగుమతి చేస్తున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనున్నది. 2024లో భారత్ నుంచి అమెరికాకు 12.73 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. అమెరికా హెల్త్‌కేర్ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది ఎదురుదెబ్బలాంటిదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎగుమతులతో అమెరికా హెల్త్‌కేర్ రంగం భారీ స్థాయిలో లాభపడుతున్నదని, 2022లో 219 బిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. 2013 నుంచి 2022 మధ్యకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు 1.3 ట్రిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. వచ్చే ఐదేండ్లలో జనరిక్ ఔషధాలతో ఆయ దేశానికి 1.3 ట్రిలియన్ డాలర్ల మేర ఆదాకానున్నదని పేర్కొంది.

**రాష్ట్ర ఫార్మా సంస్థలకు దెబ్బ**

రాష్ట్రానికి చెందిన ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. అమెరికా ఎగుమతులపై అత్యధికంగా ఆధారపడివున్న రాష్ట్ర ఫార్మా సంస్థలకు ట్రంప్ నిర్ణయం షాక్‌నకు గురి చేసింది. అమెరికాకు ఎగుమతవుతున్న దేశీయ ఫార్మా ఉత్పత్తుల్లో తెలంగాణ వాటా 28.16 శాతంగా ఉండటమే ఇందుకు కారణం. ప్రస్తుతం తెలంగాణ నుంచి వ్యాక్సిన్లు, ఫార్మాస్యూటికల్ ఔషధాలు 150 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2023-24లో ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి రూ.36,893 కోట్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి.

మొత్తం దేశీయ ఎగుమతుల్లో రూ.1,16,182 కోట్ల ఎగుమతుల్లో వీటి వాటా 32 శాతంగా ఉన్నది. ఔషధాల దిగుమతులపై భారీ సుంకాలను విధించే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించడంతో ఫార్మా సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని మోతీలాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ సిద్ధార్థ తెలిపారు. దీంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేరు అత్యధికంగా 10 శాతం నష్టపోగా..మార్ఫన్స్ ఫార్మా షేరు 6.69 శాతం, వొకార్డ్ 5.14 శాతం, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ 4.35 శాతం, అరబిందో ఫార్మా 3.54 శాతం చొప్పున పతనం చెందాయి. వీటితోపాటు లుపిన్ 3.09 శాతం, గ్లాండ్ ఫార్మా 2.27 శాతం, సన్ ఫార్మా 2.18 శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.20 శాతం నష్టపోయాయి.

# తగ్గుతుందన్నారు..కానీ ఏకంగా రూ.29,400 పెరిగిన పసిడి



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో పసిడి ధరలు మరోసారి షాక్ ఇచ్చాయి. బంగారం ధర వరుసగా రెండోసారి గురువారం భారీగా పెరిగింది. ప్రధానంగా అమెరికా-చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా వీటి ధరలు పుంజుకున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఒకదానిపై మరొకటి సుంకాలను ప్రకటిస్తున్న నేపథ్యంలోనే బంగారం ధరలు పెరగడం విశేషం. ఈ క్రమంలో ఏప్రిల్ 10, 2025న హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.2,940 పెరిగి, రూ.93,380కి చేరింది. అంటే 100 గ్రాములకు ఏకంగా రూ.29,400 పెరిగింది. మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.2,700 పెరిగింది, రూ.85,600కి చేరుకుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర కూడా వరుసగా రూ.2,210 పెరిగి, ప్రస్తుతం రూ.70,040 స్థాయికి చేరుకుంది.

కారణాలివేనా..ఈ బంగారం ధరల పెరుగుదల ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల విషయంలో వెనక్కి తగ్గడం సహా యుద్ధ పరిస్థితులు, ఎకానమీ మీద ప్రభావం చూపించాయి. దీంతో పసిడికి జాతీయ డిమాండ్ కూడా పెరిగింది. ఇలాంటి అంశాలు మార్కెట్ పరిస్థితులను ప్రభావితం చేయడంతో బంగారం ధరలు పైపైకి చేరాయి. ఈ క్రమంలో గత వారం పడిపోయిన ధరలను మళ్లీ పుంజుకునేలా చేశాయి. దీంతో సామాన్యులు ఇప్పుడు పసిడి కొనుగోలు చేయాలంటే ఆలోచించే పరిస్థితి ఏర్పడింది.

ఇంకా పెరుగుతాయా..వాణిజ్య యుద్ధంతో పాటు, భవిష్యత్ ఆర్థిక సంక్షోభంపై అనిశ్చితి కూడా బంగారం ధరలను ప్రభావితం చేసింది. రిస్క్ సెంటిమెంట్లు అంటే ఆర్థిక పరిస్థితులపై అనిశ్చితి, ఇన్వెస్టర్లను బంగారం లాంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తోంది. వడ్డీ రేట్ల అంచనాలు తగ్గడం, ద్రవ్యోల్బణం వంటి అంశాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేశాయి. భవిష్యత్‌లో అమెరికా, చైనా మధ్య సుదీర్ఘ వాణిజ్య యుద్ధం కొనసాగితే, బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వెండి ధరలు కూడా**

హైదరాబాద్‌లో వెండి ధరలు కూడా ఈ రోజు భారీగా పెరిగాయి. వెండి ధర ఒక కిలోకు రూ.2,000 పెరిగి రూ.1,04,000 వద్ద ట్రేడవుతోంది. అలాగే, 100 గ్రాముల వెండి ధర రూ.200 పెరిగి రూ.10,400కి చేరుకుంది. ఇది బంగారం ధరల పెరుగుదలతోపాటు సమన్వయం అయ్యి, వెండి కూడా ఒక లాభం సాధించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా బంగారం సురక్షితమైన పెట్టుబడిగా మారింది, అందుకే ఇన్వెస్టర్లు బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

## అసలు గోల్డ్ రేటు ఎందుకు పెరుగుతుంది, ఎందుకు తగ్గుతుంది..కారణాలేంటి?

**న్యూఢిల్లీ-నవభూమి:** మొన్నటికి మొన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాలపై సుంకాలు విధించారు. ఆ తర్వాత ఈ నిర్ణయాన్ని అనేక దేశాలు వ్యతిరేకించాయి. దీంతో అమెరికా, భారత్ సహా అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా భారీగా పడిపోయాయి. ఆ క్రమంలో డాలర్ విలువ బలపడుతుందని, గోల్డ్ ధరలు దాదాపు 50 వేల స్థాయికి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అన్నారు. కానీ తాజాగా మాత్రం బంగారం ధరలు మళ్లీ పుంజుకున్నాయి. పసిడి రేట్లు తగ్గుతాయని భావించిన సామాన్యులకు షాక్ తగిలింది. అయితే అసలు పసిడి రేట్లు ఎందుకు పెరుగుతాయి. ఎందుకు తగ్గుతాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**సురక్షితమైన పెట్టుబడిగా**

ప్రపంచంలో ఆర్థిక సంక్షోభాలు, ప్రభుత్వాల అప్పులు, వడ్డీ రేట్లు, పెరిగిన ఖర్చుల వంటి పరిస్థితుల్లో గోల్డ్ ధరలు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకి 2008 ఆర్థిక సంక్షోభం సమయంలో ప్రపంచంలో అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు పడిపోవడంతో గోల్డ్ ధరలు అత్యధికంగా పెరిగాయి. ఇది గోల్డ్‌ను భద్రతగా భావించే పెట్టుబడిదారుల ఆశయాన్ని మరింత పెంచింది. అనిశ్చితి సమయంలో గోల్డ్ సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు.

**వడ్డీ రేట్లు కూడా**

గోల్డ్ ధరలు, వడ్డీ రేట్లపై ఆధారపడి కూడా మారుతుంటాయి. సాధారణంగా వడ్డీ రేట్లు పెరిగితే, గోల్డ్ ధరలు తగ్గుతాయి. వడ్డీ రేట్లలో పెరుగుదల జరిగితే, పెట్టుబడిదారులు ఇతర పెట్టుబడులపై దృష్టి పెట్టి, గోల్డ్‌పై పెట్టుబడులు తగ్గించాలని కోరుకుంటారు. ఆ క్రమంలో వడ్డీ రేట్లు తగ్గించినప్పుడు, గోల్డ్‌కి డిమాండ్ పెరుగుతుంది.

**సాంప్రదాయ ఉత్సవాలు**

బంగారంను ఎక్కువగా ఆదరించే దేశాలలో భారతదేశం కూడా ఒకటి. ఈ క్రమంలో అనేక మంది పసిడిని ఒక్కసారిగా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించినా కూడా గోల్డ్ ధరలు పెరుగుతాయి. ప్రధానంగా వివాహాలు, పండుగలు, సాంప్రదాయ ఉత్సవాల వంటి సమయాలు కూడా గోల్డ్ కొనుగోళ్లపై ప్రభావం చూపుతాయి. ప్రపంచంలో చోటుచేసుకునే రాజకీయ సంఘటనలు కూడా గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తాయి.



## గూగుల్ మ్యాప్‌ను ఫాలో అయ్యి.. రైలు పట్టాలపైకి కారును నడిపిన వ్యక్తి



**లక్నో-నవభూమి:** ఒక వ్యక్తి పక్క రాష్ట్రంలో జరిగిన పార్టీకి వెళ్లాడు. మద్యం మత్తులో కారు నడుపుతూ తిరుగు ప్రయాణమయ్యాడు. గూగుల్ మ్యాప్‌ను ఫాలో అయ్యాడు. ఈ నేపథ్యంలో రైలు పట్టాలపైకి కారును డ్రైవ్ చేశాడు. (%మీుఅ ఐతీఅజవం రాత్‌శీ ఝఅశ్రీఝుఎ ఎతీఝఎఁం%) గమనించిన లోకో పైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా గోపాల్‌పూర్‌కు చెందిన ఆదర్శ్ రాయ్, ఉత్తరప్రదేశ్‌లోని గొరఖ్‌పూర్‌కు కారులో వెళ్లాడు. అక్కడ పార్టీ తర్వాత సొంత గ్రామానికి కారులో తిరుగు ప్రయాణమయ్యాడు.కాగా, మద్యం సేవించిన ఆదర్శ్, గూగుల్ మ్యాప్‌లో పూర్తి చిరునామాకు బదులు గ్రామం పేరు మాత్రమే ఎంటర్ చేశాడు. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని డోమింగర్ సమీపంలో రైల్వే ట్రాక్‌పైకి కారును డ్రైవ్ చేశాడు. రైలు పట్టాల పక్కన ఉన్న కంకర రాళ్లలో టైర్లు కూరుకుపోయాయి. దీంతో కారు అక్కడ చిక్కుకుపోయింది.మరోవైపు ఆ ట్రాక్‌పై గూడ్స్ రైలు వస్తున్నది. అయితే రైలు పట్టాల పక్కన కారు ఉండటాన్ని లోకో పైలట్ సకాలంలో గమనించాడు. ఎమర్జెన్సీ బ్రేక్ వేయడంతో ఐదు మీటర్ల దూరంలో గూడ్స్ రైలు ఆగింది. ఈ విషయం తెలుసుకున్న ఆర్పీఎఫ్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. స్థానికుల సహాయంతో ఆ కారును పక్కకు తొలగించారు. ఆదర్శ్ రాయ్ మద్యం మత్తులో ఉన్నట్లు గ్రహించి అరెస్ట్ చేశారు. ఆ కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంచి పేరు కోసమా, చంపేస్తుందన్న భయంతోనా.. భార్యకు ప్రియుడినిచ్చి పెళ్లి చేసిన మరో భర్త!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈమధ్య కాలంలో పలువురు మహిళలు పెళ్లై భర్త, పిల్లలు ఉండగానే పరాయి పురుషులతో ప్రేమలో పడిపోతున్నారు. వారితో జీవించేందుకు అడ్డుగా ఉంటున్నారని కట్టుకున్న వాళ్లని, కన్నబిడ్డలను కూడా కాటికి పంపుతున్నారు. ఇలాంటి వార్తలే ఈమధ్య ఎక్కువగా వస్తుండగా.. కొందరు భర్తలు ముందస్తు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. భార్య మరో వ్యక్తిని ప్రేమిస్తున్నట్లు తెలిస్తే.. తమను చంపకముందే వారికి ప్రియుళ్లతో పెళ్లిళ్లు జరిపిస్తున్నారు. ఇప్పుడిదో ట్రెండ్‌గా సాగుతుండగా.. తాజాగా యూపీలో ఇలాంటి ఘటనే మళ్లీ జరిగింది. ముఖ్యంగా భార్యకు ఆమె ప్రేమికుడితో భర్తే దగ్గరుండి పెళ్లి జరిపించాడు. అయితే ఇది సమాజంలో మంచి పేరు తెచ్చుకోవడానికి చేశాడా, లేక భయంతో చేశాడా అనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఉత్తర ప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్‌కు చెందిన బబ్లూ ఇటీవలే తన భార్యకు ఆమె ప్రియుడితో పెళ్లి జరిపించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే మీరట్‌లో ముస్కాన్ రస్తోగి ప్రియుడి కోసం భర్తను చంపిన ఘటన చూసే.. భయంతో ఆ పెళ్లి చేసినట్లు వివరించాడు. కానీ వివాహం జరిగిన మూడు రోజులకే భార్య మళ్లీ మొదటి భర్త వద్దకు చేరింది. అయితే అచ్చంగా ఇలాంటి సీన్.. అదే రాష్ట్రంలో రిపీట్ అయింది. ముఖ్యంగా కాస్గంజ్ జిల్లా కాచియాన్ గ్రామానికి చెందిన 28 ఏళ్ల భన్వర్ సింగ్.. కాంపిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సికిందర్‌పూర్ ఖాస్ గ్రామానికి చెందిన 24 ఏళ్ల వైష్ణవిని పెళ్లి చేసుకున్నాడు. 2023లో వీరిద్దరికీ వివాహం జరగ్గా.. ముందు నుంచే వైష్ణవి భర్తపై ఇష్టాన్ని చూపించలేదు.

తనకు అత్తింటి వద్ద ఉండడం నచ్చడం లేదంటూ, భర్తపై ప్రేమ లేదని చెబుతూ తరచుగా పుట్టింటికి వచ్చేంది. పెళ్లైన రెండేళ్లలో ఆమె అత్తగారింటి వద్ద ఉన్నది చాలా తక్కువ కాలమే. ఎక్కువగా అమ్మానాన్నల వద్దే ఉంటున్న ఆమెకు అదే గ్రామానికి చెందిన మనోజ్ అనే వ్యక్తితో స్నేహం ఏర్పడింది. ఈక్రమంలోనే వైష్ణవికి అతడు నచ్చగా విషయం చెప్పింది. అతడికి కూడా వైష్ణవి నచ్చడంతో చాటుమాటుగా ప్రేయమాణం సాగిస్తున్నారు. అయితే వైష్ణవి భర్త భన్వర్ సింగ్ మాత్రం.. తన భార్య మళ్లీ ఇంటికి తిరిగి వస్తుందని ఎన్నెన్నో ఆశలతో ఎదురు చూస్తున్నాడు. అప్పుడప్పుడూ ఆమె పుట్టింటికి వస్తూ తన వద్దకు రమ్మని కోరుతున్నాడు. కానీ ఆమె రానని చెప్పడంతో తిరిగి వెళ్లిపోతున్నాడు. పలుమార్లు ఇదే రిపీట్ అయింది.అసలు భార్య ఎందుకు రానంటుందో తెలుసుకోవాలని ఇటీవలే కొందరు పెద్ద మనుషులతో ఆమె ఇంటికి వచ్చాడు భన్వర్ సింగ్. ఈక్రమంలోనే వైష్ణవి తాను మనోజ్‌తో ప్రేమలో ఉన్నానని, అతడితోనే కలిసి జీవిస్తానని తేల్చి చెప్పింది. ఇక ఏం చేసినా భార్య తిరిగి రాదని అర్థం చేసుకున్న భన్వర్ సింగ్.. తానే దగ్గరుండి వారికి వివాహం జరిపిస్తానని మాటిచ్చాడు. అతడే దగ్గరుండి వైష్ణవి తల్లిదండ్రులను కూడా ఒప్పించాడు. ఇలా ఓ మంచి రోజు చూసి వారిద్దరికీ పెళ్లి కూడా చేశాడు.తనతో భార్య సంతోషంగా లేదని.. కనీసం ఆమె ప్రేమించిన యువకుడితోనైనా హాయిగా ఉంటే అంతే చాలని చెబుతున్నాడు. అలాగే ఆమె తల్లి మాట్లాడుతూ.. తన కుమార్తెకు పెళ్లి జరిగినా ఏరోజు సంతోషంగా లేదని, ఇప్పుడు ఆమెకు నచ్చిన పెళ్లి చేసుకుందని చెప్పింది. ఇకనైనా సంతోషంగా ఉంటే తమకు అంతే చాలని వివరించింది.

## రెండో భర్తకు విడాకులిచ్చి ఇంటర్ విద్యార్థిని పెళ్లాడిన ముగ్గురు పిల్లల తల్లి!



**న్యూఢిల్లీ-నవభూమి:** సమాజం ఎటువైపు వెళుతోందో.. పెళ్లిళ్ల తర్వాత ప్రేమలు ఇదో కొత్త ట్రెండ్. సోషల్ మీడియా పుణ్యమా అని ఈ కల్చర్ పెరిగిపోతోంది. పబ్జీలో పరిచయమైన యువకుడి కోసం పాకిస్థాన్ మహిళ.. తన నలుగురు పిల్లలను తీసుకుని భారత్‌కు వచ్చేసి అతడ్ని వివాహం చేసుకున్న ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. తాజాగా, ఇలాంటి ఘటనే చోటుచ్చేకుంది. ఆమెకు అప్పటికే రెండు పెళ్లిళ్లు అయి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె వయసు 30 ఏళ్లు కానీ, తన కంటే వయసులో 12 ఏళ్ల చిన్నవాడైన ఇంటర్ చదువుతోన్న బాలుడితో సంబంధం పెట్టుకుంది. ముస్లిం అయిన ఆమె హిందూ మతంలోకి మారి.. ఆ ఇంటర్ విద్యార్థిని గుడిలో వివాహం చేసుకుంది. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. 30 ఏళ్ల వయసున్న ముగ్గురు పిల్లల తల్లి హిందూ మతంలోకి మారి.. 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుడిలో వివాహం చేసుకుందని పోలీసు అధికారులు తెలిపారు.

హసన్‌పూర్ సర్కిల్ ఆఫీసర్ దీప్ కుమార్ పంత్ తెలిపిన వివరాల ప్రకారం.. శివానిగా మారిన ఈ మహిళ పేరు గతంలో షబ్నమ్. ఆమెకు తల్లిదండ్రులు లేరని, ఇదివరకు రెండుసార్లు వివాహం జరిగిందని తెలిపారు. యూపీలో మత మార్పిడి నిషేధ చట్టం అమల్లో ఉంది. ఈ చట్టం ప్రకారం బలవంతంగా, మోసపూరితంగా లేదా ఇతర మోసపూరిత మార్గాల ద్వారా జరిగే మత మార్పిడులు నిషేధం.

ఈ వివాహంపై దర్యాప్తు చేస్తున్నామని, అయితే ఇప్పటివరకు తమకు ఎటువంటి చట్టపరమైన ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు. షబ్నమ్ అలియాస్ శివానికి మొదట మీరట్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. కానీ, ఇరువురి మధ్య మనస్పర్థలు రావడంతో ఆ వివాహం విడాకులతో ముగిసిందని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఆమె సైదాన్‌వాలి గ్రామానికి చెందిన తౌఫిక్‌ను వివాహం చేసుకుందని చెప్పారు. అయితే, 2011లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తౌఫిక్ శాశ్వతంగా వికలాంగుడయ్యాడు.ఇటీవల, 18 ఏళ్ల వయస్సున్న 12వ తరగతి విద్యార్థితో శివానీ సంబంధం ఏర్పరచుకుందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ క్రమంలో గత శుక్రవారం రెండో భర్త తౌఫిక్ నుంచి విడాకులు తీసుకుని.. తర్వాత ఆమె హిందూ మతంలోకి మారి శివాని అనే పేరు పెట్టుకుందని చెప్పారు.విద్యార్థి తండ్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కొడుకు నిర్ణయాన్ని తాను సమర్థిస్తున్నానని చెప్పడం గమనార్హం. ఆ జంట సంతోషంగా ఉంటే తమ కుటుంబం కూడా సంతోషిస్తుందని ఆయన చెప్పారు. 'వారు ఇద్దరూ సంతోషంగా కలిసి జీవించాలని మాత్రమే మేం ఆశిస్తున్నాం' అని ఆయన అన్నారు.

## మరో చేపను పట్టేందుకు చేతిలో ఉన్న చేపను నోట కరిచాడు.. అదే అతడి ప్రాణం తీసింది!



**చెన్నై- నవభూమి:** తమిళనాడులో ఓ చిన్న చేప పిల్ల యువకుడి ప్రాణాలు తీసింది. ముఖ్యంగా అతడు ఉట్టి చేతులతోనే చేపలు పట్టే నైపుణ్యం కల్గి ఉండగా.. ఓ సరస్సు వద్దకు వెళ్లి మత్స్యాలను పడుతున్నాడు. అయితే వెంటనే ఓ చేప చేతికి అందగా దాన్ని పట్టుకుని మరో దాన్ని పట్టేందుకు ప్రయత్నించాడు. కానీ ఒక చేత్తో పట్టడం వీలుకాక దాన్ని నోట కరుచుకుని మరో దాని కోసం కిందకు వంగాడు. ఈక్రమంలోనే నోట కరిచిన చేప నోట్లోకి దూరిపోయింది. ఇలా అది గొంతులో ఇరుక్కోగా శ్వాస ఆడక ఆ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇదెక్కడ జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లా అరయపక్కం గ్రామానికి చెందిన 29 ఏళ్ల మణికందన్‌కు చిన్నప్పటి నుంచే చేపలు పట్టడం అంటే చాలా ఇష్టం. అయితే అందరిలాగా వలలు, ఎర వేసి పట్టకుండా.. తానే చేతులతో స్వయంగా పట్టుకుంటాడు. నీళ్లలోకి వంగి చేతులతోనే చేపలను బయటకు తీస్తాడు. అయితే ముందే నుంచే మణికందన్‌కు ఈ నైపుణ్యం ఉండగా.. చేపలు తినాలనిపించినప్పుడల్లా స్థానిక చెరువులు, సరస్సుల వద్దకు వెళ్లి స్వయంగా పట్టుకుంటాడు. అయితే ఎప్పటిలాగే మంగళవారం రోజు కూడా అతడు చేపలు పట్టాలనుకున్నాడు. అందుకోసం మణికందన్ తక్కువ నీటి మట్టాలు ఉన్న కీళవలం సరస్సు వద్దకు వెళ్లాడు. అలా నీళ్లలోకి దిగి తన చేతులతో ఓ చేపను పట్టాడు. అయితే వెంట ఏమీ తీసుకెళ్లకపోవడం, దానికి ఇంకా ప్రాణం ఉండడంతో దాన్ని కింద పెట్టలేకపోయాడు. ఓ చేతిలో దాన్ని పట్టుకునే మరోదాన్ని పట్టబోయాడు. కానీ ఒక్క చేత్తో చేపలు పట్టడం కుదరకపోవడంతో చేతిలో ఉన్న చేపని నోట కరుచుకున్నాడు. ఆపై మరిన్ని చేపలు పట్టేందుకు నీళ్లలోకి వంగాడు. పక్కనున్న వారంతా మణికందన్ చేతులతో చేపలు పడుతుండడం చూసి ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈక్రమంలోనే నోట కరిచిన చేప మూతి గొంతులోకి ఉండడంతో.. భయంతో ఆ చేప లోపలికి చొచ్చుకుపోయింది.

దీంతో మణికందన్ గొంతు పట్టుకుని తెగ ఆయాసపడుతూ కనిపించాడు. పక్కనుండి చూస్తున్న వారంతా నోట్లో ఉన్న చేపను బయటకు లాగాలని చాలానే ప్రయత్నించారు. కానీ అది మరింత భయపొడి గొంతులోకి వెళ్లిపోయింది. ఫలితంగా అతడికి శ్వాస ఆడక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు వెంటనే స్పందించిన అతడిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే మణికందన్ ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు ధ్రువీకరించారు. అయితే సాధారణ చేపలు నోట కరిస్తే ఈ సమస్య వచ్చుండేది కాదని.. కానీ మణికందన్ నోట్లో పెట్టుకున్నది పనంగొట్టె చేప అని స్థానికులు వివరించారు.క్లైంబింగ్ పెర్చ్ (అనాబాస్ టెస్టూడినియస్) గా పిలిచి పనంగొట్టె చేప... తేమగా ఉన్నచోట నుంచి బయటపడేందుకు అనేక శక్తి కల్గి ఉంటుందని తెలిపారు. దీనికి పదునైన ముళ్లు గల రెక్కలు ఉంటాయని.. అవి భయపడినా, ప్రమాదంలో ఉన్న వాటిని ఉపయోగించుకునే ప్రాణాలు కాపాడుకుంటాయని అన్నారు. అయితే మణికందన్ దాన్ని నోట కరవడంతో భయపడి గొంతులోకి చొచ్చుకుపోయిందని.. ఈక్రమంలోనే దాని రెక్కలు మరింత పెద్దవిగా మారి ప్రాణాలు కోల్పోయాడని వెల్లడించారు.

## సోషల్ మీడియాలో అలాంటి పోస్ట్‌లు పెడితే వీసా కట్.. క్లియర్ కట్‌గా చెప్పేసిన అమెరికా




**వాషింగ్టన్- నవభూమి:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచీ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా అక్రమ వలసదారులను ఎక్కడున్నా వెతికి పట్టుకుని వారిని వెనక్కి పంపుతున్నారు. అలాగే, వీసాల జారీ ప్రక్రియలోనూ ఆయన అవలంభిస్తోన్న విధానం ఆందోళనకు గురిచేస్తోంది. ఈ విషయంలో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ టెన్షన్ పడుతూనే ఉన్నారు. ట్రంప్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. దాని ప్రభావం మనపై ఎలా ఉంటుందో అని వారు వణికిపోతున్నారు.

మీ సోషల్ మీడియా పోస్ట్‌లు అమెరికా వీసా తిరస్కరణకు లేదా రద్దుకు కారణం కావచ్చు. కాబట్టి పోస్ట్‌లు పెట్టేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి. ఇదేదో మేం చెబుతున్నది కాదు. స్వయంగా అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ చేసిన ప్రకటన. యూదు వ్యతిరేకంగా భావించే పోస్ట్‌లు పెట్టే వ్యక్తులకు వీసాలు లేదా నివాస అనుమతులు లేదా రద్దు చేస్తామని అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈ మేరకు ఓ ప్రకటన వెలువరించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ )పబ్లిక్ అఫైర్స్ అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్‌లాఫ్లిన్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలోని ఉగ్రవాద సానుభూతిపరులకు అమెరికాలో స్థానం లేదు.. వారిని మా దేశంలోకి అనుమతించడం లేదా నివాసం ఉండటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం' అని తేల్చిచెప్పారు.

వీసా తిరస్కరణకు దారితీసే పోస్ట్‌లు ఏంటి?

%ఖుజుXూ% ప్రకారం.. యూదుల వ్యతిరేక పోస్ట్‌ల్లో ఉగ్రవాద సంస్థలుగా అమెరికా వర్గీకరించి హమాస్, లెబనాన్‌లోని హెజ్బొల్లా, యెమెన్‌లోని హౌతీ రెబల్స్ వంటి మిలిటెంట్ గ్రూపులకు మద్దతు తెలిపే సోషల్ మీడియా కార్యకలాపాలు ఉంటాయి. "యూదు వ్యతిరేక ఉగ్రవాదం, యూదు వ్యతిరేక ఉగ్రవాద సంస్థలు లేదా ఇతర యూదు వ్యతిరేక కార్యకలాపాలను సమర్థిస్తున్నట్లు.. ప్రోత్సహిస్తున్నట్లు లేదా మద్దతు ఇస్తున్నట్లు సూచించే సోషల్ మీడియా కంటెంట్‌ను వీసాను నిర్ణయించేటప్పుడు ప్రతికూల అంశంగా పరిగణిస్తుంది" అని ప్రకటనలో పేర్కొన్నారు.

**తక్షణమే అమల్లోకి కొత్త వీసా విధానం**

ఈ విధానం తక్షణమే అమలులోకి వస్తుందని, విద్యార్థి వీసాలు, అమెరికాలో శాశ్వత నివాసం కోసం గ్రీన్ కార్డ్ అభ్యర్థనలకు వర్తిస్తుందని పేర్కొంది. గత కొద్ది వారాల్లో అమెరికాలోని వందలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం రద్దు చేసిందన్న నివేదికల నేపథ్యంలో ఈ అధికారిక ప్రకటన వెలువడింది. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇటీవల మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ దాదాపు 300 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేశామని చెప్పారు. అమెరికన్లకు ఉన్న హక్కులు అమెరికా పౌరులు కాని వారికి ఉండవని, వీసాలు జారీ చేయడం లేదా తిరస్కరించడం న్యాయస్థానాల పరిధి కాదని, విదేశాంగ శాఖకు సంబంధించిందని రూబియో అన్నారు.

**ట్రాఫిక్ ఉల్లంఘనతో వీసా రద్దు**

కాగా, అమెరికాలోని ట్రాఫిక్ ఉల్లంఘనకు సంబంధించి. స్టూడెంట్ వీసా హోల్డర్స్ ట్రాఫిక్ రూల్స్ విషయంలో ఏ చిన్న తప్పు చేసినా ట్రంప్ యంత్రాంగం చాలా సీరియస్‌గా తీసుకుంటుంది. చాలా చిన్న ట్రాఫిక్ వయొలేషన్స్‌కు పాల్పడి నోటీసులు అందుకున్నా సరే.. వీసా రద్దు వంటి కఠిన శిక్ష ఎదురవుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనం ఒకటి పేర్కొంది.

భారత్ సహా విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని అమెరికాలోని పలు కాలేజీలు పేర్కొన్నాయి. వాస్తవానికి ఇటీవల అమెరికాలోని పలు కాలేజీలు, యూనివర్సిటీల్లో పాలస్తీనా, హమాస్ అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులు.. వారికి సపోర్ట్ చేసిన స్టూడెంట్స్‌ని దేశం విడిచిపోవాలని ట్రంప్ గవర్నమెంట్ ఆదేశించింది. కొంతమంది వీసాలను రద్దు చేసింది. అయితే, ప్రస్తుతం వీసాలు రద్దవుతున్న స్టూడెంట్స్ చాలామందికి క్యాంపస్‌లలో జరుగుతోన్న పాలస్తీనా అనుకూల ఆందోళనలతో ఎలాంటి సంబంధం లేదట. అయినప్పటికీ గతంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణం చూపించి వీసాలను రద్దు చేసినట్లు తేలింది.

## నా కొడుకు బాధితుడు కాదు.. కర్తవ్యాన్ని నిర్వర్తించాడు.. మేజర్ సందీప్ తండ్రి



**న్యూఢిల్లీ-నవభూమి:** తహవూర్ రాణా అప్పగింతపై 26/11 ముంబయి దాడుల్లో ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడుతూ అమరుడైన నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తండ్రి స్పందించారు. కె. ఉన్నికృష్ణన్ మీడియాతో మాట్లాడుతూ.. తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించడం దౌత్యపరమైన విజయం మాత్రమే కాదని, సాధారణ ప్రజల 'ప్రతీకారం' కూడా అని అన్నారు. కేవలం రాణాను అప్పగించడం సంతృప్తిచెందలేమని, 2008 ఉగ్రదాడిలో కీలక కుట్రదారుడైన డేవిడ్ కోల్‌మన్ హెడ్లీని కూడా తిరిగి తీసుకురావాలని అన్నారు.తాజ్ హోటల్‌లో ఉగ్రవాదుల చెర నుంచి బందీలను విడిపించే ఆపరేషన్‌కు మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ నాయకత్వం వహించారు. ఈ క్రమంలో ఉగ్రవాదుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన మేజర్ సందీప్.. తన సహచరులు వారిస్తున్నా 'మీరు పైకి రావద్దు, నేను వారిని చూసుకుంటాను'అని వారికి ఎదురెళ్లి వీరోచితంగా పోరాడారు.ఆయన ధైర్యసాహసాలకు అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్ర లభించింది. 'మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ అత్యుత్తమ ధైర్యం, స్నేహం, అత్యున్నత స్థాయి నాయకత్వాన్ని ప్రదర్శించారు.. దేశం కోసం ప్రాణత్యాగం చేశారు' అని ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు. పదహారేళ్లు గడిచినా ఆయన తండ్రి మాటలు ఆ రోజు తన కుమారుడు చూపిన ధైర్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. "సందీప్ 26/11 బాధితుడు కాదు.. మరణాన్ని ఎదుర్కొంటూ తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన సైనికుడు... తిరిగి రానని అతడికి ఖచ్చితంగా తెలుసు. ముంబయిలో కాకుంటే మరోచోట ఇదే చేసేవాడు. నష్టాన్ని తగ్గించడానికి అటువంటి దాడులను నివారించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలి' అని ఆయన అన్నారు.రాణాను అప్పగించడం మీకు సంతృప్తినిస్తుందా? అని ప్రశ్నించగా.. 'ఖచ్చితంగా ఇది విజయం. ఇది కేవలం దౌత్యపరమైన విజయం మాత్రమే కాదు.. సాధారణ ప్రజలకు ఇది ప్రతీకారం. మనం నేరస్థుడిని పట్టుకోగలిగాం' అని ఆయన సమాధానమిచ్చారు.ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 166 మంది బాధితుల కుటుంబాలకు ఊరటనిస్తుందా? అనే ప్రశ్నకు ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ.. 'ఇది ఊరట కాదు. మనం కోల్‌మన్ హెడ్లీని పట్టుకోవాలి.. వీళ్లు డబ్బు కోసం పనిచేస్తున్నారు. మన పొరుగుదేశం ఏజెన్సీల ఆదేశాల మేరకు పనిచేశారు. కానీ పక్కా ఆధారాలతో నిరూపించినా దీని వెనుక ఉన్న మాస్టర్ మైండ్స్‌ను ఇంకా చేరుకోలేదు.. . కాని ఇది ఖచ్చితంగా విజయం.. ఆలస్యమైనప్పటికీ. ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించక తప్పదు అని నేను ఆశిస్తున్నాను' అని అన్నారు. అమెరికా నుంచి తీసుకొస్తున్న రాణాను ఎన్ఐఏ కస్టడీలోకి తీసుకోనుంది. ఈ నేపథ్యంలో ప్రతి అంశాన్ని ఎన్ఐఏ పరిశీలిస్తుందని తాను నమ్ముతున్నానని ఉన్నికృష్ణన్ అన్నారు.

## ఎయిర్ బెలూన్ పైనుంచి కిందపడి వ్యక్తి మృతి..



**న్యూఢిల్లీ-నవభూమి:** సోషల్ మీడియాలో ఈమధ్య హాట్ ఎయిర్ బెలూన్ తెగ వైరల్ అవుతోంది. ఒకప్పుడు పర్యాటక ప్రాంతాల్లో మాత్రమే కనిపించే ఈ బెలూన్లను ప్రస్తుతం అనేక పట్టణాల్లోకి తీసుకు వస్తున్నారు. పండుగలు, పబ్బాల రోజుల్లో పెట్టుకుని రచ్చ చేస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని ఓ జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించబోతుండగా అక్కడే హాట్ ఎయిర్ బెలూన్ ఏర్పాటు చేయాలనుకున్నారు సిబ్బంది. అనుకోవడం కాదు ఏర్పాటు కూడా చేశారు. అయితే దాన్ని పరీక్షించేటప్పుడు హఠాత్తుగా బెలూన్ గాల్లోకి ఎగిరింది. ఫలితంగా సిబ్బందిలోని ఓ యువకుడు దాని తాడుకు చిక్కుకుని గాల్లోకి లేశాడు. 80 అడుగుల పైకి వెళ్లాకా తాడు తెగి కింద పడి చనిపోయాడు. ఆపూర్తి వివరాలు మీకోసం.రాజస్థాన్‌లోని బారన్ జిల్లా ఫౌండేషన్ డే సందర్భంగా జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని భావించింది. అందుకోసం భారీ ఎత్తున ఏర్పాట్లు కూడా చేస్తోంది. అయితే ఈ కార్యక్రమంలో హాట్ ఎయిర్ బెలూన్ కూడా పెట్టాలనుకున్నారు. ఈక్రమంలోనే హాట్ ఎయిర్ బెలూన్ స్పెషలిస్టులను పిలిపించి ఏర్పాటు చేయించారు. అయితే దాన్ని ఓసారి పరీక్షిస్తే ఏవైనా సమస్యలు ఉంటే తెలుస్తాయని భావించి సిబ్బంది పరీక్షించబోయింది. అయితే అందులో ఏదో సమస్య ఉండగా.. హఠాత్తుగా బెలూన్ గాల్లోకి ఎగిరింది. అలాగే దాని తాడుకు ఓ సిబ్బంది చికుక్కుకుని గాల్లోకి లేచాడు. 80 అడుగుల పైవరకూ వెళ్లిపోయాడు.

పక్కనే ఉన్న స్థానికులంతా విషయం గుర్తించి అతడిని కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ తాడుకు చిక్కుకుని వ్యక్తి గాల్లో ఎగురుతుండడంతో ఏమీ చేయలేకపోయారు. అంతలోనే ఆ తాడు తెగిపోయింది. ఫలితంగా వ్యక్తి ఒక్కసారిగా 80 అడుగుల పైనుంచి కిందపడిపోయాడు. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కానీ స్థానికులు మాత్రం అతడు బతికే ఉన్నాడేమోననే ఆశతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. దీంతో అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే మృతుడు రాజస్థాన్ కోటాకు చెందిన 40 ఏళ్ల వాసుదేవ్ ఖత్రిగా గుర్తించారు.హాట్ ఎయిర్ బెలూన్ సిబ్బంది మృతితో జిల్లా యంత్రంగాం.. మూడు రోజుల పాటు నిర్వహించాలని భావించిన వేడుకలను రద్దు చేసింది. అలాగే ప్రమాదం జరుగుతున్న సమయంలో అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు దాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ముఖ్యంగా వ్యక్తి గాల్లోకి ఎలా లేశాడు, కింద ఎలా పడుతున్నాడో అందులో కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. ఆ భయానక దృశ్యాలను మీరు కూడా ఓసారి చూసేసి ఏమనిపిస్తుందో కామెంట్ల రూపంలో వెల్లడించేయండి.

## టెలికాం సర్వీస్ ప్రొవైడర్ల వెబ్‌సైట్లలో మొబైల్ నెట్వర్క్ కవరేజీ మ్యాప్‌లు




**న్యూఢిల్లీ-నవభూమి:** టెలికాం సర్వీస్ సంస్థలు.. తమ వెబ్‌సైట్లలో మొబైల్ నెట్వర్క్ కవరేజీ మ్యాప్)లను ప్రచురించాయి. ట్రాయ్ ఆదేశాల ప్రకారం ఆ మ్యాప్‌ను పబ్లిష్ చేశారు. ట్రాయ్ వెబ్‌సైట్‌లో కూడా ఆ మ్యాప్ లింకులున్నాయి. మొబైల్ యూజర్లను బలోపేతం చేయడానికి, పారదర్శకత కోసం మ్యాప్‌లను రిలీజ్ చేసినట్లు టెలికాం సంస్థలు పేర్కొన్నాయి. వైర్‌లెస్ సేవలు అందించే సంస్థలు .. జియోస్పేసియల్ లొకేషన్ గురించి ఆ మ్యాప్‌లో పేర్కొన్నాయి. కస్టమర్ తమ లొకేషన్‌లో ఉండే సేవల గురించి ఆ మ్యాప్‌ల ద్వారా సంపూర్ణంగా తెలుసుకోవచ్చు. ట్రాయ్ నిబంధనలు, ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ లోగా మ్యాప్‌లను వివిధ కంపెనీలు తమ వెబ్‌సైట్లలో కవరేజ్ మ్యాప్‌లను అప్‌లోడ్ చేయాల్సి ఉంది.భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వోడాఫోన్ సంస్థలు ఇప్పటికే మొబైల్ నెట్వర్క్ కవరేజీ మ్యాప్‌లను తమ వెబ్‌సైట్లలో ప్రచురించాయి. అయితే బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ మాత్రం ఇంకా ఆ కవరేజ్ మ్యాప్ లింక్‌లను రిలీజ్ చేయలేదు. అన్ని కంపెనీలకు చెందిన లింక్‌లను ట్రాయ్ వెబ్‌సైట్‌లో కూడా పోస్టు చేశారు. కవరేజీ మ్యాప్‌ల్లో యూజర్ ఫ్రెండ్లీ ఫీచర్లు ఉన్నట్లు ట్రాయ్ తెలిపింది. మన ఏరియాలో ఎక్కడ 2జీ, 3జీ, 4జీ, 5జీ టెక్నాలజీ అందుబాటులో ఉందో ఆ వెబ్‌సైటలో చూసి తెలుసుకోవచ్చు. వివిధ రకాల రంగుల్లో కవరేజీ మ్యాప్‌లను రూపొందించారు. తమ లొకేషన్‌లో ప్లాన్ మార్చుకోవాలనుకున్న వారు.. మ్యాప్ ద్వారా ఆ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. మ్యాప్‌లతో కస్టమర్లు తమ డేటాను విశ్లేషించుకోవచ్చు.

## ఎంత దారుణం.. పీరియడ్స్ వచ్చాయని విద్యార్థిని బయటే కర్చోబెట్టి పరీక్ష రాయించిన ఉపాధ్యాయులు



**న్యూఢిల్లీ-నవభూమి:** విద్యాబుద్ధులు నేర్పించి పిల్లలను సరైన మార్గంలో నడిపించాల్సిన ఉపాధ్యాయులే దారుణంగా ప్రవర్తిస్తున్నారు. కనీసం ఆడపిల్ల అని కూడా చూడకుండా ఆమెతో అమానవీయంగా నడుచుకుని సభ్య సమాజం తలదించుకునేలా చేశారు. ముఖ్యంగా 8వ తరగతి చదువుతున్న ఓ బాలికకు తొలిసారి రుతుస్రావం కాగా.. రెండ్రోజులు ఇంటి వద్దే ఉంది. అయితే మూడో రోజున పరీక్షలు ఉండగా బడికి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు.. పీరియడ్స్‌లో ఉన్న బాలిక తరగతి గదిలోకి రావడానికి అనుమతి లేదంటూ బయటే కూర్చోబెట్టి పరీక్షలు రాయించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లా కినతుకడవు తాలుకాకు చెందిన ఓ బాలిక స్థానికంగా ఉన్న స్వామి చిద్భవంద మెట్రిక్ హయ్యర్ సెకండరీ స్కూలో 8వ తరగతి చదువుతోంది. అయితే ఆ బాలికకు ఏప్రిల్ 5వ తేదీన తొలిసారి రుతుస్రావం అయింది. దీంతో తల్లిదండ్రులు బాలికను రెండ్రోజులు ఇంటి వద్దే ఉంచుకున్నారు. కానీ ఏప్రిల్ 7వ తేదీన బాలికకు 8వ తరగతి వార్షిక పరీక్షలు మొదలయ్యాయి. చివరి పరీక్షలు కావడంతో తల్లిదండ్రులు ఆ బాలికను బడికి పంపించారు. అయితే బాలిక పీరియడ్స్ గురించి తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆమెను గదిలోకి రానివ్వలేదు.లోపలికి వచ్చి కూర్చోవడానికి వీలు లేదని.. బయటే ఉండి పరీక్షలు రాయాల్సి ఉంటుందని చెప్పారు. చేసేదేమీ లేక బాలిక కూడా బయటే కూర్చుని పరీక్ష రాసింది. సాయంత్రం ఇంటికి చేరుకున్న తల్లికి ఈ విషయం చెప్పింది. దీంతో తీవ్ర కోపోద్రేకానికి గురైన తల్లి రేపు బడికి వచ్చి ఉపాధ్యాయులతో మాట్లాడతానని చెప్పింది. మరుసటి రోజు విద్యార్థిని బడికి పంపించి.. 10.30 గంటల సమయంలో తల్లి వెళ్లింది. అయితే అప్పుడు కూడా బాలిక బయటే కూర్చుని పరీక్షలు రాస్తూ కనిపించగా.. తల్లి మొబైల్ ఫోన్ తీసుకుని వీడియో తీయడం ప్రారంభించింది. ఆపై ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి ఇలా ఎందుకు కూర్చుబెట్టారని ప్రశ్నించింది. పీరియడ్స్ వచ్చాయని ఇలా కూర్చోబెట్టామని చెప్పగా.. గొడవకు దిగింది. ఇది సరైన పద్ధతి కాదని చెప్పింది.



# నేను వేరే పెళ్లి చేసుకోవాలని అనుకున్నా కాని.. ఎందుకు చేసుకోలేదంటే.. : రేణూ దేశాయ్



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా సత్తా చాటింది. పవన్ కళ్యాణ్ నుండి విడిపోయిన తర్వాత రేణూ తన పిల్లలని చూసుకుంటూ కాలంగ గడుపుతుంది. ఈ మధ్య టైగర్ నాగేశ్వరరావు అనే సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా హిట్ కాకపోవడంతో సైలెంట్ అయింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రేణూ దేశాయ్ అప్పుడప్పుడు పలు ఇంట్రెస్టింగ్ విషయాలని షేర్ చేస్తూ వార్తలలో నిలుస్తుంటుంది. పవన్ నుండి విడిపోయాక రేణూ దేశాయ్ మళ్లీ పెళ్లి చేసుకోలేదు.అప్పట్లో తాను ఎవరినో పెళ్లి చేసుకుంటుందని, ఎంగేజ్‌మెంట్ కూడా అయిపోయిందని వార్తలు వచ్చాయి. కాని రేణూ మాత్రం ఇప్పటికీ సింగిల్‌గానే ఉంది. తాజాగా తన రిలేషన్ గురించి మాట్లాడుతూ.. అప్పట్లో నేను అరేంజ్డ్ నిశ్చితార్థం చేసుకోవాలి, వేరే రిలేషన్ షిప్‌లోకి వెళ్లాలి అని అనుకున్నాను. అయితే పెళ్లి చేసుకుంటే పిల్లలకి సరైన న్యాయం చేయలేనేమో అని ఆగాను. ఇప్పుడు పిల్లలు ఎదుగుతున్నారు. నేను వేరే జీవితం మొదలు పెడితే వారికి పూర్తి సమయం కేటాయించలేను. అందుకే వేరే రిలేషన్‌లోకి వెళ్లలేదు.ఆద్యకి 18 ఏళ్ళు దాటాక తనంతట తాను అన్ని పనులు చేసుకునే స్థాయికి వచ్చాక, తాను బిజీ అయ్యాక పెళ్లి గురించి ఆలోచిస్తానంటూ రేణూ కామెంట్ చేసింది.అంటే భవిష్యత్తులో రేణు దేశాయ్ రెండో పెళ్లి చేసుకొనే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. ఇక అకీరా నందన్ వెండితెర ఎంట్రీ గురించి కూడా రేణూ దేశాయ్ మాట్లాడింది.



## రష్మిక.. భయపెట్టే సినిమా కోసం రాత్రుళ్ళు ఇలా..

నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకున్న రష్మిక మందన్నా వరుస విజయాల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. సౌత్ నుంచి నార్త్ వరకూ ఆమెకున్న క్రేజ్ తగ్గడం లేదు. తాజాగా ఆమె హారర్ సినిమాలతో కూడిన ప్రయోగాత్మక కథలవైపు మొగ్గుచూపింది. ఇటీవల బాలీవుడ్ లో 'ఛావా' మూవీ హిట్ కావడంతో మంచి ఊపు మీద ఉన్న రష్మిక.. ఈ ఏడాది మరోసారి తన హవా చూపించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పుడు ఆమె ప్రధాన పాత్రలో వస్తున్న 'తామా' అనే హారర్ ఫిల్మ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రదీప్ 'తామా' చిత్రానికి సంబంధించి మొదటి లుక్ విడుదల కాకపోయినా, రష్మిక పెర్ఫార్మెన్స్ మీద మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు. ముఖ్యంగా హారర్ నేపథ్యంలో ఆమె పాత్రకు ప్రత్యేకమైన మేకోవర్ ఉండబోతున్నట్టు సమాచారం. ఈ చిత్రానికి 'స్త్రీ', 'ముంజ్యా' ఫేమ్ మ్యాడక్ ఫిల్మ్స్ నిర్మాతలుగా వ్యవహరిస్తుండడం వల్ల ఈ ప్రాజెక్ట్ పై మార్కెట్‌లో మంచి హైప్ ఉంది. జియో స్టూడియోస్ కూడా ఈ సినిమాలో భాగస్వామ్యం కావడంతో బడ్జెట్ పరంగా కూడా గ్రాండ్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారు. తాజాగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక అప్డేట్ షేర్ చేస్తూ షూటింగ్ ప్రస్తుతం నైట్ షెడ్యూల్‌లో జరుగుతోందని తెలిపింది. వచ్చే రెండు రోజుల పాటు కేవలం చంద్రుడిని, కెమెరా లైట్స్‌ని, లేదా ఆకాశంలో కనిపించని నక్షత్రాలను మాత్రమే షేర్ చేస్తానని ఫన్నీగా చెప్పింది. ఈ పోస్టుతో పాటు రష్మిక షేర్ చేసిన చంద్రుడు, చెట్లు ఉన్న అందమైన నైట్ విజువల్ వైరల్ అయింది. దెయ్యానికి సంబంధించిన కథలో ఇలా రాత్రుళ్ళు షూటింగ్ చేయడం క్రేజీగా ఉందని.నెటిజన్స్ కూడా కామెంట్ చేస్తున్నారు. బుక్‌మై షో లో హైయెస్ట్ ఇంట్రెస్ట్ మూవీస్ దర్శకుడు ఆదిత్య సర్పొద్దార్, సహనటుడు ఆయుష్మాన్ ఖురానా, మరియు అమర్ కౌశిక్‌కి కూడా ఆమె ఈ అప్డేట్ ట్యాగ్ చేసింది. ఈ సందర్భంగా మరో ఆసక్తికర విషయం కూడా తెలిసింది. 'తామా' సినిమాను దివాళీ స్పెషల్‌గా రిలీజ్ చేయబోతున్నారు. అంటే 2025 అక్టోబర్‌లో థియేటర్లలోకి రానుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌కు హారర్ జానర్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ కలగలిపిన సినిమాలంటే మంచి రెస్పాన్స్ ఉంటుంది. అదే తరహాలో 'తామా' రూపొందుతోంది. రష్మిక పాత్రలో చాలా మానసిక ఒత్తిడి, భయం, ఆత్మవిశ్వాసం వంటి భావోద్వేగాలు ఉండబోతున్నాయి అని బిహైండ్ ద స్క్రీన్ సమాచారం. ఇక రష్మిక గత చిత్రాల విషయానికొస్తే, సల్మాన్ ఖాన్‌తో నటించిన 'సికందర్' బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, 'ఛావా' మూవీలో ఆమె పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. అలాంటి టైమ్‌లో 'తామా' హిట్ అయితే, ఆమె బాలీవుడ్ కెరీర్‌కు మరోసారి జోష్ పెరుగుతుంది. ఇప్పటికే పుష్ప 2 వంటి చిత్రాలతో సౌత్ లో కూడా బిగ్ హిట్ అందుకున్న రష్మిక.. ఇప్పుడు హిందీ ఆడియన్స్‌కి హారర్ క్వీన్‌గా కొత్త షేడ్స్ చూపించేందుకు సిద్ధంగా ఉంది. మొత్తానికి 'తామా' మూవీ హారర్ మూవీ లవర్స్‌కు తప్పకుండా కొత్త అనుభూతిని అందించబోతోంది. రష్మిక కెరీర్‌లో మరో కీలక మలుపుగా నిలవబోతున్న ఈ సినిమా, దివాళీ బరిలో మంచి విజయాన్ని అందుకుంటుందా లేదా

## బాలయ్య సినిమాను తెగ వాడేసుకుంటున్న బ్యూటీ!

నందమూరి బాలకృష్ణ మొన్న సంక్రాంతికి 'డాకు మహారాజ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. రామ్ చరణ్, శంకర్‌ల కాంబోలో రూపొంది సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ సినిమాతో పోల్చితే 'డాకు మహారాజ్' సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో మొదటి రెండు రోజులు మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. కానీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో డాకు మహారాజ్ సినిమా వసూళ్లు భారీగా డ్రాప్ అయ్యాయి. పాజిటివ్ టాక్ వచ్చినప్పటికీ డాకు మహారాజ్ సినిమాకు ఒకటి రెండు చోట్ల తప్ప ఎక్కడా బ్రేక్ ఈవెన్ కాలేదని సమాచారం. డాకు మహారాజ్ సినిమా ఓటీటీలో మాత్రం మంచి స్పందన దక్కించుకుంది. డాకు మహారాజ్ సినిమాతో నిర్మాతకు ఓవరాల్‌గా బ్రేక్ ఈవెన్ అయినప్పటికీ థియేట్రికల్ రైట్స్ దక్కించుకున్న వారు మాత్రం నష్టపోయారని టాక్ వినిపిస్తుంది. బాలయ్య కెరీర్‌లో వరుసగా మూడో విజయం అంటూ మేకర్స్‌తో పాటు, ఫ్యాన్స్ ప్రచారం చేస్తున్నారు. సినిమా ఫ్లాప్ అనడానికి లేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమా కారణంగా వసూళ్లు డ్రాప్ అయ్యాయే కానీ, సినిమాకు నెగటివ్ టాక్ అయితే రాలేదు. అందుకే డాకు మహారాజ్ సినిమాను నందమూరి ఫ్యాన్స్ హిట్ ఖాతాలోనే వేసుకుంటున్నారు. నందమూరి ఫ్యాన్స్ మాత్రమే కాకుండా హీరోయిన్ ఊర్వశి రౌతేలా కూడా డాకు మహారాజ్ సినిమా సూపర్ హిట్ అంటూ పదే పదే సోషల్ మీడియా ద్వారా, మీడియా సమావేశంలో మాట్లాడుతూ కనిపిస్తుంది. సాంగ్‌లో కనిపించడంతో పాటు, కీలక సన్నివేశాల్లోనూ ఊర్వశి కనిపించింది. యాక్షన్ సన్నివేశాల్లోనూ ఈమె నటించిన విషయం తెల్సిందే. ఇతర ఇద్దరు హీరోయిన్స్‌తో పోల్చితే ఈమెకు స్క్రీన్ టైమ్ ఎక్కువ లభించింది. అందుకే ఈ సినిమాలో బాలకృష్ణ తర్వాత ఆమె ప్రధాన ఆకర్షణగా నిలిచింది. డాకు మహారాజ్ సినిమాలో తాను చేసిన దబిడి దిబిడి సాంగ్‌కు వస్తున్న రెస్పాన్స్‌ను చూపిస్తూ మరిన్ని ఆఫర్లు దక్కించుకునే ప్రయత్నాలు చేస్తుంది. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌కి మంచి క్రేజ్ ఉంది. కనుక ఈ అమ్మడు దబిడి దిబిడి సాంగ్ హిట్ నేపథ్యంలో మరిన్ని ఆఫర్లను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. డాకు మహారాజ్ సినిమా గురించి, అందులోని దబిడి దిబిడి సాంగ్ గురించి ఈ అమ్మడు ప్రముఖంగా మాట్లాడుతోంది. పాట వివాదాస్పదం కావడం కూడా ఈమెకు కలిసి వచ్చింది. పాట వివాదం గురించి పలు సందర్భాల్లో స్పందించింది. ఏ సినిమా ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుంటుందో, ఆ సినిమా గురించి విమర్శలు వస్తాయి. వాటి గురించి తాను పట్టించుకోను అని, ప్రేక్షకుల అభిమానం తనకు ముఖ్యం అని, మరిన్ని అలాంటి సినిమాలు పాటలు చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. ముందు ముందు డాకు మహారాజ్ సినిమా వల్ల ఊర్వశి రౌతేలాకు మరిన్ని ఆఫర్లు దక్కొచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



## ఆలియా అప్పుడు క్రైమ్ డ్రామా.. ఈసారి అడల్ట్ డ్రామా!

టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమాలో రామరాజు ప్రియురాలు సీత పాత్రలో నటించి మెప్పించిన ఆలియా భట్ నటిగా ఫుల్ బిజీగా ఉంది. హీరోయిన్‌గా వరుస సినిమాల్లో నటిస్తున్న ఆలియా భట్ మరో వైపు నిర్మాతగానూ ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తోంది. గతంలో ఆలియా భట్ తన ఎటర్నల్ సన్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో 2015లో కేరళలో జరిగిన ఆపరేషన్ శిఖర్ ఆధారంగా రూపొందించారు. క్రైమ్ డ్రామాగా ఆ సిరీస్ సాగింది. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన పోచర్‌కి మంచి స్పందన దక్కింది. గత ఏడాది క్రైమ్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆలియా భట్ వచ్చే ఏడాది అడల్ట్ డ్రామా వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అమెజాన్ ప్రైమ్‌తో కలిసి మరోసారి తన



అమెజాన్ ప్రైమ్‌తో కలిసి పోచర్ అనే వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చింది. ఎటర్నల్ సన్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఆలియా భట్ ఒక వెబ్ సిరీస్‌ను నిర్మించేందుకు సిద్ధం అయింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్‌కి సంబంధించిన నట నటుల ఎంపిక జరుగుతోంది. ఈ వెబ్ సిరీస్‌లో అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉండబోతుందట. అదే సమయంలో డ్రామా కూడా ఉంటుందని, తప్పకుండా యూత్ ఆడియన్స్‌ను ముఖ్యంగా జెన్ జెడ్ ప్రేక్షకులను మెప్పించే విధంగా ఈ వెబ్ సిరీస్ ఉంటుంది అంటూ బాలీవుడ్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఒక నగరంలో జరిగే కథ ఆధారంగా ఈ వెబ్ సిరీస్‌ను రూపొందిస్తున్నారు. నలుగురు కుర్రాళ్లు ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. ఆ పాత్రల కోసం నలుగురు కొత్త కుర్రాళ్లను వెతికి పట్టుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అతి త్వరలోనే వెబ్ సిరీస్‌కి సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు మొదలు పెట్టాలని భావిస్తున్నారు. విభిన్నమైన రొమాంటిక్ డ్రామాలకు, అడల్ట్ కంటెంట్ వెబ్ సిరీస్‌లకు ఓటీటీ ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కుతుంది. కనుక ఈ వెబ్ సిరీస్ సైతం ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అంటూ బాలీవుడ్ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆలియా, అమెజాన్ కలయికలో రాబోతున్న ఈ రెండో ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన అతి త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా ప్రొడక్షన్ పై ఆసక్తితో ఆలియా భట్ ఆ పనులు కూడా చూసుకుంటూ ఉంది. తనకు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను వినియోగించుకుంటూ నిర్మాతగా రాణిస్తోంది. ముందు ముందు స్టార్ హీరోల సినిమాలను, తాను నటించే సినిమాలను సైతం ఆలియా నిర్మిస్తుందేమో చూడాలి. ప్రస్తుతం ఆలియా భట్ సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందుతున్న 'లవ్ అండ్ వార్' సినిమాలో నటిస్తోంది. రణబీర్ కపూర్, విక్కీ కౌశల్‌లు ఆ సినిమాలో నటిస్తున్నారు. విభిన్నమైన కథతో రూపొందుతున్న ఆ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో విడుదల

## పేర్లు మర్చిపోయే చరణ్.. ఆ ఐడియా ఎవరిదంటే




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వంతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటుంటారు. ఆయన నటన, స్టైల్, మాస్ అటిట్యూడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే చరణ్‌కు ఓ ఫన్నీ క్వాలిటీ ఉంది. అదేంటంటే ఆయన కొన్నిసార్లు సహజంగానే కొన్ని పేర్లు మర్చిపోతుంటారు. ఈ విషయం ఓ సందర్భంలో తారక్ స్వయంగా చెప్పడం జరిగింది. ' ప్రమోషన్స్ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ సరదాగా చరణ్ తరచుగా పేర్లు మర్చిపోతాడని క్లారిటీగా చెప్పారు. దర్శకుడు రాజమౌళి కూడా పలుమార్లు ఆ విషయాన్ని చెప్పారు. అయితే ఈ విషయాన్ని చరణ్ సరదాగా తీసుకుంటారు. ఇప్పుడు ఇదే అంశంపై ఓ వీడియో హైలెట్ అయ్యింది. లేటెస్ట్ గా యాంకర్ ప్రదీప్ హీరోగా నటించిన సినిమా 'అక్కడ అమ్మా యి ఇక్కడ అబ్బాయి' ప్రమోషన్‌లో రామ్ చరణ్ పేర్లు మర్చిపోతాడన్న కామెడీ కాన్సెప్ట్ ఓ ప్రమోషనల్ వీడియోలో చూపించారు. ఈ కాన్సెప్ట్ ఐడియా దర్శకుడు సందీప్ దే అని అన్నారు. ఇక ఇందులో ప్రదీప్‌తో పాటు కమెడియన్ సత్య కలిసి మొదటి టికెట్‌ను చెర్రీ చేతుల మీదుగా అందించాలనే ప్రయత్నంలో ఉన్నారు. అయితే ఈ సందర్భంగా చరణ్ సత్యను గుర్తుపట్టకుండా 'కిషోర్' అని పిలవడం ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచేసింది. చరణ్ ఫన్నీ టైమింగ్, సత్య ముఖంలో కనపడిన షాక్ మిక్స్‌డ్ ఎక్స్‌ప్రెషన్స్ ఆ వీడియోలో హైలైట్‌గా నిలిచాయి. ఈ వీడియోకు వచ్చిన స్పందన నేపథ్యంలో మేకర్స్ ప్రెస్‌మీట్‌లో దానికి సంబంధించిన క్లారిటీ ఇచ్చారు. ఈ ఫన్నీ స్కిట్ తాలూకు ఐడియా గురించి మాట్లాడుతూ, "రామ్ చరణ్ గారు ముందుగానే సరదాగా ఏదైనా చేయమని చెప్పారు. దాంతోనే మేము 'పేరు మర్చిపోవడం' అనే ఐడియాను స్కిట్ కా మారుస్తే ఎలా ఉంటుంద నుకుంటూ స్క్రిప్ట్ రెడీ చేసాం. ఇందులో 'కిషోర్' అని పిలవాలన్న ఐడియా మాత్రం రామ్ చరణ్ గారిదే. ఆయనే అలా చెబితే బాగా నవ్విపడ్డాం" అని యాంకర్ ప్రదీప్ తెలిపారు. గుడ్ బ్యాడ్ అగ్లీ అంతే కాకుండా, ఈ స్కిట్‌ను సరదాగా తీసుకుని, పూర్తి కాస్ట్ అండ్ క్రూను మెచ్చుకున్నట్లు చెప్పారు. రామ్ చరణ్ ఈ సందర్భంగా సినిమా గురించి కూడా మాట్లాడారట. "చరణ్ గారు ఈ సినిమాని కచ్చితంగా చూస్తానని చెప్పారు. రిలీజ్‌కు ముందే షో ఉంటే చెప్తే వచ్చేస్తానని చెప్పారు. అంతటా ఫ్రెండ్లీగా, ఎలాంటి గ్యాప్ లేకుండా ఆయన మమ్మల్ని ట్రీట్ చేశారు. ఆయన నుంచి ఇంత పెద్ద సపోర్ట్ రావడం మాకెంతో స్పెషల్." అని ప్రదీప్ వివరించారు. రామ్ చరణ్ ఈ జూనియర్ హీరోకు ఇస్తున్న ప్రోత్సాహం అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఇక ఇప్పటికే 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సినిమాకి మహేష్ బాబు ఫస్ట్ సాంగ్‌ను లాంచ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రామ్ చరణ్ సపోర్ట్ కూడా అదనంగా బూస్ట్ ఇవ్వడం వైరల్ గా మారింది. సో, ఇద్దరు పెద్ద స్టార్ హీరోల మద్దతుతో ప్రదీప్ సినిమా పబ్లిసిటీ ఊహించని రేంజ్‌లో పెరిగింది. కామెడీ, ఎమోషన్ మిక్స్‌తో రూపొందిన ఈ సినిమా ఈ వారం థియేటర్లలో సందడి చేయనుంది. మరి రామ్ చరణ్ ఫన్నీ స్కిట్ ఎంతవరకు కలిసొస్తుంది, బాక్సాఫీస్ వద్ద సినిమా ఎలా ఆడుతుందో చూడాలి.

## సూపర్ స్టార్‌తో తారక్ డబుల్ ఫైట్!



ఇండియన్ సినిమా బాక్సాఫీస్ ఈ ఏడాది ఆగస్ట్‌లో అసలు క్లాష్‌ను చూడబోతుంది. అది ఏదో చిన్న సినిమాల మధ్య కాదు, దేశంలోని ఇద్దరు మాస్ హీరోలు.. జూనియర్ ఎన్టీఆర్, రజనీకాంత్ ల మధ్య జరుగబోయే ఢీకొట్టే పోరు. ఈ ఏడాది ఆగస్ట్ 14న ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌ల వార్ 2, రజనీ నటించిన లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో రూపొందిన కూలి సినిమాలు ఒకేసారి థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. ఇది ఇప్పటివరకు ఈ ఏడాది ఫిక్స్ అయిన అతిపెద్ద క్లాష్ అని చెప్పొచ్చు.వార్ 2 ప్యాచ్ వర్క్ స్టేజిలో ఉంది. చిత్ర నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ చివరి షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో తారక్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనే పాట ఒకటి మిగిలి ఉంది. మరోవైపు కూలి చిత్రానికి షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ డబ్బింగ్, ఎడిటింగ్ పనుల్లో బిజీగా ఉన్నాడు. వీఎఫ్ ఎక్స్ పెద్దగా ఉండకపో వడంతో, మిగతా వర్క్ అంతా త్వరగా పూర్తయ్యే అవకాశం ఉంది. ఆగస్ట్ మధ్యలో ఈ రెండు బిగ్ బడ్జెట్ చిత్రాలు ఓపెనింగ్స్ లో ఒకదాని కొకటి గట్టి పోటీ ఇవ్వడం ఖాయం.

## 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్.. ఆరు జట్లతో టీ20 ఫార్మాట్



**న్యూఢిల్లీ-నవభూమి:** 2028 సంవత్సరంలో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల్లో .. క్రికెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఆ మెగా ఈవెంట్‌లో మహిళల, పురుషులకు చెందిన ఆరేసి జట్లు పాల్గొననున్నాయి. దీన్ని ఒలింపిక్ కమిటీ బుధవారం కన్ఫర్మ్ చేసింది. దాదాపు శతాబ్దం కాలం నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్ లేదు. చివరిసారి 1900వ సంవత్సరంలో పారిస్‌లో జరిగిన క్రీడల్లో క్రికెట్ ఆడారు. అప్పుడు బ్రిటన్, ఫ్రాన్స్ జట్ల మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది.

టీ20 ఫార్మాట్‌లో ఆరు జట్లతో క్రికెట్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహిళల, పురుషుల విభాగాల్లో క్రికెట్ ఆడనున్నారు. ప్రతి విభాగంలోనూ 90 మంది అథ్లెట్ల కోటాను నిర్ధారించారు. ప్రతి జట్టు 15 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించే అవకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మండలిలో మొత్తం 12 పూర్తి సభ్యత జట్లు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీ, జింబాబ్వే దేశాలు ఉన్నాయి. వీటితో పాటు 94 అసోసియేట్ సభ్య దేశాలు ఉన్నాయి.ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో పురుషుల విభాగంలో ఇండియా, మహిళల విభాగంలో న్యూజిలాండ్ ప్రపంచ విజేతలుగా ఉన్నాయి. ఈవెంట్ ప్రోగ్రామ్‌ను, అథ్లెట్ కోటాను .. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదం తెలికింది. లాస్ ఏంజిల్స్‌లో జరిగే క్రీడల్లో కొత్తగా అయిదు ఆటలకు అవకాశం కల్పించారు. క్రికెట్‌తో పాటు బేస్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోసీ, స్క్వాష్‌లకు అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. క్రికెట్ మ్యాచ్‌లు జరిగే వేదికలను ఇంకా కన్ఫర్మ్ చేయలేదు. ఒలింపిక్స్ సమీపిస్తున్న సమయంలో షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు చెప్పారు.


## సంజూ శాంసన్‌కు 24 లక్షల జరిమానా..



**న్యూఢిల్లీ-నవభూమి:** రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌కు 24 లక్షల జరిమానా వేశారు. ఐపీఎల్‌లో బుధవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా ఆ ఫైన్ విధించారు. ఆ మ్యాచ్‌లో రాజస్తాన్ జట్టు 58 రన్స్ తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన నేపథ్యంలో ఆ జట్టుకు జరిమానా విధించారు. ఈ యేడాది ఐపీఎల్‌లో రెండోసారి ఆర్ఆర్ జట్టు స్లో ఓవర్ రేటుతో బౌలింగ్ చేసింది.చెన్నైతో జరిగిన మ్యాచ్ లో.. ఆర్ఆర్ స్టాండ్ ఇన్ కెప్టెన్ రియాన్ పరాగ్‌కు ఫైన్ పడ్డ విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. జట్టులోని ఇతర ఆటగాళ్లు, ఇంపాక్ట్ ప్లేయర్లకు ఆరు లక్షలు లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించనున్నారు. బ్యాటింగ్ , బౌలింగ్‌లో కొన్ని లోపాలు ఉన్నట్లు మ్యాచ్ ముగిసిన తర్వాత శాంసన్ తెలిపాడు. బౌలింగ్ టైంలో సుమారు 20 రన్స్ అదనంగా ఇచ్చినట్లు పేర్కొన్నాడు.తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 82, 8ఫోర్లు, 3సిక్స్‌లు) అర్థసెంచరీకి తోడు బట్లర్ (36), షారుఖ్‌ఖాన్(36) రాణించడంతో టైటాన్స్ 20 ఓవర్లలో 217/6 స్కోరు చేసింది. తుషార్ (2/53), తీక్షణ (2/54) రెండేసి వికెట్లు తీశారు. లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ 159 స్కోరుకు పరిమితమైంది. హెట్‌మైర్(32 బంతుల్లో 52, 4ఫోర్లు, 3సిక్స్‌లు), శాంసన్(41) రాణించినా లాభం లేకపోయింది. ప్రసిద్ధ్ కృష్ణ (3/24), సాయి కిషోర్(2/20).. రాయల్స్‌ను దెబ్బతీశారు.

నవక్రీడ

## టాప్ గేర్‌లో గుజరాత్.. టైటాన్స్ వరుస విజయాల జోరు



**న్యూఢిల్లీ-నవభూమి:**గుజరాత్ టైటాన్స్ టాప్ గేర్‌లో దూసుకెళుతున్నది. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ వరుస విజయాలు సొంతం చేసుకుంటున్నది. సొంత ఇలాఖాలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఘన విజయం సాధించింది. సాయి సుదర్శన్ సమయోచిత అర్ధసెంచరీతో భారీ స్కోరు అందుకున్న టైటాన్స్‌రాజస్థాన్‌ను కట్టడి చేయడంలో సఫలమైంది. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిషోర్ రాణించడంతో రాయల్స్ ఓటమివైపు నిలిచింది. అహ్మదాబాద్: ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 58 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 82, 8ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు బట్లర్ (36), షారుఖ్‌ఖాన్(36) రాణించడంతో టైటాన్స్ 20 ఓవర్లలో 217/6 స్కోరు చేసింది. తుషార్ (2/53), తీక్షణ (2/54) రెండేసి వికెట్లు తీశారు. లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ 159 స్కోరుకు పరిమితమైంది. హెట్‌మైర్(32 బంతుల్లో 52, 4ఫోర్లు, 3సిక్స్‌లు), శాంసన్(41) రాణించినా లాభం లేకపోయింది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**